RNI.No.TELTEL/2013/52694

Estd.: 2000

www.voodayam.com /voodayam /Voodayam

# ఉదయం

Simultaneously published from Adilabad, Hyderabad, Khammam, Karimnagar,Guntur & Warangal

సంపుటి : 12 ‖ సంచిక : 189 ‖ ఆదిలాబాద్ ‖ బుధవారం, డిసెంబర్ 18, 2024 ‖ VOODAYAM Telugu Daily ‖ వెల : రూ. 3.00 ‖ పేజీలు : 12

## ఈడబ్ల్యూసీ రిజర్వేషన్లు రద్దు చేయాలి

బెల్లంపల్లి, డిసెంబర్ 17(ఎ.ఎం.ఎస్): కేంద్ర ప్రభుత్వం ఈడబ్ల్యూసీ రిజర్వేషన్లు రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 19 నుండి కోటి సంతకాల సేకరణ చేపట్టనున్నట్లు జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు గుమ్ముల శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం మంచిర్యాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశ జనాభాలో 10 శాతం లేని అగ్రవర్ణాలకు ఈడబ్ల్యూసీ పేరిట రిజర్వేషన్లు కల్పించి బీసీలకు అన్యాయం చేయడం సరికాదన్నారు.

## ఘనంగా పెన్షన్ దినోత్సవం

చెన్నూరు, డిసెంబర్ 17(ఎ.ఎం.ఎస్): తెలంగాణ రిటైర్డ్ ఎంప్లాయిస్ సంఘ భవనంలో పింఛన్ల దినోత్సవం మంగళవారం ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. పెన్షన్స్ సాధించిన వ్యక్తి ధరమ్ స్వరూప్ నకారా చిత్రపటానికి ఆ సంఘం అధ్యక్షుడు ఆనందచారి, కార్యదర్శి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో పూలమాలవేసి నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నకారా కృషి ఫలితంగానే ప్రస్తుతం పెన్షన్ పొందుతున్నామని ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు.




శీతాకాల విడిదికి రాష్ట్రానికి విచ్చేసిన భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకి హకీంపేట్ ఎయిర్ ఫోర్స్ స్టేషన్ వద్ద ఘన స్వాగతం పలికిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ రాష్ట్రపతికి స్వాగతం పలికిన మంత్రి సీతక్క, ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, తదితరులు.

# అప్పులపై సభను తప్పుదోవ పట్టించొద్దు..

- ఈ అంశంపై చర్చకు మేం సిద్ధం
- అసెంబ్లీలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- పదేండ్లలో మేం తెచ్చిన అప్పులు రూ.రూ.4,17,496 కోట్లే
- కరోనా వల్ల ఎక్కువ రుణాలు తేవాల్సి వచ్చింది
- బీఆర్ ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు వివరణ
- అప్పులు తెచ్చి రాష్ట్రాన్ని దివాళా తీయించొద్దు
- బీజేపీ నేత ఏలేటి మహేశ్వరరెడ్డి సూచన





హైదరాబాద్ : రాష్ట్రంలో 2023 డిసెంబరు ఏడో తేదీ నుంచి ఈ యేడాది నవంబరు వరకూ ప్రభుత్వ, ప్రభుత్వేతర రంగాలకు ఇచ్చిన గ్యారెంటీలు రూ.51,277.71 కోట్లని ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. ప్రభుత్వం ఇప్పటి వరకూ డ్రా చేసినవి రూ.51,891.44 కోట్లని ఆయన వివరించారు. 2023 డిసెంబరు నుంచి ఈ యేడాది నవంబరు చివరి వరకూ ఎఫ్.ఆర్.బీ.ఎమ్ పరిధిలో డ్రా చేసినవి రూ.52,281 కోట్లని చెప్పారు. ఎఫ్.ఆర్.బీ.ఎమ్ పరిధికి ఆవల కార్పొరేషన్లు, ఎస్పీవీల పేరిట తీసుకున్నవి రూ.61,991 కోట్లని పేర్కొన్నారు. రాష్ట్ర శాసనసభ శీతాకాల సమావేశాల మూడో రోజైన మంగళవారం ఉదయం 10 గంటలకు సభ ప్రారంభమైంది. సభ ఆరంభమైన వెంటనే తెలంగాణలో ఏర్పాటు చేయబోయే యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ బిల్లు సభ ముందుకు వచ్చినట్టు స్పీకర్ ప్రకటించారు. అనంతరం ఆయన ప్రశ్నోత్తరాలను చేపట్టారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకూ తీసుకున్న అప్పులు, ఇతరత్రా రుణాలపై బీఆర్ ఎస్ సభ్యుడు తన్నీరు హరీశ్‌రావు పలు ప్రశ్నలు వేశారు. దీనికి ఆర్థిక శాఖ మంత్రి భట్టి సమాధానాలిచ్చారు. ఆయన సమాధానాలతో సంతృప్తి చెందని హరీశ్‌రావు...రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకూ ఎఫ్.ఆర్.బీ.ఎమ్. పరిధిలో రూ.55,275 కోట్ల మేర అప్పులు తీసుకుందని అన్నారు. కార్పొరేషన్లకు గ్యారెంటీనిచ్చి రూ.61,991 కోట్లు, గ్యారెంటీలు లేకుండా మరో రూ.10,099 కోట్లను ప్రభుత్వం తీసుకుందని తెలిపారు. ఆ రకంగా కేవలం ఒకే ఒక్క ఏడాదిలో కాంగ్రెస్ ప్రభుత్వం రూ.1,27,208 కోట్ల మేర రుణాలు తీసుకుందని చెప్పారు. అంటే ఈ లెక్కన ఐదేండ్లలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకోబోయే అప్పు రూ.6,36,040 కు చేరుతుందని విశదీకరించారు. తమ బీఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో చేసిన అప్పులకు సంబంధించి కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలు, ఆ పార్టీ నేతలు... ఒక్కొక్కరు ఒక్కో రకంగా నోటికొచ్చినట్టు మాట్లాడుతున్నారని హరీశ్‌రావు ఈ సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు. కానీ వాస్తవంగా తమ పదేండ్ల పాలనలో చేసిన అప్పు కేవలం రూ.4,17,496 కోట్లేనని స్పష్టం చేశారు. ఇందులో కూడా రెండు విడతల కరోనా వల్ల రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి అతలాకుతలమైనప్పుడు అదనంగా తెచ్చిన 1.75 అప్పులే ఎక్కువగా ఉన్నాయని వివరించారు. అంతేతప్ప కాంగ్రెస్ ప్రభుత్వం చెబుతున్నట్టుగా బీఆర్ ఎస్ హయాంలో రూ.ఏడు లక్షల కోట్ల అప్పులు తెచ్చామన్నది తప్పంటూ కొట్టిపారేశారు. ఈ విషయంపై ప్రత్యేక చర్చను ప్రారంభిస్తే...తాను ఆ వాస్తవాన్ని రుజువు చేస్తానంటూ ప్రభుత్వానికి సవాల్ విసిరారు. ఏడాది పాలన తర్వాత కూడా కాంగ్రెస్ పాలకులు గత అప్పుల గురించే మాట్లాడుతున్నారు తప్పితే, ఎన్నికల్లో ఇచ్చిన హామీల గురించి నోరు మెదపటం లేదని ఎద్దేవా చేశారు. ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దటం, ఆర్థిక వనరులను సమకూర్చుకోవటంతో తమకు అపారమైన అనుభవం ఉందంటూ అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పారని గుర్తు చేశారు. కానీ ఇప్పుడు అప్పుల పేరిట హామీలను ఎగ్గొట్టేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. ఇదే అంశంపై బీఆర్ ఎస్ సభ్యుడు వేముల ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ...కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయినప్పటికీ ఏ ఒక్క పథకాన్నిగానీ, కార్యక్రమాన్నిగానీ ప్రారంభించలేదని అన్నారు. ఆ పార్టీ హామీనిచ్చిన ఆరు గ్యారెంటీల్లో ఒక్కటి కూడా పూర్తి కాలేదని చెప్పారు. మరోవైపు గ్రామాలు, పట్టణాల్లో చేసిన పనులకు బకాయిలు చెల్లించటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీ సభ్యుడు ఏలేటి మహేశ్వరరెడ్డి మాట్లాడుతూ... ఏ రాష్ట్ర ప్రభుత్వమైనా ఎఫ్.ఆర్.బీఆర్.ఎమ్. పరిధిలోనే అప్పులు తీసుకోవాలని అన్నారు. లెక్కకు మిక్కిలిగా అప్పులు చేయటం ద్వారా తెలంగాణను దివాళా తీయించొద్దని విజ్ఞప్తి చేశారు. హరీశ్‌రావు లేవనెత్తిన అంశాలకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్కమార్క స్పందిస్తూ...గత బీఆర్ ఎస్ హయాంలో చేసిన అప్పులు, తీసుకున్న రుణాలకు సంబంధించి ప్రధాన ప్రతిపక్షానికి చెందిన సభ్యులు పదే పదే సభను తప్పుదోవపట్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అంశంపై ప్రత్యేక లఘు చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ప్రకటించారు. ఇందుకు సంబంధించి తనపై సభా హక్కుల ఉల్లంఘన నోటీసును ఇచ్చామంటూ హరీశ్‌రావు చెప్పటం విడ్డూరంగా ఉందన్నారు. సభాపతిని ఉద్దేశించి పదే పదే వ్యాఖ్యలు చేయటం, ఆదేశించినట్టుగా మాట్లాడటం సరికాదన్నారు.

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా చెన్నూర్‌లో బస్ డిపో ఏర్పాటుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయంలో కాంగ్రెస్ సభ్యుడు వివేక్ వెంకటస్వామి అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానమిస్తూ... బస్ డిపోకు కేటాయించిన స్థలంపై హైకోర్టు స్టే విధించిందని తెలిపారు. ఆ స్టేను ఎత్తివేయించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని చెప్పారు. ఆ ప్రక్రియ పూర్తికాగానే బస్ డిపో నిర్మాణ పనులను పునః ప్రారంభిస్తామని ఆయన వెల్లడించారు. మంత్రి సమాధానంపై వివేక్ స్పందిస్తూ... చెన్నూరు పట్టణానికి తెలంగాణ, ఛత్తీస్‌ఘడ్, మహారాష్ట్రల నుంచి బస్సులు వస్తుంటాయని తెలిపారు. అందువల్ల అక్కడ బస్ డిపో చాలా అత్యవసరమని నొక్కి చెప్పారు. ఆ పట్టణానికి చుట్టూ ఉన్న రోడ్లు కూడా మరమ్మతులకు నోచుకోలేపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. చెన్నూరు నుంచి హైదరాబాద్‌కు ఉదయం పూట ప్రత్యేక బస్సు నడపాలని కోరారు. అధికార పక్ష సభ్యుడు ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ... వేములవాడ బస్ డిపోనకు 20 బస్సులు అవసరమవుతున్నాయని చెప్పారు. వాటిని ఏర్పాటు చేయటం ద్వారా సుదూర ప్రాంతాల నుంచి వేములవాడ దేవాలయానికి వచ్చే భక్తులకు మెరుగైన రవాణా సదుపాయాలను కల్పించాలని విజ్ఞప్తి చేశారు. బీజేపీ సభ్యుడు పాల్వాయి హరీశ్‌బాబు మాట్లాడుతూ... తన నియోజకవర్గ కేంద్రమైన సిర్పూర్ కాగజ్ నగర్లో కూడా బస్ డిపోను ఏర్పాటు చేయాలని కోరారు. అక్కడ బస్ డిపో ఏర్పాటుకు కేటాయించిన భూమిని అన్యాక్రాంతం కాకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. సభ్యుల ప్రశ్నలకు మంత్రి పొన్నం ప్రభాకర్ సమాధానమిస్తూ... నూతన బస్ రూట్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తామని అన్నారు. సిరిసిల్ల, కోరుట్ల, వేములవాడ ఇంటర్ లింక్ బస్ ల ఏర్పాటుకు ప్రయత్నిస్తామని హామీనిచ్చారు. గత బీఆర్ ఎస్ ప్రభుత్వంలో 31 మండలాలు, రెండు రెవెన్యూ డివిజన్లను ఏర్పాటు చేశారనీ, ఇది జరిగి రెండేండ్లు పూర్తి కావస్తోందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శాసనసభలో గుర్తు చేశారు. ప్రశ్నోత్తరాల సమయంలో ఆయన మాట్లాడుతూ..

. అప్పుడు ఏర్పాటు చేసిన రెవెన్యూ డివిజన్లు, మండలాలకు ఇప్పటి వరకూ క్యాడర్ స్ట్రెంత్‌ను ఇవ్వలేదని తెలిపారు. వాటికి ప్రత్యేకమైన ఆఫీసులుగానీ, టీములుగానీ ఈనాటికీ లేవని వాపోయారు. మండలాలు, రెవెన్యూ డివిజన్ల విభజన సరిగా లేకపోవటంతో ప్రజా ప్రతినిధులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఈ సందర్భంగా చెప్పారు. ఒక్కో శాసనసభా నియోజకవర్గం రెండు మూడు రెవెన్యూ డివిజన్లు, రెండు మూడు జిల్లాల్లో విస్తరించి ఉందని తెలిపారు. దీనివల్ల ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజా ప్రతినిధులు, రెండు మూడు జిల్లాలు, రెవెన్యూ డివిజన్ల లోని అధికారులతో మాట్లాడటం ఇబ్బందికరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు ప్రతిపక్షాలు ముందుకొస్తే ముఖ్యమంత్రితో మాట్లాడి, ఆ అంశాన్ని క్యాబినెట్‌లో చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు.



తెలంగాణ అసెంబ్లీ..సీఎం ఛాంబర్‌మహిళా సభ్యుల యూనిఫాం చీరలను పరిశీలించిన సీఎం రేవంత్ రెడ్డి యూనిఫామ్ చీరలను ఫైనలైజ్ చేసిన సీఎం రేవంత్ రెడ్డి

## జనసంద్రంగా మారిన సీఎం ప్రజావాణి

హైదరాబాద్ :ఇందిరమ్మ ఇళ్ల కోసం వెల్లువలా దరఖాస్తులు

ఓపికతో దరఖాస్తులు స్వీకరించిన ఇంచార్జీ చిన్నారెడ్డిమహాత్మ జ్యోతిబా పూలే ప్రజాభవన్ లో మంగళవారం జరిగిన సీఎం ప్రజావాణి కార్యక్రమం జనసంద్రంగా మారింది. ఇందిరమ్మ ఇళ్ల కోసం వెల్లువలా దరఖాస్తులు అందాయి. ఈ దరఖాస్తులను ప్రజావాణి ఇన్చార్జి, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ. చిన్నారెడ్డి ఎంతో ఓపికతో స్వీకరించారు. వివిధ అంశాలపై ప్రజలు అందజేసిన దరఖాస్తులు తీసుకుని వాటిపై ఎండార్స్మెంట్ చేసి సంబంధిత శాఖల అధికారులకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్యలు అక్కడికక్కడే పరిష్కారం అయ్యే విధంగా చిన్నారెడ్డి చర్యలు తీసుకున్నారు. ముఖ్యంగా గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు ఇందిరమ్మ ఇళ్ల కోసం పెద్ద ఎత్తున వ్యాన్లు ఆటోలలో ప్రజావాణి కార్యక్రమానికి తరలివచ్చారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం ప్రభుత్వం ఆన్లైన్ యాప్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని విధివిధానాలు



రూపొందించినప్పటికీ ఆ విషయం తెలియని ప్రజలు ప్రజావాణికి తరలి వచ్చారు. చిన్నారెడ్డి సూచన మేరకు సిబ్బంది ప్రజల నుంచి దరఖాస్తులు సేకరించి హౌసింగ్ శాఖ అధికారులకు ప్రత్యేకంగా అందజేశారు. సీఎం ప్రజావాణిలో 465 దరఖాస్తులు పాల్గొన్న రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ చిన్నారెడ్డి మహాత్మా జ్యోతిబా ఫూలే ప్రజా భవన్ లో మంగళవారం జరిగినముఖ్యమంత్రి ప్రజావాణి కార్యక్రమంలో 465 దరఖాస్తులు అందాయి. పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ కు సంబంధించి 130 దరఖాస్తులు, మైనార్టీ సంక్షేమ శాఖకు సంబంధించి 87, విద్యుత్ శాఖకు 68, రెవెన్యూ శాఖకు 60,

హెూం శాఖకు 20, ప్రవాసి ప్రజావాణికి ఒకటి, ఇతర శాఖలకు సంబంధించిన 99 దరఖాస్తులు అందాయి. రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్, ప్రజావాణి ఇంచార్జీ డాక్టర్ జి చిన్నారెడ్డి దరఖాస్తులు స్వీకరించి వాటిపై ఎండార్స్మెంట్ చేసి సంబంధిత అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి సమస్యలలో కొన్నింటిని అక్కడికక్కడే పరిష్కరించారు.

## సంధ్య థియేటర్‌కు సిటీ పోలీస్ కమిషనర్ షోకాజ్ నోటీసులు

హైదరాబాద్ డిసెంబర్ 17 : సంధ్య థియేటర్ తొక్కిసలాట వ్యవహారంలో కీలక పరిణామం చోటు చేసుకున్నది. సంధ్య థియేటర్‌కు హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ షోకాజ్ నోటీసులు జారీ చేశారు. థియేటర్ లైసెన్స్ ఎందుకు రద్దు చేయకూడదో చెప్పాలన్నారు. పది రోజుల్లోగా వివరణ ఇవ్వాలని ఆయన నోటీసుల్లో ఆదేశించారు. పుష్ప-2 మూవీ ప్రీమియర్ షో సందర్భంగా తొక్కిసలాట చోటు చేసుకున్న విషయం తెలిసిందే. ప్రీమియర్ షోకు హీరో అల్లు అర్జున్ రాగా.. ఆయనను చూసేందుకు అభిమానులు ఎగబడ్డారు. ఈ క్రమంలో తొక్కిసలాట జరగ్గా.. ఓ మహిళ మృతి చెందింది. ఆమె తనయుడు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.ఇదిలా ఉండగా.. తొక్కిసలాటలో తీవ్రంగా గాయపడ్డ బాలుడు శ్రీతేజ్‌ను కిమ్స్ ఆసుపత్రిలో వైద్య ఆరోగ్యశాఖ శాఖ హెల్త్ సెక్రటరీ క్రిస్టినాతో కలిసి సీపీ పరామర్శించారు. వైద్యులతో మాట్లాడి ఆరోగ్య పరిస్థితి గురించి ఆరా తీశారు. డిసెంబర్ 4న పుష్ప-2 సినిమా ప్రీమియర్ షో సందర్భంగా తొక్కిసలాటలో శ్రీతేజ్ గాయపడ్డాడు. అల్లు అర్జున్ పుష్ప-2 ప్రీమియర్ షోకురాత్రి 9:30 గంటకు సంధ్య థియేటర్‌కు చేరుకున్నారు. ఈ క్రమంలో చాలామంది అభిమానులు థియేటర్‌లోకి దూసుకువచ్చారు. భాస్కర్ అనే వ్యక్తి, అతని రేవతి, కొడుకు శ్రీతేజ్ ఉన్నారు. హీరో అల్లు అర్జున్ వస్తున్నాడని తెలిసి అభిమానులంతా తోసుకురాగా.. శ్రీతేజ్ పరుగెత్తాడు. బాలుడిని పట్టుకునేందుకు తల్లి రేవతి వెళ్లింది.అదే సమయంలో శ్రీతేజ్ కిందపడగా అభిమానులంతా తొక్కుకుంటూ వెళ్లిపోయారు. శ్రీతేజ్?ను కాపాడుకునే రేవతి ప్రయత్నించింది. ఇద్దరూ ప్రేక్షకుల కాళ్లకింద నలిగిపోయారు. అరుపులు, కేకలు విని పోలీసులు అందరినీ చెదరగొట్టారు. రేవతి స్పృహ తప్పగా.. శ్రీతేజ్‌కు సీపీఆర్ చేశారు. ఆ తర్వాత ఇద్దరినీ డీడీ హాస్పిటల్‌కు తరలించారు. అప్పటికే రేవతి చనిపోయింది. బాలుడిని కిమ్స్‌కు తరలించగా.. చికిత్స పొందుతున్నాడు. ఈ వ్యవహారంలో పోలీసులు థియేటర్ యాజమాన్యంతో పాటు హీరో అల్లు అర్జున్‌పై కేసు నమోదు చేశారు.

# సంపాదకీయం

## ధన్‌ఖడ్ దుడుకుతనం

భారత 14వ ఉపరాష్ట్రపతి, రాజ్యసభ ఛైర్మన్‌గా జగదీప్ ధన్‌ఖడ్ దేశ రాజకీయాల్లో ముఖ్యమైన స్థానాన్ని ఆక్రమించారు. 2022 ఆగస్టు 11న పదవీ బాధ్యతలు స్వీకరించినప్పటి నుండి ఆయన పాత్రపై అధికారపక్షం నుంచి అనేక ప్రశంసలు, విపక్షాల నుండి విమర్శలు రెండూ వ్యక్తమవుతున్నాయి. సాధారణ రైతు కుటుంబంలో జన్మించి, భారత రాజకీయం రంగంలో అగ్రశ్రేణి ఉపరాష్ట్రపతి పదవికి చేరుకున్న ఆయన జీవిత ప్రయాణం ప్రశంసనీయమైనది. అయితే రాజ్యసభ ఛైర్మన్‌గా ఆయన ప్రవర్తన, పనితీరు, ముఖ్యంగా పక్షపాత వైఖరి విమర్శకుల పట్ల చూపిన ప్రవర్తన సుదీర్ఘ చర్చలకు దారితీస్తోంది. రాజస్థాన్ రాష్ట్రంలోని కితానా గ్రామంలో 1951 మే 18న జన్మించిన జగదీప్ ధన్‌ఖడ్ సాధారణ రైతుకుటుంబంలో పుట్టి పెద్దయ్యారు. భౌతిక శాస్త్రంలోనూ, న్యాయశాస్త్రంలో విద్యాభ్యాసం పూర్తిచేసిన ఆయన తన న్యాయవాద వృత్తి ద్వారా ప్రసిద్ధి చెందారు. సుప్రీం కోర్టు సీనియర్ అడ్వకేట్‌గా ఆయన పేరు గడించారు. 1989లో జనతాదళ్ తరపున జున్‌ఝును నియోజకవర్గం నుండి లోక్‌సభకు ఎన్నికయ్యారు. అనంతరం భారతీయ జనతా పార్టీలో చేరి రాజకీయ జీవితం కొనసాగారు. పశ్చిమ బెంగాల్ గవర్నర్‌గా సేవలందించిన సమయంలో ముఖ్యమంత్రి మమ తా బెనర్జీతో తలెత్తిన ఘర్షణలు ఆయనను బిజెపికి పక్షపాతగా వ్యవహరించారే గానీ, రాజ్యాంగం ప్రకారం నిష్పాక్షికంగా నడచుకోలేదు. రాజ్యసభ ఛైర్మన్‌గా జగదీప్ ధన్‌ఖడ్ తన పదవికి తగినట్లు అన్ని పార్టీలను సమ దృష్టితో కలుపుకుపోతూ సమతుల్యతను ప్రదర్శించాలి. కానీ ఆయన ప్రవర్తన, పక్షపాత ధోరణి, వివాదాస్పద, ఘర్షణ వ్యాఖ్యలు విమర్శలకు దారితీశాయి. ధన్‌ఖడ్‌పై ప్రధాన విమర్శ రాజ్యసభలో ఆయన తీరు చిత్రవిచిత్రంగా ఉంది. ప్రభుత్వాన్ని విమర్శించే ప్రతిపక్ష సభ్యులను మాటిమాటికి అడ్డుకోవడం, వారి అభిప్రాయాలను పట్టించుకోకపోవడం, ప్రక్రియాపరమైన నియమాలను ఉపయోగించి చర్చలను మధ్యలోనే నిలిపివేయడం వంటి ఆరోపణలు చాలా ఉన్నాయి. ఇది రాజ్యసభ సమతుల్య స్వభావాన్ని దెబ్బతీస్తుందని విమర్శకులు అభిప్రాయపడుతున్నారు. మహిళా సభ్యులను కూడా ఆయన మాటలతో న్యూనతపరచేవారు. జయాబచన్ సభలో ధన్‌ఖడ్ వైఖరిని తీవ్రంగా దుయ్యబట్టారు. మహిళా పార్లమెంటు సభ్యుల పట్ల చులకన భావాన్ని చూపుతూ కామెంట్ చేయడాన్ని అధికార పక్ష మహిళలతో సహా, ప్రతిపక్ష మహిళా నేతలు తీవ్రంగా నొచ్చుకొని స్పందించారు. ఇలా విపక్ష నేతల పట్ల వ్యక్తిగతంగా, దురుసుగా ధన్‌ఖడ్ చేసిన వ్యాఖ్యలు చాలా సార్లు వివాదాస్పదం అయ్యాయి. చాలా మంది ఆయన మాటలకు బాధపడ్డారు.

పదవికి తగిన హుందాతనాన్ని నిలబెట్టుకోలేకపోయారు అనే విమర్శలు విపక్షాల నుండి వచ్చాయి. ఆయన విమర్శలు అవమానకరంగా ఉంటాయి అని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. ఇది రాజ్యసభ గౌరవాన్ని తగ్గించడమే కాకుండా పార్లమెంటరీ వ్యవస్థకు తగదని అనేకులు విమర్శిస్తున్నారు. మానసికంగా అసహనంగా ఉంటారు. తరచూ ఆవేశపడిపోతూ ఉంటారు. ప్రతి విషయంలో ఆత్రుత కనిపిస్తుంది. నలుగురి దృష్టిలో పడాలనే వాంఛ బలంగా కనిపిస్తుంది. ధన్‌ఖడ్ వాదనలో తరచూ వివాదాస్పద ధోరణిని ప్రదర్శిస్తున్నారు. ప్రతి విషయంలో తన వాదమే నెగ్గాలి అనే పంతం కనిపిస్తుంది. పశ్చిమ బెంగాల్ గవర్నర్‌గా ఆయన ముఖ్యమంత్రి మమతతో వ్యవహరించిన ఘర్షణాత్మక తీరు ఇదే తరహాలో కనిపించింది. ఇప్పుడు అది రాజ్యసభ నిర్వహణలోనూ కొనసాగుతోందని విమర్శల అభిప్రాయం. రాజ్యసభ ఛైర్మన్‌గా ఉంటూ కూడా రాజకీయపరంగా, ఆయన బిజెపికి అత్యంత దగ్గరగా ఉండటం ప్రతిపక్షాలను ఆందోళనకు గురిచేస్తోంది. ఒక రాజ్యాంగ పదవిని అధిష్టించిన నాయకుడు ఇలా పార్టీ విధానాలకు అనుకూలంగా ఉండటం ప్రజాస్వామ్య వ్యవస్థల పటిష్టతను దెబ్బతీయగలదని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ధన్‌ఖడ్ ప్రవర్తన భారత పార్లమెంటరీ వ్యవస్థలో వస్తున్న మార్పులను హైలైట్ చేస్తోంది. రాజ్యసభ చర్చలు ప్రభుత్వానికి అనుకూలంగా మారుతున్నాయి.

ఈ పరిస్థితిని మరింత బలపరిచేలా ధన్‌ఖడ్ వైఖరి ఉందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. జగదీప్ ధన్‌ఖడ్ ఉపరాష్ట్రపతిగా, రాజ్యసభ ఛైర్మన్‌గా వ్యవహరించిన తీరు విమర్శలకు గురవుతోంది. ప్రతిపక్షాల అభిప్రాయాలను గౌరవించడం, పార్టీ రాజకీయాలకు అతీతంగా వ్యవహరించడం అవసరం. ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజ్యసభకు అవసరమైన గౌరవం, సమతుల్యతను ఆయన పరిరక్షిస్తారా లేదా పార్టీ విధానాలకు మాత్రమే తలవంచుతారా అనేది ఆయన వారసత్వం నిర్ణయిస్తుంది. ఆయన వైఖరికి బాధలు పడిన విపక్షాలు చరిత్రలో మొదటిసారి అవిశ్వాస తీర్మానం కోసం నోటీసు ఇచ్చింది. ప్రజాస్వామ్య విలువలను కాపాడే నాయకులు దేశానికి అత్యంత అవసరం. ధన్‌ఖడ్ వ్యవహారం ఈ విషయంలో నిరంతరం ఆక్షేపణా దృష్టిని ఆకర్షించే అంశంగా మిగులుతుంది.

# అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమానికి ప్రభుత్వాల కృషి



ఐక్యరాజ్య సమితి, ప్రపంచ దేశాలు ఆయా ప్రాంతాల్లోని జాతీయ, సంప్రదాయ, మతాల మరియు భాషాపరమైన మైనారిటీ ప్రజల హక్కులను పరిరక్షించాలని తెలుపుతూ, వారి గుర్తింపునకు అవసరమైన పరిస్థితులను కల్పించి వారిని ప్రోత్సహించ దానికి మైనారిటీ హక్కుల దినోత్సవం నిర్వహించాలని నిర్ణయించింది. మైనారిటీలను బలోపేతం చేయడం ప్రధాన లక్ష్యంగా ఐక్యరాజ్య సమితి 18 డిసెంబర్ 1992న జాతీయ, సంప్రదాయ, మతాల మరియు భాషాపరమైన మైనారిటీలకు చెందిన ప్రజల హక్కుల పై డిక్లరేషన్ ను ప్రతిపాదించింది. 1993 నుంచి ప్రతి సంవత్సరం ప్రపంచ వ్యాప్తంగా డిసెంబర్ 18వ తేదీని మైనారిటీ హక్కుల దినోత్సవంగా జరుపు కుంటున్నారు. భారత దేశంలో ప్రతి సంవత్సరం డిసెంబర్ 18న నేషనల్ కమిషన్ ఫర్ మైనారిటీస్ (ఎన్.సి.ఎం) ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తుంది. భారత ప్రభుత్వం అల్ప సంఖ్యాక వర్గాల కోసం జాతీయ మైనారిటీ కమిషన్ చట్టం – 1992 ను రూపొందించింది. ఈ చట్టంలోని సెక్షన్ 2(సి) కింద భారత దేశంలో 6 మతాలను మైనారిటీలుగా గుర్తించారు.... ముస్లింలు, సిక్కులు, క్రైస్తవులు, బౌద్ధులు, జొరాస్ట్రియన్లు (పార్సీలు), అలాగే జైనులు (2014 జనవరి 17న కేంద్ర ప్రభుత్వం జైనులను మైనారిటీలుగా గుర్తించింది). భారతీయ రాజ్యాంగం మైనారిటీ అనే పదాన్ని నిర్వచించ నప్పటికీ, అది రాజ్యాంగ భద్రతలను మరియు మైనారిటీలకు ప్రాథమిక హక్కులను అందించింది. ఈ హక్కుల ప్రకారం...ఆర్టికల్ 29(1): భారత దేశంలో నివసిస్తున్న పౌరుల్లో ఏ వర్గం వారైనా తమ విశిష్ట భాష, సంస్కృతి, లిపిని కాపాడుకునే హక్కు కలిగి ఉంటారు. ఆర్టికల్ 29(2): రాజ్యం నిర్వహిస్తున్న లేదా రాజ్య ఆర్థిక సహాయం పొందుతున్న విద్యా సంస్థల్లో ప్రవేశాలను మత, జాతి, కుల, భాష ప్రాతిపదికన ఏ పౌరుడికి నిరాకరించ కూడదు. ఆర్టికల్ 30(2): అల్ప సంఖ్యాక వర్గాల నిర్వహణలోని విద్యా సంస్థలకు ఆర్థిక సహాయం మంజూరు చేసే విషయంలో రాజ్యం ఎలాంటి వివక్ష చూపకూడదు. ఆర్టికల్ 347: ఏదైనా ఒక రాష్ట్రంలో మెజారిటీ సంఖ్యలో ఉన్న జనాభా తాము మాట్లాడే భాషను ఆ రాష్ట్ర ప్రభుత్వం గుర్తించాల్సిందిగా రాష్ట్రపతిని కోరవచ్చు. రాష్ట్రపతి ఈ సమయంలో తగు చర్యలు తీసుకోవచ్చు. ఆర్టికల్ 350: ఏ వ్యక్తి అయినా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉపయోగించే ఏ భాషలోనైనా తన సమస్యను సంబంధిత అధికారికి విన్నవించు కోవచ్చు. ఆర్టికల్ 350(ఎ): భాషా పరమైన అల్పసంఖ్యాక వర్గాల వారికి ప్రాథమిక స్థాయిలో వారి మాతృభాష లోనే విద్యా బోధన చేసేందుకు సదుపాయాలు కల్పించాలి. ఆర్టికల్ 350(బి): భాషాపరమైన మైనారిటీల కోసం రాష్ట్రపతి ప్రత్యేకాధికారిని నియమించాలి. 1978లో పార్లమెంట్. ఆమోదం ద్వారా జాతీయ మైనారిటీల కమిషన్‌ను ఏర్పాటు చేసింది. 1985 లో దీనిని హోం మంత్రిత్వ శాఖ నుంచి సంక్షేమ శాఖకు బదిలీ చేశారు. జాతీయ మైనారిటీల కమిషన్ చట్టం – 1992 ఆధారంగా 1993లో జాతీయ మైనార్టీ కమిషన్‌కు చట్టబద్ధత కల్పించారు. ఇది 1993 మే 17 నుంచి అమల్లోకి వచ్చింది. 2006 జనవరి 29 న కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ నుంచి మైనారిటీలను వేరుచేసి వారికి ప్రభుత్వ విధానాలు మరింత చేరువయ్యేలా ప్రత్యేకంగా మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేశారు. అలాగే వివిధ రాష్ట్రాలు రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖల ను ఏర్పాటు చేసుకొని, మైనార్టీల అభివృద్ధికి ఆయా ప్రభుత్వాలు తోడ్పడు తున్నాయి. అయితే కొన్ని రాష్ట్రాలలో అల్ప సంఖ్యాక వర్గాల ప్రజలు అధిక సంఖ్యాకులుగా ఉండడం మన దేశంలో విశేషం.

రామ కిష్టయ్య సంగన భట్ల...

# వలస కూలీల నాట్లు ఊళ్లో కూలీల అగచాట్లు

ఈ సంవత్సరం వర్షాలు సకాలంలో కురవడంతో రాష్ట్రంలో ప్రాంతాలను బట్టి, వాతావరణాన్ని బట్టి సకాలంలో వ్యవసాయ సీజన్ ప్రారంభమైంది. ఉత్తరాంధ్ర, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణ, గుంటూరు, కర్నూలు, ప్రకాశం ప్రాంతాలలో జులై, ఆగష్టు మాసాలలో, దక్షిణ ప్రాంతాలైన నెల్లూరు, చిత్తూరు, కడపలలో లేట్ ఖరీఫ్ అక్టోబర్, నవంబర్ నెలలో ప్రారంభమైంది. ప్రస్తుతం ఈ ప్రాంతాలలో ముమ్మరంగా వ్యవసాయ పనులు జరుగుతున్నాయి. ప్రధానమైన పంట వరి. అలాగే మెట్ట ప్రాంతాలలో వివిధ రకాలైన పంటలు కూడా సాగవుతున్నాయి. గ్రామాల్లో వరి నాట్లు ముమ్మరంగా సాగుతున్నా స్థానిక వ్యవసాయ కూలీలకు మాత్రం పనులు దొరకడం లేదు. సంవత్సరం మొత్తం మీద 30 రోజుల కూడా కూలీ పనులు వుండటం లేదు. కారణం ముఖ్యంగా వ్యవసాయంలో యంత్రాలు రావడం. పంటల సాగులో మార్పులు రావడం (ఉదా: డ్రమ్ సీడింగ్ చల్లటం లాంటి పనులు). ప్రస్తుతం 'వలస కూలీలు' మరో ముఖ్య కారణం. బయట రాష్ట్రాల నుండి (బెంగాల్, బీహార్) కూలీలు రావడంతో స్థానిక కూలీలకు పనులు దొరకడం లేదు. కూలీలు గ్రామాల్లో పనులు లేకపోవడంతో పట్టణ ప్రాంతాలకు వ్యవసాయేతర పనులకు వెళుతున్నారు. ప్రధానంగా ఇటుకబట్టీ పనులు, భవన నిర్మాణ పనులు, హొటళ్ళలో క్లీనింగ్ పనులకు, అలాగే పట్టణాల్లో ఇళ్ళలో పాచి పనులకు (మహిళలు) వెళుతున్నారు. ఒక వేళ కూలి దొరికినా కనీస వేతనం వచ్చే పరిస్థితి లేదు. నారువేతలు మొత్తం కాంట్రాక్ట్ పద్ధతిలో ఎక్కువ శ్రమను ధారపోయాల్సిన పరిస్థితి వస్తున్నది. ఉదయం 6.00 గంటల నుండి సాయంత్రం 6.00 గంటల వరకు ఒళ్ళు హూనం అయ్యేలా పనిచేస్తే కేవలం రూ.500, రూ.600 వచ్చే పరిస్థితి. ఇది ఊళ్ళో కూలీల పరిస్థితి.

ఎక్కడో వేల కిలో మీటర్ల దూరం నుండి ప్రధానంగా బీహార్, బెంగాల్ ప్రాంతాల నుండి పేదలు పొట్ట చేత పట్టుకొని మహిళలను, పసిబిడ్డలను తీసుకొని ఇక్కడి గ్రామాలకు వస్తున్నారు. మధ్యవర్తులు, డీలర్లు చూపిన పశువుల కొట్టాలు, పాడుబడిన ఇళ్లు, బస్ షెల్టర్లు, మొండి గోడల మధ్య ప్లాస్టిక్ కవర్లు కప్పుకొని మురికి కూపాలలో, పురుగు, పుట్ర లెక్క చేయకుండా బిక్కు బిక్కుమంటూ దుర్భరంగా జీవిస్తూ కాయకష్టం చేస్తున్నారు. వీళ్ళు కూడా కాంట్రాక్టు పద్ధతులలోనే నాట్లు వేస్తున్నారు. ఒక ఎకరా నారు పెరికి నారు మోసుకొని నాట్లు వేస్తే మధ్యవర్తి రైతు దగ్గర రూ.4500 నుండి రూ.4600 తీసుకుంటారు. డిమాండ్ ఎక్కువైతే రూ.5000 వరకు తీసుకొని వీరికి మాత్రం కేవలం రూ.3200, రూ.3500 మాత్రమే ఇస్తున్నారు. మిగిలిన డబ్బులు వసతుల పేరు మీద (గ్యాస్, బియ్యం, గోధుమ పిండి, కూరగాయలు, ఆటో (ట్రాన్స్‌పోర్టు) మధ్యవర్తులు, డీలర్లు కాజేస్తున్నారు. ఒక్క నెల్లూరు జిల్లాలోనే ఈ లేట్ ఖరీఫ్‌లో 9 లక్షల ఎకరాల వరి సాగు జరుగుతుంది. స్థానిక కూలీలు 2 లక్షల ఎకరాల వరకు నాట్లు వేస్తున్నారు. మిగిలిన పొలమంతా కూడా రైతాంగం బెంగాల్ కూలీల చేతనే నాట్లు వేయిస్తున్నారు. వీళ్ళ చేత నాట్లు వేయించుకుంటే రైతుకు ఎటువంటి కష్టం లేకుండా ఇబ్బందులు లేకుండా శనగలు తిని, చెయ్యి కడుక్కున్నట్లుగా అన్ని పనులు కూలీలే చూసుకుంటారు (నారు పీకడం, నారు మోసుకోవడం, సాళ్లు తీయడం లాంటి పనులు). రైతులు కూడా వ్యవసాయానికి నారుమళ్లు సిద్ధం చేసే సమయంలోనే బెంగాల్ కూలీలను దృష్టిలో పెట్టుకొని నార్లు పోసుకుంటున్నారు. ఉమ్మడి నెల్లూరు జిల్లాలో ప్రస్తుతం సుమారు 50 వేల మంది వరకు బెంగాల్ కూలీలు వున్నారంటే పరిస్థితి ఏ స్థితిలో వుందో ఒకసారి ఆలోచించాలి. వ్యవసాయ సీజన్ మధ్యలో వచ్చినా ఇప్పటికి కూడా నెల్లూరు, కావలి, గూడూరు రైల్వే స్టేషన్లలో వలస కూలీలు దిగుతూనే వున్నారు. ప్లాట్‌ఫారమ్‌ల మీద మూటలతో పనికి పిలిచే వారి కోసం స్టేషన్లలో పడిగాపులు కాస్తున్నారు. రాష్ట్రం కాని రాష్ట్రం, జిల్లా కాని జిల్లా, ఊరు కాని ఊరు వచ్చిన కూలీలకు, మరీ ముఖ్యంగా మహిళలకు రక్షణ లేదు. వాళ్ళ అవసరాలకు చాటు మాటు లేదు. అనేక ఇబ్బందులు పడుతున్నారు. అలాగే కొన్ని చోట్ల పసిపిల్లలు ఇబ్బందులు పడుతున్నారు. అదేవిధంగా పని ప్రదేశంలో ఏదైనా ప్రమాదం జరిగితే ఆదుకునే దిక్కు లేదు. ఈ మధ్యనే నెల్లూరు జిల్లాలో కూలీలు వెళుతున్న ఆటోలు, ట్రాక్టర్లు బోల్తా పడి ఇద్దరు వలస కూలీలు చనిపోయిన పరిస్థితి. మరికొంత మందికి తీవ్రగాయాలై నెల్లూరు ప్రభుత్వ హాస్పిటల్‌లో, మరికొంతమంది ప్రైవేటు హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం వారికి అండగా నిలిచి, చనిపోయిన కూలీలకు రైతుల చేత నష్టపరిహారం కట్టించి, వారి శవాలను వారి స్వగ్రామాలకు పంపించడానికి ప్రయత్నం చేసింది. అలాగే ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న కార్మికులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను కోరింది. ఇంకా అనేక చోట్ల ప్రమాదాలు జరుగుతూనే వున్నాయి. ఇలాంటి పరిస్థితులలో వలస కార్మికులు ఎన్నో కష్టాలు పడుతున్నారు. ఇన్ని కష్టాలు పడి చేసిన శ్రమకు తగిన ఫలితం దక్కుతుందా అంటే అదీ లేదు. ఉదయం 5.00 గంటల నుండి సాయంత్రం 6.00 గంటల వరకు పని చేస్తే వచ్చిన కూలి డబ్బులు కూడా వీళ్ళకు పూర్తిగా దక్కే పరిస్థితి లేదు.

దేశానికి అన్నం పెడుతున్న రైతాంగానికి వ్యవసాయ కార్మికులకు పాలకులు మొండి చేయి చూపిస్తున్నారు. పండించిన పంటకు గిట్టుబాటు ధర లేదు. మద్దతు ధర చట్టం చేస్తానని చెప్పిన ప్రధానమంత్రి మాట తప్పి మోసం చేస్తున్నారు. అదే విధంగా వ్యవసాయాన్నే నమ్ముకున్న వ్యవసాయ కూలీలకు 6 గంటలు పని చేస్తే నారువేతల్లో జోన్ల ప్రకారం (మొదటి జోన్‌లో 443 రూపాయలు, రెండవ జోన్‌లో 438 రూపాయలు) కనీస వేతనం ఇవ్వాలని కేంద్ర కార్మిక శాఖ చట్టం చేసి చెబుతున్నా%ౌ% ఇక్కడ కూలీలకు మాత్రం రూ.200 మించి ఎక్కడా రావడం లేదు. వ్యవసాయ కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలని కార్మికశాఖ జీవో విడుదల చేసినా%ౌ%జిల్లా అధికారులు, మండల అధికారులు, గ్రామ అధికారులు ఎక్కడా ఆ జీవోని కూలీలకు, రైతులకు తెలియజేసి కూలీలకు జీవో ప్రకారం వచ్చే విధంగా చర్యలు చేపట్టడం లేదు. గ్రామాలలో వ్యవసాయ పనులు లేక ఇబ్బందులు పడుతున్న వ్యవసాయ కార్మికుల కోసం 2005లో వామపక్షాలు పోరాడి తెచ్చిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి ప్రస్తుత ఎన్.డి.ఏ. ప్రభుత్వం నిధులు తగ్గించడమేగాక, వాటిని కూడా విడుదల చేయకుండా నిర్వీర్యం చేసే కుట్ర పన్నింది. ఈ చట్టం సక్రమంగా గ్రామాలలో అమలు జరిగితే కూలీల వలసలు తగ్గి, వారి జీవన స్థితి మెరుగుపడుతుంది. కానీ ఆ దిశగా ప్రభుత్వాలు చేయడం లేదు. మరోవైపు పేదలకు విద్య, వైద్యం, నిలువ నీడ కూడా లేని పరిస్థితి గ్రామాల్లో ఉంది. రైతులకు మద్దతు ధరకు చట్టం, వ్యవసాయ కార్మికుల సంక్షేమానికి సమగ్ర చట్టం రూపొందించాలి. దాన్ని సక్రమంగా అమలు చేయాలి. అందుకు గ్రామీణ ప్రజలంతా ఐక్యంగా ఉద్యమించాలి.

## లౌకిక భారతం - సమైక్యతా నందన వనం

మన రాజ్యాంగం లౌకిక భారతాన్ని నిర్వచించింది. అన్ని వర్గాల ప్రజలకు గౌరవంగా జీవించే సమాన హక్కులు ఉన్నాయి. అన్ని విధాలుగా సమానత్వ సాధనకు కృషి జరుగుతున్నది. అల్ప సంఖ్యాక వర్గాలు లేదా మైనారిటీ వర్గ ప్రజలను కూడా జనజీవన స్రవంతిలో కలిసే విధంగా సౌకర్యాల కల్పన జరగాలని, మైనారిటీ వర్గాల ప్రజల సమస్యలకు సరైన సమాధానాలు వెతకాలని, విద్య అవకాశాల కల్పన, వారి సామాజిక భద్రతకు పెద్ద పీట వేయాలని, ఆర్థిక బలోపేతానికి కృషి చేయాలని, వారు ఎదుర్కొంటున్న సమస్యలకు సత్వరమే సమాధానాలు వెతకాలనే సదుద్దేశంతో 2013 నుంచి ప్రతి ఏట 18 డిసెంబర్ రోజున దేశవ్యాప్తంగా "మైనారిటీస్ రైట్స్ డే లేదా అల్ప సంఖ్యాక వర్గాల హక్కుల దినం" పాటించుట ఆనవాయితీగా మారింది. భారత మైనారిటీ హక్కుల దినం–2024 థీమ్‌గా "మైనారిటీల వైవిధ్యత, మానవ హక్రులను కాపాడుదాం" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహిస్తున్నారు.

జాతీయ/రాష్ట్ర మైనారిటీ కమిషన్ల ఏర్పాటు:

18 డిసెంబర్ 1992న ఐరాస సర్వసభ్య సమావేశం మైనారిటీ వర్గాల హక్కుల పట్ల గళం వినిపించడం జరిగింది. మైనారిటీ వర్గాల ప్రధాన సమస్యల్లో గౌరవం, మానవ హక్కులు, భాషాపరమైన, సాంస్కృతిక, మతపరమైన, జాతీయతా గుర్తింపు, పౌర సమాజ అంగీకారం లాంటి అంశాల్లో ఎంతో ప్రగతి సాధించాల్సి ఉన్నది. భారతదేశవ్యాప్తంగా ముస్లిమ్‌లు, సిక్కులు, క్రిస్టియన్లు, బౌద్ధులు, పార్సీలు, జైన్‌లు మైనారిటీ వర్గాలుగా గుర్తించబడ్డారు. వీరి సమస్యల సాధనకు 1992లో జాతీయ మైనారిటీ కమీషన్ చట్టం కూడా చేయడం మనకు తెలుసు. భారత రాజ్యాంగంలో 29, 30 ఆర్టికిల్స్‌తో మైనారిటీలకు రక్షణ కల్పించబడింది. దేశంలోని పలు రాష్ట్రాలు కూడా తమ తమ రాష్ట్ర మైనారిటీ కమీషన్లను ఏర్పాటు చేయడం గమనించాం. మైనారిటీ వర్గాల హక్కులు, సురక్ష, శ్రేయస్సే ధ్యేయంగా కార్యాచరణ అమలు చేయడం జరుగుతున్నది. 2011 వివరాల ప్రకారం భారత్‌లోకి మైనారిటీల్లో 14.2 శాతం ముస్లిమ్‌లు, 2.38 శాతం క్రిస్టియన్లు, 1.7 శాతం సిక్కులు, 0.7 శాతం బౌద్ధులు, 0.4 శాతం జైనులు ఉన్నారు. మైనారిటీల హక్కుల దినం వేదికగా పౌర సమాజంలో వారి పట్ల సమానత్వ భావం, వారి హక్కుల పట్ల అవగాహన, చట్ట సంరక్షణ, సమాజ సంఘీభావం లాంటి అంశాలకు పెద్ద పీట వేసి చర్చించడం జరగాలి.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

# కవిత్వంతో ఉద్యమ చైతన్యాన్ని నింపిన గరిమెళ్ల

అయన ఒక గొప్ప స్వాతంత్ర్య సమర యోధుడు. తన కవితలతో ఎందరినో స్వాతంత్ర్య పోరాటం పట్ల కార్యోన్ముఖులను చేసిన మార్గ దర్శకుడు. ఎందరికో మార్గదర్శకు డైన పోరాట యోధుడు. పరాయి పీడనకు, పాలనకు వ్యతిరేకంగా జీవితాంతం పోరాడి స్వేచ్ఛ, విముక్తి కోసం కలం పట్టి, గళమెత్తిన వీరసైనికుడు. ఇంకెందరిలోనో చైతన్య దీపాలను వెలిగించి, సత్యాగ్రహ బాట పట్టించిన స్ఫూర్తి ప్రదాత. నీతికీ నిజాయితీకి నిలువుటద్దం. దేశభక్తి గీతాలు రాసిన నేరానికి పలు మార్లు జైలు కెళ్ళినా, రాయడం మానని ధీరుడు. స్వాతంత్ర్యోద్యమంలో "వందే మాతరం" ఎలా నినాదంగా, ఉత్ప్రేరకంగా పని చేసిందో... అలాగే ఆయన రాసిన "మా కొద్దీ తెల్ల దొరతనం" పాట ప్రతి తెలుగువారి నోటా మార్మోగింది. ఒక విప్లవ గీతమైంది. అలాంటి ప్రజాకవి గరిమెళ్ళ సత్యనారాయణ. తెలుగునాట జాతీయ కవిత్వానికి ఒరవడి పెట్టిన కవి ప్రముఖుడు గరిమెళ్ళ. సబర్మతీ ఆశ్రమంలో, గాంధీజీ ఈ పాటకు అనువాదము చేయించమని కోరినప్పుడు, ఇంగ్లీష్ లోకి అనువదించి టంగుటూరి ప్రకాశం పంతులు "స్వరాజ్యం" పత్రికలో ప్రచురించాడు. స్వాతంత్ర్యోద్యమ కవుల్లో గరిమెళ్ళ సత్యనారాయణది విశిష్ట, అగ్ర స్థానం. దేశభక్తి కవితలు వ్రాసి జైలుశిక్ష అనుభవించిన వారిలో ప్రథముడు గరిమెళ్ళ. అయన గేయాలు జాతీయ వీరరసంతో తొణికిస లాడుతూ పాఠక జనాన్ని ఉద్రూత లూగించాయి. 29 ఏళ్ళకే గేయాలు, రచనలు చేశాడు. స్వాతంత్ర్య పోరాటకాలంలో గరిమెళ్ళ గేయాలు బ్రిటిష్ సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా ప్రజా హృదయంలోకి శరవేగంగా చొచ్చుకు పోయాయి. స్వరాజ్య గీతాలు, గేయాలు, వ్యాసాలు పదునైన ఛలోక్తులకు ఆయనకు ఆయనే సాటి. గంజాం కలెక్టర్ కార్యాలయంలో గుమస్తా నుండి, విజయనగరం ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడుగా, ప్రియాగ్రహారంలో గ్రంథాలయ కార్యదర్శిగా, ఫ్రీలాన్స్ జర్నలిస్టుగా, ఆచార్య రంగా, వాహిని పత్రికలో సహాయ సంపాదకునిగా, ఆనంద వాణికి సంపాదకునిగా ఏ విధులు నిర్వర్తించినా, నిజాయితీకి నిర్భీతికి నీతికి ప్రతీకగా నిలిచాడు. అయన రాసిన "మా కొద్దీ తెల్ల దొరతనం" .... " అలాగే "దండాలు దండాలు భారత మాత" అనే గీతం కూడా ప్రజలను ఎంతగానో జాగృతం చేసి స్వాతంత్ర్య ఉద్యమంలోకి ఉరికే తెగువను కలగ జేసింది. నిజాయితీకి, నిర్భీతికి గరిమెళ్ళ మారుపేరుగా నిలిచాడు. మాకొద్దీ తెల్ల దొరతనం పాట ఆనాడు ప్రతి తెలుగు వాడి నోటా మారు మోగేది. ఆయనంత ప్రసిద్ధినొందిన జాతీయకవి ఆ రోజుల్లో మరొకరులేరు. గరిమెళ్ళ సత్యనారాయణ శ్రీకాకుళం జిల్లా నరసన్నపేట తాలుక గోనెపాడు గ్రామంలో 1893 జూలై 14న జన్మించాడు. తల్లి సూరమ్మ, తండ్రి వేంకట నరసింహం. గరిమెళ్ళ ప్రాథమిక విద్య స్వగ్రామమైన ప్రియాగ్రహారంలో సాగింది. విజయ నగరం, మచిలీ పట్నం, రాజమహేంద్ర వరం మొదలైనచోట్ల ఉన్నత చదువులు చదివాడు. బి.ఏ. చేశాక గంజాం కలెక్టర్ కార్యాలయంలో గుమస్తాగా కొంతకాలం పని చేశాడు. ఆ తరువాత విజయ నగరం ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిగా కొంతకాలం పనిచేశాడు. అయన స్వేచ్ఛాప్రియత్వం వల్ల ఎక్కువకాలం ఏ ఉద్యోగమూ చెయ్యలేక పోయాడు. 1920 డిసెంబర్?లో కలకత్తాలో జరిగిన కాంగ్రెసు మహాసభలో సహాయ నిరాకరణ తీర్మానం అమోదించ బడింది. ఆ వీరావేశంతో ఉద్యమంలోకి దూకిన గరిమెళ్ళ "మా కొద్దీ తెల్లదొరతనం" పాటను రాశాడు. పాట సత్యాగ్రహులకు గొప్ప తెగువను, ఉత్తేజాన్ని కలిగించింది. ఆనాటి రోజుల్లో రాజమండ్రిలో ఈ పాట నకలు కాపీలు ఒక్కొక్కటి బేడా ( 12 పైసలు) చొప్పున అమ్ముడు పోయేవట. ఆనోటా– ఈనోటా ఈ పాట గురించి ఆనాటి బ్రిటీషు కలెక్టరు బ్రేకన్ చెవినపడి ఆయన గరిమెళ్ళను పిలిపించి పాటను పూర్తిగా పాడమన్నాడట. గరిమెళ్ళ కేవలం రచయితే కాదు, గొప్ప గాయకుడు కూడా అయినందున తన కంచు కంఠంతో ఖంగున పాటలు కూడా పాడగా, గరెమెళ్ళ పాట విన్న బ్రిటీషు కలెక్టరు తెలుగుభాష తనకు రాకపోయి నప్పటికీ, ఈ పాటలో ఎంతటి మహత్తర శక్తి ఉందో, సామాన్య ప్రజల్ని సైతం ఎలా చైతన్య పరచ గలదో నేను ఊగించగల నన్నాడట. ఆ పాటను వ్రాసినందుకు గరిమెళ్ళకు ఒక సంవత్సరం కఠిన కారాగార శిక్ష విధించారు. ఆ రోజుల్లో కాంగ్రెసు స్వచ్ఛంద సేవకులు ఖద్దరు దుస్తులు ధరించి, గాంధీటోపి పెట్టుకుని, బారులు తీరి ముువ్వన్నెల జెండా ఎగర వేసుకుంటూ...మాకొద్దీ తెల్లదొరతనం– దేవ మాకొద్దీ తెల్లదొరతనం అంటూఆకాశం దద్దరిల్లేలా పాడుతూ వీధుల్లో కవాతు చేసేవారట. శిక్షపూర్తి చేసుకుని జైలు నుంచి విడుదల అయిన గరిమెళ్ళ మళ్ళీ ప్రజల మధ్య గొంతెత్తి పాడసాగాడు. ప్రజల్ని ఎంతగానో ఆకట్టుకో సాగాడు. ఇది చూసి ప్రభుత్వాధికారులు భయపడ్డారు. గరిమెళ్ళ బయట వుండటం ప్రభుత్వాధికారులు భయపడ్డారు. గరిమెళ్ళ బయట వుండటం ప్రభుత్వానికి మంచిది కాదని భావించి ఆయనను అరెస్టు చేశారు. కాకినాడ మేజిస్ట్రేట్ ముందు హాజరు పరచారు. మేజిస్ట్రేట్ రెండు సంవత్సరములు కఠిన కారాగార శిక్ష విధించాడు.

గరిమెళ్ళ జైలులో వుండగా 1923 జనవరిలో ఆయన తండ్రి చనిపోయాడు. క్షమాపణ చెబితే విడుదల చేస్తామని చెప్పారట. కాని గరిమెళ్ళ క్షమాపణ చెప్పకుండా జైలులోనే ఉన్నాడు. అంతటి దేశభక్తుడు ఆయన. జైలు నుంచి విడుదల కాగానే ప్రజలు ఆయనకు ఎన్నోచోట్ల సన్మానాలు చేశారు. ఆయన జీవితంలో మధుర ఘట్టం ఇదొక్కటే. అప్పులు పెరగడంతో ఉన్న ఆస్తి అమ్మేసి అప్పులు తీర్చాడు. ఉద్యోగం వదిలేశాక కొంతకాలం ప్రియాగ్రహారంలో గ్రంథాలయ కార్యదర్శిగా పనిచేశాడు. శ్రీ శారదా గ్రంథమాల స్థాపించి పద్దెనిమిది పుస్తకాలు అచ్చువేశాడు. అవి అమ్ముడు పోలేదు. ఆయన ఎక్కువగా రాజమండ్రి, విజయవాడ, మద్రాసులకు తిరుగుతూ వుండడంతో, పట్టించు కోక పోవడం వల్ల వాటిని చెదలు తినేశాయి. వాటి వల్ల కూడా కొంత నష్టం వచ్చింది. 1921లో గరిమెళ్ళ ' స్వరాజ్య గీతములు ' పుస్తకం వెలువడింది. 1923లో హరిజనుల పాటలు, 1926లో ఖండకావ్యములు, భక్తిగీతాలు, బాలగీతాలు మొదలైన రచనలు వెలువడ్డాయి. గరిమెళ్ళ చాలాసార్లు జైలు శిక్ష అనుభవించాడు. జైలులో వుండగా తమిళ, కన్నడ భాషలు నేర్చుకున్నాడు. తమిళ, కన్నడ గ్రంథాలను తెలుగులోకి అనువ దించాడు.

# లగచర్ల రైతులను వెంటనే విడుదల చేయాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం

**– అందజేసిన పీర్జాదిగూడ బీఆర్ఎస్ నాయకులు, మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి...**





మేడిపల్లి డిసెంబర్17(వుదయం ప్రతినిధి): అరాచక, దుర్మార్గ, ప్రభుత్వాన్ని రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శ్రేణులు నలుపు రంగు కండువాలు ధరించి నిరసన వ్యక్తం చేస్తూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు.

ఈ సందర్భంగా జక్క. వెంకట్ రెడ్డి మాట్లాడుతూ..... చెయ్యని తప్పునకు,కేవలం తమ భూమి తమకే ఉండాలని కోరుకున్నందుకు,తమ భూమిని ప్రభుత్వం గుంజుకుంటుంటే ప్రతిఘటించిన పాపానికి కొడంగల్ నియోజకవర్గంలోని లగచర్ల గిరిజన, దళిత, బలహీన వర్గాల రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం జైల్లో పెట్టిందని దుయ్యబట్టారు. తమ భూములు ఇవ్వబోమంటే వారి పై అప్రజాస్వామికంగా కేసులు పెట్టి, వారిని థర్డ్ డిగ్రీ టార్చర్‌కు గురిచేశారని ఆవేదన వ్యక్తం చేశారు.వెంటనే రైతులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేసి రైతులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు....ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కొల్తూరి మహేష్, మధుసూదన్ రెడ్డి, దొంతిరి హరిశంకర్ రెడ్డి, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శిఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి,ఏనుగు మనోరంజన్ రెడ్డి,జావీద్ ఖాన్,మహిళాఅధ్యక్షురాలు నిర్మల, యూత్ అధ్యక్షులు ప్రభుత్,మైనారిటీ అధ్యక్షులు జిలాని పాషా, ఆంజనేయులు, గడీల జగన్ రెడ్డి, యాసారం శ్రీనివాస్, బుల్లెట్ శంకర్, పింగళి జోగిరెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,రమేష్, బత్తుల కిరణ్, శ్రీరాములు, సరస్వతి, పల్లవి, ఇందిరా, లవణ్య, కళ్యాణి మరియు పార్టీ నాయకులు,కార్యకర్తలు,యూత్ సభ్యులు మరియు తదితరులు పాల్గొన్నారు....

# పెన్షనర్ల హక్కుల పరిరక్షణకు చర్యలు తీసుకుంటాం

**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**





నిర్మల్, డిసెంబర్ 17 (వుదయం ప్రతినిధి)పెన్షనర్ల హక్కుల పరిరక్షణకు చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు.మంగళవారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘ భవనంలో నిర్వహించిన జాతీయ పెన్షనర్ల దినోత్సవంలో ముఖ్యఅతిథిగా ఆమె పాల్గొన్నారు. ముందుగా కార్యక్రమానికి హాజరైన జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి రాధిక, డిటిఓ సరోజ లతో కలిసి కలెక్టర్ జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పెన్షనర్ల హక్కులు, సంక్షేమానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. నేటి జాతీయ పెన్షనర్ల దినోత్సవ కార్యక్రమానికి హాజరైన పెన్షనర్లందరికి పెన్షనర్స్ డే సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈరోజు మీరు అందించిన సేవలను గౌరవించుకోవడం, అనుభవాలను పంచుకోవడం కోసం ప్రత్యేకమైన రోజు అని తెలిపారు. మీరు చేసిన కృషి, నిబద్ధత, అంకితభావం ఫలితంగానే సమాజం ఈ స్థాయికి చేరుకుందని అన్నారు. జిల్లాకు ఎన్నో సంవత్సరాలుగా మీరు చేసిన సేవలు వెలకట్టలేనివన్నారు. సీనియర్ సిటిజన్ యాక్ట్ ద్వారా హక్కులు, రక్షణను పొందవచ్చు అని తెలిపారు. సంక్షేమ వసతి గృహాలను సందర్శించి విద్యార్థులకు మీ అనుభవాలను వివరిస్తూ వారిని ప్రయోజకులుగా తీర్చిదిద్దేలా మీ విలువైన సలహాలు, సూచనలు అందించాలని కోరారు. మీ హక్కుల రక్షణ, సమస్యల పరిష్కారానికి జిల్లా యంత్రాంగం ఎప్పుడు సిద్ధంగా ఉంటుందని ఈ సందర్భంగా కలెక్టర్ హామీ ఇచ్చారు.

డిఎల్ఎస్ఏ కార్యదర్శి మాట్లాడుతూ, నేడు దేశవ్యాప్తంగా జాతీయ పెన్షనర్ల దినోత్సవం జరుపుకుంటున్నామని తెలిపారు. ప్రతి రిటైర్డ్ ఉద్యోగి పెన్షన్ తీసుకోవడం రాజ్యాంగం కల్పించిన హక్కు అని పెన్షన్ ఆర్థిక భద్రతనే కాకుండా జీవితానికి గౌరవాన్ని కలిగించేదని అన్నారు. నేటి సమాజంలో వయోవృద్ధులకు ఎదురైతున్న సమస్యల పరిష్కారానికి జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ తరపున చర్యలు తీసుకుంటామని తెలిపారు. మీ విలువైన సలహాలు, జీవితానుభవాలతో నేటి తరానికి మార్గ నిర్దేశం చేయాలని కోరారు. అంతకుముందు పెన్షనర్ల సంఘం అధ్యక్షుడు ఎంసీ లింగన్న మాట్లాడుతూ, పెన్షనర్ల సంఘ భవనం కాంపౌండ్ వాల్ నిర్మాణానికి 5 లక్షలు జిల్లా కలెక్టర్ మంజూరు చేశారని తెలిపారు. సంఘం ఆధ్వర్యంలో పెన్షనర్ల సంక్షేమానికి పడుతున్న కార్యక్రమాలను వివరించారు. అనంతరం మున్సిపల్ కార్మికులను, విశ్రాంత ఉద్యోగులను కలెక్టర్, అధికారులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రత్న కళ్యాణి, ఎస్టిఓ రమేష్, ఎంఆర్ఓ రాజు, సంఘం ప్రతినిధులు, అధికారులు, సిబ్బంది, విశ్రాంత ఉద్యోగులు, తదితరులు, పాల్గొన్నారు.

# పంచాయతీ ఎన్నికల్లో వికలాంగులకు 5 శాతం రిజర్వేషన్ కల్పించాలి

**వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఇండియా నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్**



నాగర్ కర్నూల్ డిసెంబర్ 17(వుదయం ప్రతినిధి) పంచాయతీ ఎన్నికల్లో వికలాంగులకు జనాభా దామాషా ప్రకారం 5% రాజకీయ రిజర్వేషన్ వెంటనే కల్పించాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఇండియా నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు త్వరలో జరగబోయే గ్రామ పంచాయితీ, మున్సిపాలిటీ ఎన్నికల్లో వికలాంగులకు జనాభా దామాషా ప్రకారం రాజకీయ రిజర్వేషన్ కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చినందున ఇప్పుడు జరుగుతున్న అసెంబ్లీ సమావేశాలలోనే బిల్లు పెట్టాలని ఆయన కోరారు 78 ఏళ్ల నుంచి వికలాంగులు రాజాధికారానికి దూరమై దుర్భర జీవితాలు గడుపుతున్నారని త్వరలో జరగబోయే పంచాయతీ మున్సిపాలిటీ ఎన్నికల్లో రాజకీయ రిజర్వేషన్ కల్పించి వికలాంగుల జీవితాల్లో వెలుగులు నింపాలని ఆయన ఆకాంక్షించారు అలాగే కాంగ్రెస్ మేనిఫెస్టోలో 6000 రూపాయల పింఛను ఇస్తామని, బస్సుల్లో వికలాంగుల అందరికీ ఉచిత ప్రయాణం కల్పిస్తామని భరోసా ఇచ్చినందున వాటిని కూడా వెంటనే అమలు పరచాలని ఆయన డిమాండ్ చేశారు పెన్షన్ పెంపు విషయంలో కేంద్ర ప్రభుత్వం 80% ఉన్న వికలాంగులకు మాత్రమే 300 రూపాయలు ఇస్తుందని కానీ ఇప్పుడున్న పరిస్థితుల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయం చేసుకొని శాతంతో సంబంధం లేకుండా కేంద్ర ప్రభుత్వం వికలాంగుల అందరికీ 2000 రూపాయలు అదనంగా పెంచి ఇవ్వాలని అన్నారు వికలాంగుల సంక్షేమ శాఖను మహిళ శిశు సంక్షేమ శాఖ నుంచి వేరుచేసి స్వతంత్రంగా ఉంచాలని అన్నారు అప్పుడే మా బాధలను వికలాంగుల సంక్షేమ శాఖ అధికారులకు అర్థమైతాయని అన్నారు రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్లాగ్ ఉద్యోగాలను భర్తీ చేస్తామని శారీరక వికలాంగులకు ఉద్యోగాలలో రోస్టర్ పాయింట్ 56 నుంచి 10లోపు తగ్గిస్తామని రాష్ట్రంలోని వికలాంగుల అట్రాసిటీ చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో 29వ అంశంలో పేర్కొన్నారని వీటన్నిటిని వెంటనే అమలుపరిస్తే వికలాంగుల జీవితాలు బాగుపడతాయని అన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల కోసం సర్వే

నడికూడ, డిసెంబర్ 17 (వుదయం ప్రతినిధి) నడికూడ మండలంలోని కౌకొండ గ్రామములో ఇందిర మ్మ ఇండ్ల కోసం సర్వే కార్యక్రమం కొనసాగుతోంది. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి విద్యాసాగర్ మాట్లాడుతూ పేద ప్రజల సొంతింటి కల నెరవేర్చడం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకం గా నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వే రెండో రోజు కొనసాగుతుందని తెలిపారు.

కార్యక్రమంలో ఇందిర మ్మ కమిటీ సభ్యులు మేకల కుమారస్వామి, సదానం దం, చుక్క కుమార్, గ్రామస్తులు పాల్గొన్నారు



# ఘనంగా ప్రారంభమైన జిల్లా సీఎం కప్ - 2024,

**జాతీయస్థాయిలో జిల్లా ఖ్యాతిని ఇనుమడింప చేయాలి, జిల్లా ఎస్పీ,**

**నాగర్ కర్నూల్, ఊరుకొండ జట్ల మధ్య టాస్ వేసి ఖో ఖో క్రీడా, పోటీలను ప్రారంభించిన జిల్లా కలెక్టర్,**

**నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,**











నాగర్ కర్నూల్ డిసెంబర్ 17(వుదయం ప్రతినిధి)రాష్ట్రంలో ప్రతిభ ఉన్న క్రీడాకారులను వెలికి తీసి జాతీయ అంతర్జాతీయ పోటీలకు సిద్ధం చేయడం కోసం సీఎం కప్ క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.మంగళవారం నాగర్ కర్నూల్ పట్టణంలో జిల్లా పరిషత్ బాలుర హైస్కూల్ గ్రౌండ్ నందు నిర్వహిస్తున్న జిల్లా స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలను జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్, తో కలిసి, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, ప్రారంభించారు.. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి జెండాను ఎగరవేశారు. జిల్లాలోని వివిధ మండలాల నుండి వచ్చిన, ఎన్ సి సి విద్యార్థుల, క్రీడాకారుల నుండి గౌరవ వందనం స్వీకరించారు . ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, మాట్లాడుతూ... జిల్లా స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలను ఈ నెల17 వ తేదీ నుండి 20తేదీ వరకు నాగర్ కర్నూల్ జిల్లాలో నిర్వహిస్తున్నామని తెలిపారు. గ్రామస్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు ప్రతిభ ఉన్న క్రీడాకారులను గుర్తించి, జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడలలో రాణించే విధంగా శిక్షణ ఇవ్వడమే సీఎం కప్ క్రీడా పోటీల ముఖ్య ఉద్దేశ్యం అని అన్నారు. జిల్లా స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలకు 20 మండలాలు ,4 మునిసిపాలిటీల నుండి క్రీడా కారులు పాల్గొనడం జరిగిందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నైపుణ్యం ఉన్న క్రీడాకారులు ఎంతో మంది ఉన్నారని వారికి అవకాశాలు లేక వారి ప్రతిభ ప్రపంచానికి తెలియకుండా పోయిందన్నారు. గ్రామీణ ప్రాంత క్రీడాకారులలో ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసి వారిని జాతీయ అంతర్జాతీయ క్రీడాకారులు రూపొందించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సీఎం కప్ క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి, శరీర దృఢత్వానికి, క్రమశిక్షణకు, తోడ్పడుతాయన్నారు. క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు చదువులో కూడా ప్రతిభ కనబరుస్తారన్నారు. ప్రతి ఒక్కరూ చదువుతోపాటు వారికి ఇష్టమైన ఏదో ఒక క్రీడలు రాణించాలని కలెక్టర్ సూచించారు., క్రీడాకారులు గెలుపు ఓటములను సమంగా స్వీకరించాలన్నారు. గెలుపుతో పొంగిపోవద్దని ఓటమితో కృంగిపోవద్దని గెలుపు కోసం ప్రయత్నించాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. జాతీయస్థాయి క్రీడలలో పాల్గొని జిల్లాకు ఎక్కువ పథకాలు తేవడమే ముఖ్యఉద్దేశమని అన్నారు . క్రీడాకారులకు జిల్లా నుండి అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు. నాగర్ కర్నూల్ ఊరుకొండ జట్ల మధ్య టాస్ వేసి ఖో ఖో పోటీలను ప్రారంభించిన జిల్లా కలెక్టర్,జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్, మాట్లాడుతూ %ా%.. గ్రామీణ మండల స్థాయిలో విజయం సాధించి జిల్లా స్థాయిలో పాల్గొంటున్న క్రీడాకారులు జాతీయ అంతర్జాతీయ స్థాయిల్లో జిల్లా ఖ్యాతిని పెంపొందించాలని అధిక మొత్తంలో జిల్లాకు పథకాలు సాధించి పెట్టాలని తెలియజేశారు. ఈ టోర్నమెంట్ ముఖ్య ఉద్దేశం గ్రామీణ యువతలోని ప్రతిభను వెలికితీయడం. ప్రతిభావంతులను రాష్ట్ర, జాతీయ స్థాయికి తీసుకెళ్లడం ద్వారా దేశానికి పతకాలు సాధించడమే ప్రభుత్వ లక్ష్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ మున్సిపల్ చైర్ పర్సన్ కల్పన భాస్కర్, డి వై ఎస్ ఓ సీతారాం నాయక్, డిఎస్పి శ్రీనివాసులు, వివిధ క్రీడా అసోసియేషన్ నాయకులు, పీఈటీలు, అధిక సంఖ్యలో క్రీడాకారులు పాల్గొన్నారు.

# ఫార్మా కంపెనీ కోసం గిరిజన రైతులను అక్రమంగా అరెస్ట్ చేసి వారిని ఇబ్బందులు పెట్టి సంకెళ్లు వేసి జైలుకు పంపండం అన్యాయం

**వనపర్తి జిల్లా గోపాలపేట మండలం బుద్దారం గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి బీఆర్ఎస్ నాయకులు వినతిపత్రం.**

**–ప్రభుత్వం వెంటనే రైతులను విడుదల చేయాలి**

**–బుద్దారంలో అంబేద్కర్ కు వినతిపత్రం ఇచ్చిన బీఆర్ఎస్ నేతలు**



వనపర్తి డిసెంబర్ 17(వుదయం ప్రతినిధి):రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలలో భాగంగా ఈ రోజు వనపర్తి జిల్లా గోపాలపేట మండలం బుద్దారం గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి బీఆర్ఎస్ నాయకులు వినతిపత్రం. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వికారాబాద్ జిల్లా లగచర్ల గ్రామంలో ప్రభుత్వం ఫార్మా కంపెనీ కోసం గిరిజన రైతులను అక్రమంగా అరెస్ట్ చేసి వారిని ఇబ్బందులు పెట్టి సంకెళ్లు వేసి జైలుకు పంపండం అన్యాయం అన్నారు... ప్రభుత్వం రైతుల పట్ల ఒక నియంతలా వ్యవహరిస్తుందని, రైతులకు సంవత్సరం ఐనా ఇంకా రైతు బంధు వేయకుండా రైతులకు వ్యతిరేకంగా ప్రవర్తిస్తుందన్నారు.లగచర్ల రైతులను విడుదల చేసే వరకు పోరాడుతూనే ఉంటామని అన్నారు.. అనంతరం ప్లకార్డులతో నిరసనలు తెలిపారు.. కార్యక్రమంలో శ్రావణ్ కుమార్, హర్యా నాయక్, బిళ్ళకంటి రాజు, వెంకటయ్య,కృష్ణారావు,శివ కుమార్, లచ్చు గౌడ్,%ఎం% గౌస్,గోపాల్,తోళ్ల రవి,ఓంకార్,లక్ష్మయ్య,తిరుపతయ్య,మల్లెల రాజు,కృష్ణయ్య,చిన్నాయ్య,బుడ్డయ్య,చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు

# పదిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

**–జిల్లా విద్యాశాఖ అధికారి ఏ.రవీందర్ రెడ్డి**





కొత్తగూడ డిసెంబర్ 17(వుదయం ప్రతినిధి ): పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించాలని జిల్లా విద్యాశాఖ అధికారి అంద్రు రవీందర్ రెడ్డి సూచించారు. మంగళవారం మండలంలోని పోగుళ్లపెల్లి జడ్పిహెచ్ఎస్. పాఠశాలను అకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి అంద్రు రవీందర్ రెడ్డి మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లాను రాష్ట్రంలో పదో తరగతి పరీక్షలలో ప్రథమ స్థానంలో నిల్పాలని దానికి మనమందరం కలిసికట్టుగా పనిచేయాలని తెలిపారు.పదవ తరగతి విద్యార్థులు నాలుగు సూత్రాలను పాటించాలని విద్యార్థులు ప్రతి రోజు పాఠశాలకు హాజరుకావాలని, పాఠ్యాంశాల వారీగా స్లిప్ టెస్టులు రాయాలని,గ్రూపులుగా విభజించుకుని గ్రూప్ డిస్కర్షన్ ద్వారా కఠిన ప్రశ్నలకు సమాధానాలు కనుక్కోవాలని, ఎక్కువగా రాయడం ప్రాక్టీస్ చేయడం ద్వారా మంచి ఫలితాలను సాధించవచ్చు అని తెలియజేశారు. అలాగే ప్రతిభ ఎవరి సొంతం కాదని ధనికులైన, బీదలైన సమానమైన ఐక్యూ ఉంటుందని తెలియజేశారు. విద్యార్థులుగా క్రమశిక్షణతో మెలుగుతూ ఉన్నతమైన శిఖరాలకు వెళ్లాలని ఈ పాఠశాల నుండే గొప్ప గొప్ప వ్యక్తులు తయారయ్యారని వారిని ఆదర్శంగా తీసుకొని ఈ సంవత్సరం పదవ తరగతి విద్యార్థులు 10/10 గ్రేడు తో మంచి ఫలితాలను 9.8 కు తగ్గకుండా సాధించాలని కోరారు. స్టడీ మెటీరియల్ అందించినందుకు మరియు పదవ తరగతి విద్యార్థులు 28 కి 28మంది100% హాజరు కావడంతో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ విష్ణువర్ధన్ రావుని, ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏ.మ్.ఓ ఆజాద్ ఎంఈఓ గుమ్మడి. లక్ష్మీనారాయణ ఉపాధ్యాయులు ఎన్ .భాస్కర్, సుమన్ ,డి సుధాకర్ ,ఎం .రాజ్ కుమార్, ఎండి పాషామియా ,వి నర్సయ్య ,ఓ సాంబయ్య, ఎం రాంబాబు, ఏ వసంత, జె .జుమ్మేలాల్ ,ఎం సూరయ్య, సిహెచ్ బేబి ,బి శ్రీలత ,ఎం మాధవి, మీ మదన్మోహన్ , టీ బిక్షపతి మరియు పిఎస్ హెచ్ఎం ఈ చంద్రయ్య ఎల్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# లగచర్ల రైతులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అరాచకాలు సరికావు



కొత్తగూడ డిసెంబర్ 17(వుదయం ప్రతినిధి ): లగచర్ల రైతులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాశవీకంగా వ్యవహారిస్తున్నారని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కొమ్మనబోయిన వేణు యాదవ్ ఆరోపించారు. మంగళవారం మండల కేంద్రం లో బిఆర్ఎస్ మండల కార్యవర్గం ఆధ్వర్యంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా వేణు యాదవ్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం పై ప్రమాణం చేసి అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అడుగడుగునా రాజ్యాంగానికి కాలరాస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అదాని, తన అల్లుడి కోసం ఫార్మాసిటి అని ఇండస్ట్రియల్ అంటూ రోజుకో మాట మార్చుతూ గిరిజనుల భూములను భయభ్రాంతులకు గురి చేసి లాక్కునే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. భూములు వదులుకోమని మొత్తుకున్న రైతులను జైల్లో పెట్టారని తెలిపారు. రైతు రాజ్యం అని చెప్పుకునే ప్రభుత్వం రైతులకు బేడీలు వేసిందని ఏద్దేవా చేశారు. థర్డ్ డిగ్రీ ప్రయోగించిన రేవంత్ ప్రభుత్వానికి లగచర్ల గిరిజన రైతుల ఉసురు తాకుతూందని విమర్శించారు. ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు వేణు యాదవ్. అధికార ప్రతినిధి నెహ్రూ నాయక్ .రైతు బందు సమితి కన్వీనర్ భూక్య సంతోష్. మాజీ వైస్ ఎంపీపీ పూల యాదగిరి. మాజీ ఎంపీటీసీ మోకాళ్ళ వెంకటేష్. మాజీ సర్పంచ్ బానోత్ కిషన్. సీనియర్ నాయకులు చింత అనిల్. మాలోత్ రావొజీ నాయక్. జిమ్మిడి శ్రీను. బానోత్ అశోక్. బాలకొమూరు. పెండ్లి సాయిలు తదితరులు పాలుగోన్నారు.

# మొక్కజొన్న పంటను పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ



రాయపర్తి డిసెంబర్ 17 (వుదయం ప్రతినిధి):మండలం లోని కొండాపురం గ్రామంలో మొక్కజొన్న పంటను జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యంగా రైతులు జీరో టిలేజ్ పద్ధతిలో మొక్కజొన్న సాగు చేయడం జరిగింది. ఈ పద్ధతిలో పెట్టుబడి తగ్గుతుంది, దిగుబడిపెరుగుతుంది, దీంతోపాటు ఆదాయం కూడా పెరుగుతుంది.ఈ పద్ధతిలో దూకి చేయకుండా వరి కోసిన పొలంలో నే నేరుగా మొక్కజొన్న విత్తనం ట్రిల్లర్ తో గాని డిగ్గర్ తో గాని విత్తనాన్ని వితుక్కోవచ్చు. ఈ పద్ధతిలో సులభంగావితుక్కోవచ్చు.దున్నడం లేకుండామరియు దమ్ము చేయకుండా డైరెక్ట్ గా మొక్కజొన్న విత్తనాన్ని వితుక్కోవచ్చు. ఈ పద్ధతిలో తక్కువ ఖర్చు తోటి ఎక్కువ ఆదాయం పొందవచ్చు.అలాగే మొక్కజొన్న పంటలో ప్రస్తుతం సస్య రక్షణ పద్ధతుల గురించి తెలియజేయడం జరిగింది.. ఇందులో భాగంగా ముఖ్యంగా మొక్కజొన్నలు లో కత్తెర పురుగు నివారణకు రైతులకు సూచించడం జరిగింది. వంట తొలిదశలోరసాయనికపు రుగుమందులువాడకుండామిత్రపురుగులను రక్షిస్తే అవి కత్తెర పురుగు పిల్లపురుగులను ఆహారంగా తిని పంటను కాపాడుతాయి. ఇసుక 9 పాళ్ల, ఒక పాలు సున్నం కలిపిన మిశ్రమాన్ని సుడుల్లో వేస్తే పురుగు చర్మంచినిగిమరణిస్తాయి.రసాయనికపురుగుమందులైన%ఖ%)క్లోరోపైర్నిన్ 20%%జుజ% 500 మి. లీ. %ఎ%) ఇమామెక్టిన్ బెంజోయెట్ 5%%ూ+% 80గ్రా. %ఎ%) స్పైనోసాడ్ 45%%ూజ% 60ఎం.ఎల్.%ఎ%) లాండా స్లైలోత్రిన్ 20%%జుజ% 200మి.లీ.ఒక ఎకరాకు సరిపడే నీటిలో కలిపి స్ప్రే చేసుకోవాలని రైతులకు జిల్లా అధికారి అనురాధ సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి గుమ్మడి వీరభద్రం, ఏఈఓ రాజేష్ రెడ్డి, ఉడుత సాయి, మనస్విని, గ్రామ రైతులు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతం



కాగజ్ నగర్,డిసెంబర్17,(వుదయం ప్రతినిధి): కాగజ్ నగర్ పట్టణంలో ప్రజా బంధు ఫౌండేషన్ ఆధ్వర్యంలో కాగజ్ నగర్ పట్టణంలోని ప్రజాలైఫ్ కేర్ ఆసుపత్రిలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని మంగళవారం రోజున నిర్వహించడం జరిగిందని తెలిపారు.ఈ ఉచిత కంటి వైద్య శిబిరానికి వచ్చిన 28 మందిని పరీక్షించగా అందులో 21 మందికి ఆపరేషన్ అవసరమని వారికి విడతల వారిగా ఆపరేషన్ నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు.అలాగే ప్రతి మంగళవారం కంటి పరీక్షలు నిర్వహించబడునని, కంటి శుక్లాలు ఉన్నవారు, కంటి చూపు మందగించిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని ఫౌండేషన్ అధ్యక్షులు డా.పాల్వాయి హరీష్ బాబు తెలిపారు.

# పద్మశాలి సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం

### సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధిగా కందగట్ల నరహరి



సంగెం డిసెంబర్17(వుదయం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం సికింద్రాబాద్ లోని హరిహర భవన్ లో అట్టహాసంగా జరిగింది.

ఈ సందర్భంగా రాష్ట్ర అధికార ప్రతినిధిగా సంగెం మండల కేంద్రానికి చెందిన కందగట్ల నరహరి తో పాటు కార్యవర్గంచే తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షులు వాకటి రాజకుమార్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నామల అశోక్ మెజిస్ట్రేట్ హాజరై మాట్లాడుతూ అత్యంత ఉండి అభివృద్ధి చెందాలని సూచించారు. నూతనంగా ఎన్నికైన సంఘం సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నూతనంగా ఎన్నుకోబడిన రాష్ట్ర అధికార ప్రతినిధి కందగట్ల నరహరి మాట్లాడుతూ తనను రాష్ట్ర అధికార ప్రతినిధిగా ఎన్నుకున్న రాష్ట్ర అధ్యక్షులకు, కులస్తులకు, కార్యవర్గ సభ్యులు తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయనని, పద్మశాలీల ఐక్యతకు, సంక్షేమాని కోసం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఈగ మల్లేశం, మాజీ అఖిల భారత పద్మశాలి అధ్యక్షులు బాల్నే శరత్ బాబు, వరంగల్ జిల్లా అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం కార్యవర్గ సభ్యులు, కొంతం వేణుగోపాల్, అనుమాన్ల జనార్ధన్, రాష్ట్ర పద్మశాలి సంఘం కార్యదర్శులు బిట్ల రామకృష్ణ బూర ప్రకాష్, పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనను విజయవంతం చేయాలి

### .జిల్లా విద్యాధికారి అశోక్.



కోదాడ టౌన్ డిసెంబర్ 17(వుదయం) కోదాడ పట్టణంలోని సీసీ రెడ్డి పాఠశాలలో 19,20 తేదీలలో జరిగే సూర్యాపేట జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన(సైన్స్ ఫెయిర్) ను విజయవంతం చేయాలని జిల్లా విద్యాధికారి అశోక్ తెలిపారు. మంగళవారం పట్టణంలో ని సిసి రెడ్డి పాఠశాల ఆడిటోరియంలో ఎంఈఓ లు, జిహెచ్ఎంలు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘ నాయకులతో ఏర్పాటుచేసిన సన్నాహక సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కార్యక్రమం విజయవంతం అయ్యేందుకు 23 కమిటీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సైన్స్ ఫెయిర్ విజయవంతానికి కృషి చేయాలి అన్నారు. ఈ సమావేశంలో జిల్లా సైన్స్ అధికారి లాం దేవరాజ్,కోదాడ మండల విద్యాధికారి సలీం షరీఫ్,సూర్యాపేట మండల విద్యాధికారి ఎస్ శ్రీనివాసరావు,వివిధ కమిటీల కన్వీనర్లు, కో కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

# రిటైర్డ్ ఉద్యోగుల సేవలు ప్రశంసనీయం



జన్నారం,డిసెంబర్ 17(వుదయం విలేకరి) రిటైర్డ్ ఉద్యోగుల సేవలు ప్రశంసనీయమని జన్నారం మండల తాసిల్దార్ రాజ మనోహర్ రెడ్డి,ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ మహేష్ అన్నారు.జన్నారం రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక రిటైర్డ్ ఉద్యోగుల సంఘం భవనంలో పెన్షనర్స్ డే ను నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రిటైర్డ్ ఉద్యోగులు వారికి వచ్చే నగదును బ్యాంకులలో డిపాజిట్ చేసుకుంటే మేలు జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంఘ అధ్యక్షులు డి.కృష్ణ,ఉపాధ్యక్షులు సత్యనారాయణ,మల్లయ్య,కనకయ్య,మండల అధ్యక్షులు అడ్డగూరి భూమన్న,సెక్రటరీ కస్తూరి నాగేశ్వర్,ఉపాధ్యక్షులు దేవయ్య,అసోసియేట్ ప్రెసిడెంట్ భాస్కర్ గౌడ్,ట్రెజరర్ బుచ్చన్న,మురళి,తారాచంద్,పి.రాజయ్య, సత్యనారాయణ,నాయిని లచ్చన్న,దుర్గా ప్రసాద్, గంగామణి,రిటైర్డ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## మెడిసిటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



యాదాద్రి భువనగిరి/ తుర్కపల్లి : డిసెంబర్ 17 (వుదయం ప్రతినిధి) : తుర్కపల్లి గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద మెడిసిటీ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు . ఇందులో భాగంగా బీపీ, షుగర్ పరీక్షలతో పాటు ఊపిరితిత్తుల సమస్యలు, జ్వరం, దగ్గు, కఫం ,జలుబు ,పిల్లికూతలు ,దమ్ము, ఆయాసం ,అలర్జీ ,అస్తమ ,కరోనా, పోస్ట్ కరోనా, నిమోనియా, గురక సమస్య, క్షయ వ్యాధి సమస్యల వంటి వ్యాధులకు పరీక్షలు నిర్వహించి అనంతరం ఉచిత మందులను పంపిణీ చేశారు. సుమారుగా 150 మందికి పలు రకాల పరీక్షలు నిర్వహించి. ఆపరేషన్ అవసరమైన 40 మందిని మెడిసిటీ ఆసుపత్రికి రిఫర్ చేసినట్లు వైద్యులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, డాక్టర్లు సృజన, దినేష్ రాజశేఖర్ ,కీర్తన, హరీష్, రేష్మి మార్కెటింగ్ ఇన్చార్జిలు సుధాకర్ ,సంజయ్, చేరాలు, సునీల్ ,మానస తదితరులు పాల్గొన్నారు

# యాసంగి పంటలపై దృష్టి సారించాలి



జన్నారం,డిసెంబర్ 17(వుదయం విలేకరి) పట్టణంలోని మార్కెట్ కమిటీ ఆవరణలో ఏర్పాటు చేసిన డిఆర్డిఏ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వ్యవసాయ శాఖ ఏడిఏ బి.ప్రసాద్ పరిశీలించారు. మంగళవారం ఆయన జన్నారం పట్టణంలోని రైతు వేదికలో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.యాసంగి పంటలు వాటి సస్యరక్షణ చర్యల గురించి వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ ఎస్.మాలతి వివరించారు.కార్యక్రమంలో ఏవో సంగీత,ఏఈఓలు త్రిసంధ్య,అక్రమ్,దివ్య,

## ఉచిత కంటి శిబిరానికి స్పందన



కాగజ్ నగర్,డిసెంబర్17,(వుదయం ప్రతినిధి) :కొమురం భీం జిల్లా కాగజ్ నగర్ పట్టణంలో ని కిమ్స్ మల్టిస్పెషలిటీ ఆసుపత్రిలో శ్రీ కొత్తపల్లి వెంకట లక్ష్మీ – చంద్రయ్య మెమోరియల్ సర్విస్ సొసైటీ వ్యవస్థాపకులు బిజెపి కొమురం భీం జిల్లా అధ్యక్షులు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ డాక్టర్ కొత్తపల్లి అనిత ఆధ్వర్యంలో మంగళవారం రోజున నిర్వహించిన ఉచిత కంటి పరీక్షలకు 29 మంది హాజరు కాగా వారిలో 8 మందికి శస్త్రచికిత్స అవసరమని అన్నారు.ఈ సందర్భంగా కంటి పరీక్షలకు వచ్చిన వృద్దులను అధైర్య పడవద్దని లయన్స్ క్లబ్ ఆఫ్ బెల్లంపల్లి వారి సహకారంతో ఉచితంగా ఆపరేషన్ లు చేపిస్తామని ఈ ఉచిత కంటి శిబిరం ప్రతి మంగళవారం నిర్వహిస్తామని ఈ అవకాశాన్ని ప్రజాలందురు సద్వినియోగ పర్చుకోగలరని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆప్తమలజిస్ట్ శ్రీనాథ్, ఐ క్యాంప్ ఇన్చార్జి గోపి పాల్గొన్నారు..

## అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాలు అందజేత

ములుగు, డిసెంబర్17(వుదయం ప్రతినిధి): మహబూబాబాద్ పట్టణంలో మంగళవారం బీఆర్ఎస్ నాయకులు అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన చేపట్టారు. లగచర్ల రైతులకు బేడీలు వేసి లాక్కెళ్ళిన ప్రభుత్వ చర్యలను నిరసిస్తూ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాలను అందజేశారు. బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు పెద్దపీట వేస్తామని చెప్పి రైతులను మోసం చేస్తూ జైలు పాలు చేస్తుందన్నారు. రైతులకు బేడీలు వేసి ఖైదీలను తీసుకువెళ్లినట్లు తీసుకెళ్లడం సిగ్గుచేటు అన్నారు.

# కె.ఎం.సి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో చేతిపంపు ఏర్పాటు



హనుమకొండ, డిసెంబర్ 17(వుదయం జిల్లా ప్రతినిధి) : కాకతీయ మెడికల్ కాలేజ్ ఆవరణంలో ఉన్న పి.ఎం.ఎస్ ఎస్.వై సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆవరణంలో బాలవికాస స్వచ్ఛంద సంస్థ నుండి హాస్పిటల్లో నీటి కొరత సమస్యతో హాస్పిటల్లోని రోగులు ఇబ్బంది పడుతున్నారని బాలవికాస సంస్థ దృష్టికి తీసుకువెళ్లగా బాలవికాస సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శౌరి రెడ్డిగారు వెంటనే స్పందించి బోర్ ను వేయించాలని ఆ సంస్థ ప్రతినిధులకు తెలియజేశారు. సంస్థ ప్రతినిధులు హాస్పిటల్ కి వచ్చి పరిశీలించి బోరును వేపించడం జరిగింది. ఈ బోరు కి బాల వికాస సంస్థ కు మార్సెల్ ఎటు లూస్ కెనడా దేశం వారి ఆర్థిక సహకారం, యఫ్.సీ.సీ ఫౌండేషన్ వారి సౌజన్యంతో సుమారు 80000/– రూపాయలతో బోర్ ను వేయించడం జరిగింది.ఈ బోర్ ను ఎం.జీ.యం సూపర్డెంట్ డాక్టర్ కిషోర్ కుమార్, డిప్యూటీ సూపర్డెంట్ డాక్టర్ అనిల్ బాలరాజ్, హాస్పిటల్ ఆర్ఎంవో లు డాక్టర్ దీపక్ రెడ్డి, డాక్టర్ రోషన్ బాల వికాస సంస్థ బోర్డు డైరెక్టర్ డాక్టర్ హరీష్, బాల వికాస సంస్థ ప్రోగ్రాం మేనేజర్ మధుసూదన్ రెడ్డి,లు ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాలవికాస స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి ప్రశాంత్ మరియు హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# లగచర్ల రైతులను వెంటనే విడుదల చేయాలి..

### బీఆర్ యస్ పార్టీ నేతలు అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం ..



రాయపర్తి డిసెంబర్ 17 (వుదయం ప్రతినిధి):బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి, వారిపైన థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైళ్లలో నిర్బంధించి, రైతన్నల చేతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ,అమానవీయ, అణిచివేత విధానాలకు నిరసనగా,రైతన్నలపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేసి, వారిని వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి మండల పార్టీ అధ్యక్షులు మునావత్ నర్సింహ నాయక్ వినతిపత్రాన్నిసమర్పించారు.అనంతర మండల అధ్యక్షులు నర్సింహ నాయక్ మాట్లాడుతూ రైతు వ్యతిరేకి కాంగ్రెస్,దేశానికి అన్నం పెట్టే రైతన్నలను అరెస్టు చేయడం సిగ్గుచేటు రైతులను నట్టేట ముంచుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతుబంధు బంద్ చేశారు. సగం మంది కూడా రుణమాఫీ చేయకుండానే రుణమాఫీ పూర్తయింది అన్నారు. వరి ధాన్యానికి బోనస్ బోగస్ అయింది.సాగు సాయానికి ఎగనామం పెట్టేశారు.ఫార్మాసిటీ అన్నారు.... రైతుల భూములు లాక్కునే ప్రయత్నం చేస్తున్నారు.మా భూములు ఇవ్వబోమన్న రైతులను అరెస్టు చేశారు.రైతులకు బేడీలు వేయడం అమానుషం 35 రోజులుగా రైతులను జైలులో ఉంచడం... కాంగ్రెస్ రాక్షస పాలనకు నిదర్శనంకాంగ్రెస్ ప్రభుత్వం పేదల భూములను గుంజుకోవాలని లాక్కోవాలని చూస్తోంది. కేసీఆర్ హయాంలో రైతు సంక్షేమానికి పెద్ద పీట వేయడం జరిగింది .బీఆర్ఎస్ హయాంలో వ్యవసాయ అధికారులను నియమించడం, ఎరువులుమందులు,అందుబాటులో ఉండే చూడడం... నకిలీ విత్తనాల నివారణ చర్యలు చేపట్టడం జరిగింది.రైతుకు సాగునీరు అందించేందుకు కాళేశ్వరం, పాలమూరు రంగారెడ్డి, అంటే అనేక ప్రాజెక్టులను కట్టి రైతులకు రెండు పంటలకు నీరు అందించడం జరిగింది.రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ని అందించడం జరిగింది. తెలంగాణ ఏర్పడే నాటికి అరవై లక్షల క్వింటర్ లు ఉన్న వరి ధాన్యం దిగుమతిని మూడు కోట్ల క్వింటాళ్లకు పెంచి అన్నపూర్ణగా మార్చడం జరిగింది.బీఆర్ఎస్ హయాంలో వ్యవసాయం పండుగ అయింది.నేడు కాంగ్రెస్ హయాంలో దండగవుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి, మాజీ ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, ప్యాక్స్ చైర్మన్ జక్కుల వెంకట్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల ఉపాధ్యక్షులు ఎండి నహీం, బిసి సెల్ మండల అధ్యక్షులు చెవ్వ కాశీనాథం, మాజీ సర్పంచ్ గారె నర్సయ్య, మండల యూత్ ప్రధాన కార్యదర్శి సంకినేని ఎల్ల స్వామి, మండల నాయకులు ఎలమంచి శ్రీనివాసరెడ్డి, చిన్నాల ఉప్పలయ్య, ఉబ్బని సీమాద్రి, ఎనగందుల యాదగిరి, బాల్ నాయక్, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల ఇంటింట సర్వే పూర్తి చేసి వివరాలను యాప్ లో నమోదు చేయాలి.

### జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే.



కాగజ్ నగర్ ,డిసెంబర్17,(వుదయం ప్రతినిధి) :ప్రభుత్వం నిరుపేదలకు గూడు కల్పించాలని ఉద్దేశంతో చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల ఇంటింట సర్వే కార్యక్రమంలో భాగంగా సర్వే ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి సేకరించిన వివరాలను స్పష్టంగా ఇందిరమ్మ ఇండ్ల యాప్ లో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. మంగళవారం జిల్లాలోని కాగజ్ నగర్ పట్టణంలో గల ఆదర్శనగర్ లో కొనసాగుతున్న సర్వే ప్రక్రియను కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా తో కలిసి పరిశీలించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల కొరకు గతంలో చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి వివరాలను ప్రభుత్వం అందించిన ఇందిరమ్మ ఇండ్ల యాప్ లో ఎలాంటి పొరపాట్లు లేకుండా స్పష్టంగా నమోదు చేయాలని తెలిపారు. సర్వే ప్రక్రియలో భాగంగా ప్రతి 500 ఇండ్లకు ఒక సర్వే అధికారిని నియమించడం జరిగిందని, నిర్ణీత గడువులోగా సర్వే ప్రక్రియను పూర్తి చేసి అర్హులైన లబ్ధిదారులను గుర్తించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాగజ్ నగర్ మున్సిపల్ కమిషనర్ అంజయ్య, గృహ నిర్మాణ శాఖ అధికారులు, సర్వే అధికారులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రెసిడెన్షియల్ స్కూలులో వైద్య ఆరోగ్య శిబిరం

వర్ధన్నపేట, డిసెంబర్17(వుదయం ప్రతినిధి): హనుమకొండ కలెక్టర్ మరియు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య ఆదేశాల మేరకు గవర్నమెంట్ మెటర్నటీ హాస్పటల్ పీపీ యూనిట్ వైద్యాధికారిని డాక్టర్ గీత ఆధ్వర్యంలో మంగళవారం లష్కర్ బజారులోని అర్బన్ రెసిడెన్షియల్ స్కూలులో విద్యార్థులకు ఆరోగ్య శిబిరం నిర్వహించారు. రెసిడెన్షియల్ స్కూల్లోని మొత్తం సుమారు 70 మంది విద్యార్థులకు వివిధ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులు ఇవ్వడం జరిగినది.

# ముఖ్యమంత్రి ఛాంపియన్ షిప్ ట్రోఫ్రి (సిఎం కప్) క్రీడల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

## –జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్



మహబూబాబాద్ జిల్లా, డిసెంబర్ 17(వుదయం ప్రతినిధి ):ముఖ్యమంత్రి ఛాంపియన్షిప్ ట్రోఫి (సిఎం కప్) క్రిడల నిర్వహణకు జిల్లాలో పకడ్బందీ ఏర్పాట్లు నిర్వహించాలన్నారు, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, మంగళవారం జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులోఅదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు)లెనిన్ వత్సల్ టోప్పో, (రెవెన్యూ) కే.వీర బ్రహ్మచారి, డిప్యూటీ సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ తిరుపతి రావులి, సంబంధిత అధికారులతో కలిసి సీఎం కప్ క్రీడల నిర్వహణపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 19 నుండి 21 వరకు మహబూబాబాద్ జిల్లా స్థాయి ముఖ్యమంత్రి ఛాంపియన్షిప్ ట్రోఫీ, సీఎం కప్ క్రీడాలు నిర్వహించడం జరుగుతుందని, అందుకోసం జిల్లాలో ఉన్న పాఠశాలలు, గ్రామస్థాయిలో యువతి, యువకులు రిజిస్టర్ చేసుకొని మండల స్థాయి నుండి క్రీడలు నిర్వహించడం జరుగుతుందని, ఇందులో ప్రతిభ కనబరిచిన వారు ఈనెల 19 నుండి 21 వరకు మహబూబాబాద్ పట్టణంలోని ఎన్టీఆర్ స్టేడియంలో క్రీడలు నిర్వహించడం జరుగుతుందని జిల్లాలోని యువ క్రీడాకారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని, అందుకు సంబంధించిన ఏర్పాట్లను పూర్తి చేయాలని, సూచించారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చే క్రీడాకారుల కోసం వసతి భోజనం, రవాణా తదితర సౌకర్యాలను కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు,క్రీడలు జరుగు ప్రదేశంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ట్రాఫిక్ ,రక్షణ చర్యలు తీసుకోవాల్సిందిగా పోలీస్ అధికారులను ఆదేశించారు,అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో కలిసి పనిచేసే సీఎం కప్ క్రీడా పోటీలను విజయవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో మహబూబాబాద్ ఆర్డిఓ కృష్ణవేణి, జిల్లా క్రీడల అధికారి నీ జ్యోతి, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ నరసింహస్వామి, జడ్పీ సీఈవో పురుషోత్తం, జిల్లా వైద్యాధికారి డాక్టర్ మురళీధర్, మున్సిపల్ కమిషనర్ రవీందర్, డిఈ ఉపేందర్, మహబూబాబాద్ తహసీల్దార్ భగవాన్ రెడ్డి, సంబంధిత శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# జోరుగా సాగుతున్న ఇసుక దందా మైనింగ్ ఏడిని సస్పెండ్ చేయాలి.?



జయశంకర్ భూపాలపల్లి డిసెంబర్ 17(వుదయం ప్రతినిధి)జోరుగా ఇసుక దందా సాగుతున్న సంబంధిత శాఖ అధికారులు పటించుకోవడం లేదు అని మైనింగ్ ఏడిని సస్పెండ్ చేయాలి సిపిఐ ఎం ఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ డిమాండ్ చేశారు మంగళవారం ఒడేడు, కలికోట గ్రామంలో జరుగుతున్నటువంటి ఇసుక దందాను ఆయన సందర్శించారు ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ
టేకుమట్ల మొగుళ్లపల్లి చిట్యాల మండలాల్లో పలు గ్రామాల్లో విచ్చలవిడిగా ఇసుక దందా నడుస్తుందని ఆరోపించారు చిట్యాల మండలంలోని కాల్వపల్లి టేకుమట్ల మండలంలోని కలికోట గ్రామం వెంకటరావుపల్లి బోర్నపల్లి చలి వాగు పరివాహ ప్రాంతాల గ్రామాల్లో మొగుళ్లపల్లి మండలంలోని పోతుగల్లు చలి వాగు పరివాహప్రాంతాల్లో అక్రమంగా ఇసుక ఇసుకను తరలిస్తున్నారు అని పరకాల శాయంపేట హనుమకొండ ప్రాంతాలకు తరలిస్తున్నారు అని ఆరోపించారు అక్రమంగా ఇసుక తరలిస్తున్నా ఏ అధికారి పట్టించుకోవడం లేదు కలికోట చలివాగు ఒడ్డుకు ఇసుకను అంత ఒక్క దగ్గర డంపు చేసి లారీలలో తరలిస్తున్నారు అని స్థానిక ప్రాంతాల కాకుండా ఇతర ప్రాంతాలకు తరలిస్తూ కోట్లాది రూపాయల సంపాదించుకుంటున్నారు అని అన్నారు ఇంత అక్రమ దందాలకు సహకారుస్తున్న మైనింగ్ ఏడిని సస్పెండ్ చేయాలని రెవిన్యూ అధికారుల పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు సంబంధిత శాఖ అధికారులు పట్టించుకోకపోవడంతో ఇసుక దందా మూడు పువ్వులు ఆరు కాయలు కస్తూ ఉంది ప్రభుత్వంలో మార్పు వస్తదని ఆశపడ్డ ప్రజలకు నిరాశ మిగులుతుంది అక్రమ దందాను అరికట్టాలని సహజ వనరులు కాపాడాలని డిమాండ్ చేశారు ఎం ఆర్ పి ఎస్ సీనియర్ నాయకులు రామ్ చందర్ మాదిగ సిపిఐ ఎంఎల్ జిల్లా కమిటీ సభ్యులు గంధం శంకర్ మండల కార్యదర్శి ఆకునూరి జగన్ రాజుపాల్గొన్నారు

# ఆదివాసి రైతులకు పేట్టాలివ్వాలి!

## ఆదివాసి సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా కన్వీనర్ పర్శిక సతీష్



వెంకటాపురం నవంబర్ 17 (వుదయం ప్రతినిది) మండలం రామచంద్రపురం గ్రామంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ వెంకటాపురం మండల ఉపాధ్యక్షులు తాటి రాంబాబు అధ్యక్షనలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సందర్భంగా ఆదివాసి సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా కన్వీనర్ పర్శిక సతీష్ మాట్లాడుతూ భారత రాజ్యాంగంలోని 5వ షెడ్యూల్ ప్రకారం అనేక సంక్షేమ చట్టాలను రూపుందించారు. అయినప్పటికీ ఆచరణలో ఈ చట్టాలన్నీ ఘోరంగా విఫ్లమయ్యాయి అని వాపోయారు. 5వ షెడ్యూల్ భూభాగంలో 1/70 చట్టం అమల్లో ఉన్నప్పుడు ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసుల అభివృద్ధి చేసే క్రమంలో ఐటీడీఏ ప్రాజెక్టు అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఆదివాసుల పోడు భూములపై ఆదివాసులకు హక్కు కల్పించమని అడిగితే ఫారెస్ట్ అధికారులతో కలిసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దౌర్జన్యంగా దుర్మార్గంగా వ్యవహరించి పోడు భూములను నుంచి గెంటివేయాలని చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రామచంద్రపురం,ముత్తారం, తిప్పాపురం,సీతారాంపురం గ్రామాలలో ఆదివాసులు సాగు చేస్తున్న పోడుపోములకు పట్టాలివ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మడకం రమేష్ ,కుమ్మ సురేష్ కోర్స సారయ్య, తాటి శ్రీను, సోడి రాజు, మడకం దేవి, కుంజ జానకి తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు రాష్ట్రాల్లో రాబోతున్న సంక్షోభం...

- కవ్వంపల్లి రాజయ్య. రిటైర్డ్ ఉద్యోగి హైదరాబాద్..
- పని చేసేవాళ్ళు దొరకని స్థితిలోకి తెలుగు రాష్ట్రాలు.
- తర రాష్ట్రాల పని వాళ్ళ చేతిలో కీలక రంగాలు.
- ఉచితాలకు అలవాటు పడుతున్న తెలుగు ప్రజలు.



ఎల్కతుర్తి డిసెంబర్ 17(వుదయం ప్రతి నిది).. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లో రాబోయే కాలంలో పని సంక్షోభం తప్పదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికే పలు కీలక రంగాల్లో ఇతర రాష్ట్రాల ప్రజలు పాతుకుపోయారని, ఇది ఇలాగే కొనసాగితే తెలుగు రాష్ట్రాల్లో ఆర్థిక సంక్షోభం ఏర్పడే అవకాశం ఉందని నిపుణుల అభిప్రాయం.
ఇతర రాష్ట్రాల పని వారు, వారు చేసే పనులు:
బీహార్ వాళ్లు:–ఇటుక బట్టి నుండి , వరినాట్లు, పత్తి ఏరే దాకా అన్ని రకాల కూలి పనులు చేస్తున్నారు...
ఒరిస్సా వాళ్లు:–అన్ని రకాల కార్మికులు గా వంటకాల తయారీదారులు గా చేస్తున్నారు.
రాజస్థాన్ .వాళ్లు:–టీ స్టాల్ మరియు హెూటల్, సానిటరీ షాప్ల నిర్వహణ చేస్తున్నారు రెండు తెలుగు రాష్ట్రము వీళ్లది షాప్ లే ఎక్కువ
ఉత్తరప్రదేశ్ వాళ్లు:–టైల్స్ వేసే పని నుండి పెయింటింగ్, అన్ని రకాల ఇంటి లోపలి అలంకరణలుచేస్తున్నారు .
కేరళ . వాళ్లు:–ఇంగ్లీష్ బోధించు టీచర్లు గా పని చేస్తున్నారు.
కర్ణాటక వాళ్లు:–భవన నిర్మాణ కూలీలు గా పని చేస్తున్నారు..
ఇలా ఇతర రాష్ట్రాల నుండి ఇక్కడికి వచ్చి ఎంతో మంది ఉపాధి పొందుతున్నారు.
రెండు తెలుగు రాష్ట్రాల వాళ్లు మాత్రం మందు, మాంసం ఎవడు పంచుతాడు ఎవడు ఎక్కువ డబ్బులు ఇస్తాడు అంటూ లిపూటకో జెండాలి చేతిలో పట్టుకుని తెలిసిన లిపనినిలి, చేతిలో ఉన్న లివృత్తినీలి వదిలేసి సమయాన్ని వృధా చేస్తూ లిఉచితాలకు,లి లివ్యసనాలకులి బానిసలై లిజీవితాలనులి నాశనం చేసుకుంటున్నారు.
ఇది ఇలాగే కొనసాగితే రాబోయే కాలంలో ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ సంపదను గణనీయ భాగం ఇతర రాష్ట్ర ప్రజలు తీసుకు పోతే మన వాళ్ళు దివాలా స్థితికి వస్తారు. వారు పని చేసే అలవాటు %ఔశీతీని జబశ్రీబతీవ% కూడా మర్చి పోతారు. ఆ తరువాత పని చేస్తామన్నా ఎవరూ పని ఇవ్వని పరిస్థితి వస్తుంది. ఇది రాబోయే కాలంలో ఏపీ, తెలంగాణ లో పని చేసే వారిని (%శ్రీఖఏశీబతీ% ని) సంక్షోభ స్థితికి నెట్టి వేస్తుందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని ఎల్ఐసి రిటైర్డ్ ఉద్యోగి కవ్వంపల్లి రాజయ్య తన ఆవేదన వ్యక్తం చేశారు ఇకనైనా రెండు తెలుగు రాష్ట్రాల వారు పని అలవాటు మర్చిపోకుండా వ్యసనాలు అలవాటు పడకుండా. తమ జీవితాలను నాశనం చేసుకోకుండా ఉండాలని రెండు రాష్ట్రాల ప్రజలకు విజ్ఞప్తి.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ చైర్మన్ లు.



పరకాల డిసెంబర్ 17 (వుదయం ప్రతినిధి ):పరకాల పట్టణంలోని బిజెపి నాయకులు దగ్గు విజేందర్ రావు తల్లి దగ్గు మృతి చెందగా పరకాల వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ బండి సారంగపాణి, కుంకుమేశ్వర ఆలయ కమిటీ మాజీ చైర్మన్ గందె వెంకటేశ్వర్లు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# చామాపూర్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల ప్రతిభ






యాదాద్రి భువనగిరి / మోటకొండూర్ : డిసెంబర్ వుదయం ప్రతినిధి : మండలం లోని చామాపూర్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. పాఠశాలలోని 3 వ తరగతి మరియు 4 వ తరగతి విద్యార్థులకు ఇచ్చిన ప్రాజెక్టులలో భాగంగా ఇటీవల తెలంగాణ ప్రభుత్వము ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్లు, వాటి నమూనాలు మరియు రైతులు ఉపయోగించే ఎడ్ల బండి తదితర ప్రాజెక్టులను ఇవ్వడం జరిగింది. తదుపరి వాటిని విద్యార్థులు తమ ప్రతిభ తో వాటిని అద్భుతంగా రూపకల్పనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి రమేష్, ఉపాధ్యాయులు ఎం నాగరాజు మరియు ఎస్ వెంకటేశ్వర్లు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసులు సాగు చేస్తున్న భూమికి పట్టాలు ఇవ్వాలి..

## రెండో రోజు దీక్షలను ప్రారంభించిన ఏ ఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఉయిక శంకర్..

## పోలీస్ అధికారులు సిఆర్పిసి 145 సెక్షన్ ఎత్తివేయాలి...



వెంకటాపురం నవంబర్ 17 (వుదయం ప్రతినిది) గోండ్వానా సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో రిలే నిహార దీక్షలు రెండో రోజు కు చేరుకున్న నేపథ్యంలో ఏ ఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఉయిక శంకర్ రెండో దీక్షలను ప్రారంభించారు. కొమరం భీం కాలనీ ఆదివాసి సాగు చేస్తున్న భూమిపై సి అర్ పి145 సెక్షన్ పెట్టి ఆదివాసి కుటుంబాలను చిన్నాభిన్న చేస్తున్నారని,ఇది ఏజెన్సీ చట్టాలకు విరుద్ధమని ఆయన ఆరోపించారు.జి ఎస్పీ చేస్తున్న న్యాయమైన పోరాటానికి తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు.గిరిజన చట్టాలను పటిష్టంగా అమలు చేయక పోవడం వల్లనే ఆదివాసీలు రోడ్డు ఎక్కాలసిన దుస్థితి దాపరించ్చిందని అన్నారు. సాగులో ఉన్న భూములను గిరిజనేతరులు కుట్ర చేసి అధికారులను తప్పు త్రోవ పట్టిస్తున్నారన్నారు. అధికారులు విజ్ఞతతో అలోచించి న్యాయం చేయాలని కోరినారు. ఎల్ టి ఆర్ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలి - రాగిరి రితీష్



యాదాద్రి భువనగిరి / మోటకొండూర్ : డిసెంబర్ వుదయం ప్రతినిధి : విద్యార్థులు ఉపాధ్యాయుల బోధనను సద్వినియోగం చేసుకొని ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని రాగిరి రితీష్ అన్నారు.

మంగళవారం చందేపల్లి ప్రాథమిక పాఠశాలకు 25 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... మా తండ్రి రాగిరి సంజీవ స్మారకార్థం ప్రైవేటు ఉపాధ్యాయురాలి నియామకం కోసం ఆర్థిక సహాయం అందించినట్లు ఆయన తెలిపారు. చదువుకు ఏవి ఆటంకం కావని, మనసుపెట్టి విద్యను అభ్యసిస్తే ఉన్నత స్థాయిలో ఉ ండవచ్చని అన్నారు. భవిష్యత్తులో ప్రాథమిక పాఠశాల అవసరాల కోసం తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఆయన తెలిపారు.
ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీపతి నరేందర్, ఉపాధ్యాయురాలు మదూరి విజయ, మను శ్రీ, పాఠశాల యాజమాన్య కమిటీ మాజీ చైర్మన్ బొట్ల నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి సభ్యత్వాల నమోదులోటాప్ 10లో తాత మాధవి లత..




పినపాక నియోజకవర్గం డిసెంబర్17(వుదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం లో జాతీయ నాయకులు ఎ పి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో పినపాక నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సభ్యత నమోదు కార్యక్రమంలో తాత మాధవి లత ను టాప్10 లో నిలిపిన టిడిపి శ్రేణులకు శిరసు వంచి నమస్కారములు తెలియజే చేస్తున్నట్లు ప్రకటనలో తెలియజేశారు.పనిచేసేవారిని అడ్డుకోవాలని చూసిన అనేక ఆటంకాలు కలుగజేసిన పట్టువదలని విక్రమార్కుని లాగా నేను పనిచేసినందున తెలుగుదేశం పార్టీ సభ్యత నమోదులో ముందుకు దూసుకు వెళ్లడం జరిగిందని పేర్కొన్నారు.
.అందుకు సహకరించినటువంటి మిత్రులకు తెలుగుదేశం పార్టీ శ్రేణులకు, శ్రేయోభిలాషులకు అందరికీ కూడా ధన్యవాదాలు తెలిపారు.రాబోయే స్థానిక ఎన్నికల్లో కూడా తెలుగుదేశం పార్టీ సత్తా చాటుతుందని, తెలుగుదేశం ఓటు బ్యాంకు పదిలంగా పినపాక నియోజకవర్గం లో ఉందని సభ్యత్వ నమోదు బట్టి తెలుస్తుందని, అదేవిధంగా రాబోయే ఎన్నికల్లో కూడా ప్రధాన పాత్ర టిడిపి పోషిస్తుందని తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు

# లగచర్ల రైతులను వెంటనే విడుదల చేయాలి...



పరకాల డిసెంబర్ల 17 (వుదయం ప్రతినిధి :గచర్ల రైతులను వెంటనే విడుదల చేయాలని పరకాల మండల యూత్ అధ్యక్షుడు శాతరాశి నసత్ కుమార్ మంగళవారం డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా బిఆర్ఎస్ నాయకులు అంబేద్కర్ విగ్రహాలకు వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందని అన్నారు. లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి, వారిపైన థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైళ్లలో నిర్బంధించి, రైతన్నల చేతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ,అమానవీయ, అణిచివేత విధానాలకు విడనాడాలని, రైతన్నలపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేసి, వారిని వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఆర్యవైశ్య సంఘం పాపన్నపేట గ్రామ కమిటీ ఎన్నిక



పాపన్నపేట డిసెంబర్17(వుదయం ప్రతినిధి): ఆర్యవైశ్య సంఘం పాపన్నపేట గ్రామ కమిటీ అధ్యక్షుడిగా గజవాడ రాజేశ్వర్ గుప్త ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.మంగళవారం పాపన్నపేటలో కమిటీ సమావేశం నిర్వహించారు.ప్రధాన కార్యదర్శిగా రామారపు రవీందర్ గుప్త,కోశాధికారిగా మదిరే వీరేశం గుప్త ఎన్నికయ్యారు.మహిళా విభాగం అధ్యక్షురాలిగా బెజుగం రజినీ,ప్రధాన కార్యదర్శిగా పత్తి మంజుల,కోశాధికారిగా చీనూరి వీణ లు ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా రాజేశ్వర్ గుప్త మాట్లాడుతూ..ఆర్యవైశ్య సంఘం బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.

## అమ్మవారి ఆలయంలో వివిధ షాప్ ల నిర్వహణకు టెండర్ వేలం నిర్వహణ



బాసర డిసెంబర్ 17 ( వుదయం ప్రతినిధి) బాసర శ్రీ జ్ఞాన సరస్వతి దేవి అమ్మవారి ఆలయ పరిధిలోని పలు షాప్ ల నిర్వహనకు సంవత్సర కాలపరిమితి కి నిర్వహించిన బహిరంగ టెండర్ వేలం ద్వారా మంగళవారం ఆలయానికి 2కోట్ల 55లక్షల ఎనభై ఆరు రూపాయలు ఆదాయం సమకూరింది.ఈ వేలం పాట నిర్వహణలో ఆలయ ఈవో నవీన్ కుమార్, ఆలయ ఏఈఓ సుదర్శన్ గౌడ్, పర్యవేక్షకులుగా నిజామాబాద్ అసిస్టెంట్ కమిషనర్ రవీందర్ వ్యవహరించారు.
పోలీసు సిబ్బంది, షాప్ నిర్వాహకులు పాల్గొన్నారు.

## నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో దేశం సర్వతోముఖ అభివృద్ధి

### బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ ఎ న్నం శేఖర్ రెడ్డి 127, 128 129 బూత్ కమిటీ నియామకం



వెల్దండ డిసెంబర్ 17 (వుద యం ప్రతినిధి) ప్రధాని నరేంద్ర మోడీ తోనే దేశం సర్వతోముకు అభివృద్ధి సాధించిందని బిజెపి తాలూకా ఇన్చార్జ్ శేఖర్ రెడ్డి పేర్కొన్నారు మంగళవారం మండలపరిధిలోని కోట్రబూత్ కమిటీ అధ్యక్షుడిగా జంగయ్య నిగ్రామవాసులు ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి శక్తి కేంద్రం ఇంచార్జ్ జూలూరి, బాలస్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జంగయ్య ను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. రానున్న ఎన్నికల్లో బిజేపి గెలుపు కోసం కృషి చేయాలని సూచించారు. కాంగ్రెస్ వైఫల్యాన్ని ప్రజలకు తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి అందరూ శ్రీనివాసచారి యాదయ్య వెంకటనారాయణ రాజు చారి లాలూ ప్రసాద్ సత్యనారాయణ కృష్ణ శ్రీశైలం బాలు భోగరాజు యాదయ్య మేకల శివ దేశమని కృష్ణయ్య మదవులు వసంతపు కృష్ణయ్ పోనుగోటి ఆంజనేయులు రావ్ తదితరులు పాల్గొన్నారు.

## డోర్నకల్ ప్రజా పాలనలో ఇందిరమ్మ సర్వే లో



మహబూబాబాద్ డోర్నకల్/ (వుదయం ప్రతినిధి) అర్హులందరికీ గూడు కల్పించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని మున్సిపల్ చైర్మన్ వీరన్న అన్నారు. మంగళవారం 13వ వార్డులో జరుగుతున్న ఇందిరమ్మ ఇంటింటి సర్వే తీరును పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో కాంగ్రెస్ హయాంలో ప్రతి పేదవాడికి గూడు కల్పించాలని ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రవేశపెట్టారని గుర్తు చేశారు.నాడు నిర్మించుకున్న ఇల్లు ప్రతి పల్లెలో ఉన్నాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందుతాయని అన్నారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కాలా సుమేర్ జైన్, మాజీ ఉపసర్పంచ్ పచ్చిపాల గోపి, కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు దాసరి నాని, రాజేష్, వెంకన్న, గంటా ప్రవీణ, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించిన బిఆర్ఎస్ నాయకులు.



పరకాల డిసెంబర్ 17 (వుదయం ప్రతినిధి): బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరకాల మాజీ ఎమ్మెల్యే చల్ల ధర్మారెడ్డి ఆదేశాను మేరకు లగచర్ల లోని దళిత గిరిజన రైతులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తి వేసి జెల్లో నిర్భందించిన రైతులను విడుదల చేయాలాంటూ అంబేద్కర్ విగ్రహానికి మెమరాండం అందించిన పరకాల టిఆర్ఎస్ నాయకులు. కాంగ్రెస్ ప్రభుత్వం లగచర్లలోని విలువైన, దళిత గిరిజనుల వ్యవసాయ యోగ్యానికి అనుకూలమైన భూమిని, దురంకారంతో, దురుబుద్ధితో , స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి, లాక్కోవాలని చూసిన, ముఖ్యమంత్రికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి, ఎదురు నిలబడి, నాటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం స్ఫూర్తితో, మా భూములు మాకే ఉండాలని, ఎవరికి ఇచ్చేదే లేదని, భారత రాజ్యాంగం కల్పించిన హక్కుల ద్వారా నిరసన పోరాటం, తెలిపిన లగచర్ల రైతులపై ప్రభుత్వ నిర్బంధాన్ని నిరసిస్తూ, నేడు భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్ )పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు, చేస్తూన్నాం,తెలంగాణ రాష్ట్రంలో దళిత, గిరిజనులు, బహుజనులపై, జరుగుతున్న అరాచకాలు బెదిరింపులు, మహిళలని, కూడా చూడకుండా అర్ధరాత్రి అక్రమ అరెస్టులు, థర్డ్ డిగ్రీ లాంటి, అన్నం పెట్టే రైతన్నలకు అనారోగ్యం ఉ ఒదంటే చేతులకు సంకెళ్లు వేసి నిర్బంధంగా హాస్పిటల్ కి తీసుకువచ్చే దుస్థితి కి, దృశ్చర్యలకు, పాల్పడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, ప్రజలు, ప్రజాతంత్ర వాదులు, మేధావులు, భారత రాజ్యాంగాన్ని అనుసరించే, ప్రతి ఒక్కరు ముక్త కంఠంతో, ఖండించాలని, తమరి ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాం.ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రజా ప్రదినిధులు మాజీ ప్రజా ప్రదినిధులు మండలం నాయకులు పార్టీ శ్రేణులు కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు....

## నేషనల్ ఫెస్టివల్ లో పాల్గొనే విద్యార్థులకు ఆర్థిక సాయం

### - పిఆర్టియు జిల్లా అధ్యక్షుడు సుంకరి కృష్ణ చేతుల మీదుగా అందజేత




పాపన్నపేట, డిసెంబర్17(వుదయం ప్రతినిధి): మధ్యప్రదేశ్ లోని బోపాల్ లో జరగనున్న నేషనల్ బాలరంగ్ ప్రోగ్రాం కు హాజరవుతున్న పాపన్నపేట విద్యార్థులకువిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్వంగ మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో 10 వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ మేరకు మంగళవారం
పిఆర్టియు జిల్లా అధ్యక్షుడు సుంకరి కృష్ణ చేతుల మీదుగా వీటిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్ కు అందజేశారు. మధ్యప్రదేశ్ లోని బోపాల్ లో ఈనెల 21, 22 తేదీలలో నిర్వహిస్తున్న నేషనల్ బాలరంగ్ ఫెస్టివల్ లో తెలంగాణ నుండి పాపన్నపేట ఉన్నత పాఠశాల విద్యార్థులు పాల్గొననున్నారు. ఈ కార్యక్రమంలో పత్రిక సంపాదకులు వెంకటరామిరెడ్డి, రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు అంజనా చారి, జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్, మండల అధ్యక్షులు పంతులు రాజు, రాష్ట్ర కార్యదర్శి నింగప్ప, జిల్లా ఉపాధ్యక్షులు సిద్ధి రాములు, ప్రవీణ్ కుమార్, యాదన్న, పోచయ్య, కృష్ణ కాంత్, ఇందిరా, వెంకటేశం ,అనిల్ , రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## బారేపల్లి పాఠశాలలను తనిఖీ చేసిన ఎం.ఈ.ఓ, మల్లేశం



బెల్లంపల్లి, డిసెంబరు17 (వుదయం ప్రతినిధి)తాండూర్ మండలంలోని బారేపల్లి ప్రభుత్వ పాఠశాలను మండల విద్యాధికారి మల్లేశం అకస్మాత్తుగా సందర్శించి పాఠశాలలో పలు రికార్డులను ,విద్యార్థుల నోటు పుస్తకాలను ,వర్క్ బుక్స్ ను తనిఖీ చేసి పరిశీలించారు.పాఠ్యఅంశాలకు సంబంధించి ప్రశ్నలు అడిగి తద్వారా విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరీక్షించారు. ఉపాధ్యాయులపాఠ్యాంశ బోధనను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. మెనూ ప్రకారం నాణ్యమైన మధ్యాహ్నము భోజనం పెట్టాలని నిర్వహుకులకు సూచించారు. విద్యార్థులతో సరదాగ మాట్లాడుతూ పాఠశాల వాతావరణం వారికి సంతృప్తిగా ఉందా అని ,ఇంకా ఏవైనా సమస్యలు ఉన్నాయా అని విద్యార్థులు ఉపాధ్యాయులను ఎం ఈ ఓ అడిగి తెలుసుకున్నారు.

## సంతాన వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ

(గద్వాల డిసెంబర్ 17 వుదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని సంతాన వేణుగోపాల



స్వామి బ్రహ్మోత్సవాలు డిసెంబర్ 21శనివారం నుండి ప్రారంభం అవుతున్నాయి ఈ సందర్భంగా బ్రహ్మోత్సవ ఆహ్వాన పత్రిక దేవాలయ ధర్మకర్తలు విక్రమ్ సింహారెడ్డి సుహాసిని రెడ్డి సంయుక్తమ్మ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ధర్మకర్తలు మాట్లాడుతూ జోగులాంబ గద్వాల జిల్లా సంతాన వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాలు డిసెంబర్ 21వ తేదీ శనివారం ప్రారంభమవుతాయి ముందు రోజు పుణ్యాహవాచనము అంకురారోహణము ధ్వజరోహణము బేరిపూజ హోమము సాయంత్రం కల్యాణోత్సవం జరగనున్నవి. ఆదివారము 22వ తేదీ నిత్య హోమము సాయంత్రం స్వామివారి పల్లకి సేవ ఊరేగింపు ఊంజల్ సేవ ప్రసాద వితరణ రథోత్సవం జరుగుతాయి 23 సోమవారం పారువేట తీర్థావళి నాగవల్లి పూర్ణాహుతి దేవతావిసర్జనతో బ్రహ్మోత్సవాలు పూర్తవుతాయి కావున భక్తదులందరూ విచ్చేసి స్వామివారి యొక్క తీర్థప్రసాదాలు స్వీకరించి బ్రహ్మోత్సవాలు కనులారా చూసి తరించగల రని పత్రికాముఖంగా భక్తులను కోరినారు.

ఈ కార్యక్రమంలో %బాుూ% సేవా సంఘం నిర్వాకుడు అభిలాష్ శ్రీకాంత్ గారు బోరవెల్లి పవన్ కుమార్ వెంకటేశ్వర్ రెడ్డి భాస్కర్ కొత్త వెంకటేష్ సతీష్ దేవాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నిరుపేదల ఆరోగ్యానికి భరోసా కల్పిస్తున్న ఉప్పల వెంకటేష్

### ఉప్పల ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



కల్వకుర్తి డిసెంబర్ 17 (వుద యం ప్రతినిధి పేదలకు సేవలందించడంలోనే తనకు తృప్తి ఉందని ఉప్పల ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ పేర్కొన్నారు కల్వకుర్తి)నియోజకవర్గం కడ్తాల్ మండల పరిధిలోని చరికొండ గ్రామంలో ఉప్పల చారిట్రబుల్ ట్రస్ట్ మరియు జర్పుల రాధకృష్ణ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిభిరం ఏర్పాటు చేయడం జరిగింది.. డా ఉప్పల అఖిల్ సమక్షంలో 312 మంది వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి జబ్బులు తగ్గే విధంగా మందులు పంపిణీ చేయడం జరిగింది. వైద్య శిబిరంలో ఉప్పల వెంకటేష్ గారు,దశరథ్ నాయక్ పరిశీలించి గ్రామస్థులకు,వృద్దులకు, యువకులకు,మహిళకు ఉచిత వైద్య శిబిరాన్ని వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ,ఉప్పల చారి ట్రబుల్ ట్రస్ట్ చైర్మన్, తలకొండపల్లి మాజీ ZPTC ఉప్పల వెంకటేష్ గారు,కడ్తాల్ మండల మాజీ ZPTC జర్పుల దశరథ్ నాయక్,జోగు విరయ్య, మాజీ సర్పంచ్ లాలికోట నర్సింహ్మ,కోటేశ్,నరేష్,ప్రశాంత్, హుస్సేన్,కృష్ణ,గోపాల్,జంగయ్య,శంకరయ్య శ్రీశైలం, వగ్గు మహేష్, శేఖర్,తిరుపతి లు పాల్గొన్నారు...

## రైతులపై అక్రమ కేసులను వెంటనే ఎత్తి వేయాలి...

### : కౌన్సిలర్ మహేందర్ యాదవ్



కుత్బుల్లాపూర్, డిసెంబర్ 17,(వుదయం ప్రతినిధి ),లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి వారిపైన థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైళ్లలో నిర్బంధించి, రైతన్నల చేతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ, అణిచివేత విధానాలకు నిరసనగా రైతన్నలపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేసి వారిని వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసస్తూ బి.ఆర్.ఎస్.పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజి మంత్రి కేటీఆర్ పిలుపు మేరకు జిల్లా అద్యక్షులు ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు, ఎమ్మెల్యే కేపీ వివేకానంద సూచనల మేరకు దుండిగల్ మున్సిపాలిటీ 9వ వర్డ్ కౌన్సిలర్ బండారి మహేందర్ యాదవ్ ఆధ్వర్యంలో పోచంపల్లి గ్రామంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికు వినతి పత్రాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో 8వ వార్డు కౌన్సిలర్ కోలా సాయి యాదవ్, పాక్స్ వైస్ చైర్మన్ అనబోయిన వెంకటేష్ యాదవ్, నాయకులు కోర్వి రాము ముదిరాజ్, పాలకుర్తి వేణు గౌడ్, పాలకుర్తి మైసయ్య గౌడ్,
మహేందర్ ముదిరాజ్ అనబోయిన శ్రీకాంత్ యాదవ్, గుండు బిక్షపతి, శ్రీధర్ ముదిరాజ్ పోతారం రాజు ముదిరాజ్, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## రైతులపై థర్డ్ డిగ్రీ సిగ్గుచేటు

### లగచర్ల రైతుల పై అక్రమ కేసులు ఎత్తివేయాలి



సంగెం డిసెంబర్17(వుదయం ప్రతినిధి): బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆదేశాలతో అంబేద్కర్ విగ్రహానికి లగచర్ల రైతుల పై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని బేడీలు వేసి హాస్పిటల్ తీసుకొచ్చినందుకు, జైల్లో నిర్బంధించినందుకు నిరసనగా సంగెం మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో లగచర్ల ఘటనకు నిరసనగా అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రంను అందజేశారు. ఈ సందర్భంగా రైతులకు బీడీలు వేసిన సందర్భంగా నినాదాలు చేస్తూ ఇది దొంగల రాజ్యం, దోపిడీ రాజ్యం అంటూ నినాదాలు ఇది రైతులకు బేడీల సిగ్గు సిగ్గు అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న బీఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా సీనియర్ నాయకులు నిమ్మగడ్డ వేంకటేశ్వర్ రావు మాట్లాడుతూ రైతుల చేతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిరంకుశ,అణచివేత వైఖరిపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, రైతులపై పెట్టిన ఆక్రమ కేసులను వెంటనే ఎత్తివేసి వారిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అరాచక, దుర్మార్గ, నికృష్టమైన ప్రభుత్వాన్ని రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని, చెయ్యని తప్పునకు, కేవలం తమ భూమి తమకే ఉండాలని కోరుకున్నందుకు, తమ భూమిని ప్రభుత్వం గుంజుకుంటుంటే ప్రతిఘటించిన పాపానికి కొడంగల్ నియోజకవర్గంలోని లగచర్ల గిరిజన, దళిత, బలహీన వర్గాల రైతులను జైల్లో పెట్టిన నికృష్టపు ప్రభుత్వం రేవంత్‌రెడ్డిదని దుయ్యబట్టారు. తమ భూములు ఇవ్వబోమంటే వారిపై అప్రజాస్వామికంగా కేసులు పెట్టి, వారిని థర్డ్ డిగ్రీ టార్చర్‌కు గురిచేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం మండల పార్టీ అధ్యక్షుడు పసునూరి సారంగపాణి గారు మాట్లాడుతూ.భారత రాజ్యాంగంపై ప్రమాణం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అడుగడుగునా రాజ్యాంగాన్ని కాలరాస్తోందన్నారు. ఈ సందర్భంగా మాజీ జడ్పీటీసీ గూడ సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు బేడీలు వేసి జైళ్లలో నిర్బంధించి థర్డ్ డిగ్రీ ప్రయోగించడం కాంగ్రెస్ ప్రభుత్వం నిరంకుశ పాలనకు నిదర్శనమని అన్నారు. ఈ కార్యక్రమంలో సంగెం మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు,మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, వివిధ గ్రామ పార్టీ నాయకులు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి క్రీడా పోటీల్లో రాణించాలి

సంగారెడ్డి, డిసెంబర్17(వుదయం ప్రతినిధి): క్రీడాకారులు జిల్లా స్థాయి పోటీల్లో రాణించి తమ ప్రాంతానికి మంచి పేరు తెచ్చుకోవాలని మండల విద్యాధికారి విద్యాసాగర్ అన్నారు. సంగారెడ్డి లోని అంబేత్కర్ మైదానంలో సీఎం కప్పు జిల్లా స్థాయి క్రీడా పోటీలు మంగళవారం రెండో రోజు ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తుందని చెప్పారు. 21వ తేదీ వరకు క్రీడా పోటీలను నిర్వహిస్తామని పేర్కొన్నారు.

# కెజిబివి లో స్తంభించిన విద్యా బోధన...

## సమ్మె బాట పట్టిన ఉద్యోగులు.. పరీక్షల సమయం... విద్యార్థులకు పరీక్షే..!



నిర్మల్, డిసెంబర్ 17 (వుదయం ప్రతినిధి) పరీక్షల సమయం దగ్గర పడుతుంది...కెజిబివి లో విద్యా బోధన స్తంభించింది..పనిచేసే ఉపాధ్యాయులు సమ్మెబాట పట్టారు. తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని, తమ ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలంటూ గత వారం పది రోజుల నుండి జిల్లావ్యాప్తంగా సమ్మెలో కూర్చున్నారు. పాఠశాలల్లో విద్యా బోధన లేక విద్యార్థులు అయోమయంలో పడుతున్నారు. మా బతుకు భారం అవుతుంది.. గత ప్రభుత్వం నుండి మాకు ఎలాంటి స్పందన లేదు.. అప్పటి ప్రతిపక్షంలో ఉన్న పీసీసీ అధ్యక్షుడు, ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మా ఉద్యోగాలకు భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చారని, అవి హామీలకు మాత్రమే పరిమితమయ్యాయని ఉపాధ్యాయులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమకు భద్రత లేక విద్యాబోధన చేయలేమంటూ పాఠాలను పక్కనపెట్టి నిరాహార దీక్షకు దిగారు. ఇటు కస్తూరిబా పాఠశాల ఉపాధ్యాయులు, అటు సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు సమ్మె చేపట్టడంతో విద్యా వ్యవస్థకు కోలుకోని పరిస్థితి నెలకొంది. ఉన్నత చదువులు చదివి ఉపాధి అవకాశాలు లేక నిరాశ నిస్పృహలతో ఉన్న యువత బతుకుదెరువు కోసం అంది వచ్చిన ఏ అవకాశాన్ని వదులుకోవడం లేదు. కాంట్రాక్టు ఉద్యోగాలను సైతం పోటీపడి దక్కించుకున్న యువతకు ఆయా రంగాలలో ఉద్యోగ భద్రత లేక వారి బతుకు బారంగా మారిందని, తమకు భద్రత లేని ఉద్యోగంతో ఆగమవుతున్నామని, వెంటనే ప్రభుత్వం తమ డిమాండ్లను పరిష్కరించాలని ఆందోళన చేస్తున్నారు. ఉపాధ్యాయుల నిరవధిక సమ్మెతో విద్యార్థుల పరిస్థితి అయోమయంలో ఉంది. పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు బోధించాల్సిన ఉపాధ్యాయులు సమ్మెలో ఉండటం, పరీక్షలు సమీపిస్తుండడంతో విద్యార్థులకు పరీక్ష కాలంగానే నడుస్తోంది. ఇటు సిలబస్ పూర్తికాక, అటు ఏం చదవాలో తెలియక విద్యార్థులు గందరగోళానికి గురవుతున్నారు. ఈ పరీక్షలలో ఉపాధ్యాయులు పాస్ అవుతారా..! విద్యార్థులు పాస్ అవుతారా అనే అనుమానాలు వెల్లువెత్తుతున్నాయి... రాష్ట్రంలోని 33 జిల్లా కేంద్రాలలో సమగ్ర శిక్ష అభియాన్ లో పనిచేసే టీచింగ్, నాన్ టీచింగ్ ఉద్యోగులు సైతం ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. గత 14 సంవత్సరాలుగా పనిచేస్తున్న తమను ఉద్యోగాలలో పర్మినెంట్ చేయాలని, టైం స్కేల్ అమలు చేయాలని వారు తమ ఆందోళన ఉదృతం చేశారు. ఈ సమ్మెకు ఆయా సంఘాల మద్దతుతో పాటు, విద్యార్థి సంఘాల సైతం మద్దతు తెలుపుతున్నాయి. ఇటు ప్రభుత్వం, అటు ఉద్యోగులు మధ్య విద్యార్థులు నలిగిపోతున్నారు. ప్రభుత్వమైన చర్చలకు పిలిచి ఉపాధ్యాయులను పాఠశాలకు పంపాల్సిన అవసరం ఉన్నప్పటికీ, అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో చర్చలకు సమయం లేకపోవడం, అటు విద్యార్థులకు పరీక్ష పెట్టింది. సమ్మెలో ఉన్న ఉద్యోగులు ఉపాధ్యాయులు ప్రభుత్వాన్ని అర్థం చేసుకొని సమ్మెను విరమించి విద్యార్థుల భవిష్యత్తుకు దిశా నిర్ధాశం చేయాల్సిన అవసరం కూడా లేకపోలేదు. కానీ తమకు భద్రత లేకపోవడంతో తమ భవిష్యత్తుకు అంధకారంగా మారుతుందని తవ బ్రతుకులు భారమై పోతున్నాయని ఉద్యోగులు సైతం ఆందోళన చెందుతున్నారు. గతంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిసిసి హోదాలో వారి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. సమగ్ర శిక్ష అభియాన్ లో రాష్ట్రవ్యాప్తంగా 1935 మంది టీచింగ్ నాన్ టీచింగ్ లో ఉద్యోగం చేస్తున్నారు. 2011లో కొంతమంది, 2013లో మరికొంతమంది నియామకమయ్యారు. అప్పటినుండి ఇప్పటివరకు అరకుర వేతనాలతో పని చేస్తూ ప్రతి సంవత్సరం రెన్యువల్ చేస్తూ తమ ఉద్యోగం ఉంటుందో ఊడుతుందో అని తెలియక విద్యాశాఖలో బతుకు అయోమయంగా నెలకొందని వారు సైతం ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం తమకు ఎంత తొందరగా హామీ ఇస్తే మేము అంత తొందరగా వెళ్లి విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు కంకణం కట్టుకొని పనిచేస్తామని,

తమకు ఉన్న డిమాండ్లను పరిష్కరించాలని వారు మొరపెట్టుకుంటున్నారు. గత కెసిఆర్ ప్రభుత్వం లాగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం సాగదీయకుండా తమ భవిష్యత్తును నిర్దేశించాలని కోరారు. మరి ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి వారి సమస్యలను పరిష్కరిస్తుందా..? లేక విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఉద్యోగులు సమ్మె విరమిస్తారా..? వేచి చూడాలి....

## అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం



పెద్దవంగర, డిసెంబర్ 17 (వుదయం ప్రతినిధి):లగచర్ల రైతులపై కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య అన్నారు. రైతులపై అక్రమ కేసులు పెట్టి జైల్లో పెట్టడం, థర్డ్ డిగ్రీ ప్రయోగించడాన్ని వారు నిరసిస్తూ, కేటీఆర్ పిలుపుమేరకు మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలోని నిరంకుశ పాలనను నిరసిస్తూ.. ప్రజలంతా అన్నదాతలకు మద్దతు తెలుపాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అమానవీయ, అణచివేత ధోరణిని నిరసిస్తూ.. ప్రజలు రైతులకు మద్దతు తెలుపాలన్నారు. రైతులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేసి.. జైలులో నిర్బంధించిన రైతులను విడుదల చేసే వరకు పోరాటం చేయాలన్నారు. రైతులపై పెట్టిన కేసులు ఎత్తివేసేందుకు చేపట్టే ఉద్యమంలో ప్రజాస్వామిక వాదులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ సంజయ్ కుమార్, సీనియర్ నాయకులు శ్రీరామ్ సుధీర్, ఉపాధ్యక్షుడు కనుకుంట్ల వెంకన్న, మాజీ సర్పంచ్లు ధరావత్ భీమా నాయక్, చింతల భాస్కర్, నూనవత్ బాలు నాయక్ జాటోత్ హేమాని, నాయకులు దుంపల సమ్మయ్య, రాసాల సమ్మయ్య, ఎర్ర వెంకన్న, ఆరుట్ల వెంకట్ రెడ్డి, నిమ్మల విజయ, ఓరిగంటి సోమనర్సయ్య, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు చిలుక బిక్షపతి, యాకయ్య అశోక్ స్వామి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ కార్మికులకు జీవో 60 ప్రకారం వేతనాలను చెల్లించాలి

### - సిపిఎం మండల కార్యదర్శి కొల్లూరి ఆంజనేయులు



యాదాద్రి భువనగిరి / మోటకొండూర్ : డిసెంబర్ వుదయం ప్రతినిధి : గ్రామ పంచాయతీ కార్మికులను 2వ పి ఆర్ సి లోకి తీసుకువచ్చి జీవో 60 ప్రకారం వేతనాలను చెల్లించాలని సిపిఎం మండల కార్యదర్శి కొల్లూరి ఆంజనేయులు డిమాండ్ చేశారు. డిసెంబర్ 17 మంగళవారం రోజున సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా చలో ఇందిరాపార్క్ వద్ద మహాదర్నా కార్యక్రమం చెప్పట్టగా మండల కేంద్రం నుండి తరలివెళ్లిన సందర్భంగా కొల్లూరి ఆంజనేయులు మాట్లాడుతూ... అనాదిగా గ్రామాల్లో చాలీచాలని జీతాలతో సేవలు అందిస్తూ వస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించకుండా రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేస్తున్నదని, మల్టీ పర్పస్ 51 జీవో విధానాన్ని తీసుకువచ్చి పని భారం ఒత్తిడి పెంచుతుందని, వెంటనే రద్దు చేయాలని పాత విధానాన్నే అమలు చేయాలని, ప్రమోషన్ లు కల్పించి ఉద్యోగ భద్రత కల్పించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ 5 లక్షలు ఇవ్వాలని, ఇన్సూరెన్స్ మరియు ఇ ఎస్ ఐ పి ఎఫ్ సౌకర్యం కల్పించాలని, ఆన్ లైన్ లో నమోదు కాని కార్మికుల పేర్లను నమోదు చేయాలని ఇందిరమ్మ ఇండ్ల స్థలాలు కేటాయించాలని కార్మికుడు మరణిస్తే వారి కుటుంబంలో ఉద్యోగం ఇవ్వాలని ప్రతి గ్రామ పంచాయతీ కార్మికుడిని రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గోసంగి పరమేష్ బొట్ల గణేష్ ఆడపు ఇస్తారి రాములు నర్సింహా యాదగిరి మ మైసయ్య బాగ్య మణెమ్మ బాలయ్య కవిత సుదర్శన్ చంద్రమ్మ లావణ్యా శ్రీదర్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంఘాల ఆధ్వర్యంలో సోలార్ ప్లాంటు ఏర్పాటు





సంగెం డిసెంబర్17(వుదయం ప్రతినిధి): మండల కేంద్రంలోని శాంతి మండల సమాఖ్య విఓఏ గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ సెర్ప్ సమీక్ష సమావేశంలో మంగళవారం ఇందిరా మహిళా శక్తి పథకం కింద స్వయం సహాయక సంఘాల ద్వారా సౌరవిద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు ఆహ్వానిస్తూ టీజీరెడ్కో ప్రకటన జారీచేసింది.

ఈ సంఘాల ద్వారా పీఎం– కుసుమ్ పథకంలో భాగంగా వెయ్యి మెగావాట్లు స్థాపిత ఉత్పత్తి సామర్థ్యం గల సోలార్ ప్లాంట్లను ఏర్పాటుచేయాలని ప్రభుత్వం ఆదేశించింది. ప్రభుత్వ స్థలాలను ఈ సంఘాలకు లీజుకు ఇస్తారు. రైతులు సొంతంగా లేక ఏదైనా సహకార– స్వయం సహాయక సంఘం, కంపెనీ భాగస్వామ్యంతో పొలాల్లో సౌరవిద్యుత్ కేంద్రాల సోలార్ ప్లాంట్లు ఏర్పాటుకు అధికారులు మార్గదర్శకాలు సిద్ధం చేస్తున్నారు. 'ప్రధానమంత్రి కిసాన్ ఊర్జ సురక్ష ఏవం ఉత్తాన్ మహాభియాన్' పీఎం కుసుమ్ కింద పొలం గట్లపై లేదా బీడుభూముల్లో ఈ కేంద్రాల ఏర్పాటుతో రైతులకు అదనంగా ఆదాయం వస్తుంది. పాల ఉత్పత్తి దారుల సొసైటీ ఏర్పాటు సర్వే, టెక్స్ టైల్స్ పార్క్ నిరుద్యోగ యువతీ యువకుల సర్వే, కిషోర్ బాలికల సంఘాలు ఏర్పాటు, కొత్త స్వయం సహాయ సంఘాల ఏర్పాటు, బ్యాంకు లింకేజీ రుణాలు, ఎంటర్ప్రైజెస్, ఇతర అంశాలపై సమీక్ష సమావేశం చేయడం జరిగింది. క్రిస్మస్ పండుగ సందర్భంగా కేక్ కట్ చేసి జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కౌసల్యదేవి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కౌసల్య దేవి , డిఎం రేడికో మహేందర్ రెడ్డి, టి జి ఎన్ పి డి సి ఎల్ బిక్షపతి, అదనపు గ్రామీణావృద్ధి అధికారి రేణుకాదేవి, డిపిఎంలు ,సరిత, భవాని ,ఎపియం డి. కిషన్, శాంతి మండల సమాఖ్య అధ్యక్ష కార్యదర్శులు కళ్యాణి, రాజమణి, సిసిలు బొజ్జ సురేశ్, కుమారస్వామి, రాజయ్య, ఏలియా, కృష్ణమూర్తి, సిబ్బంది కృష్ణ, సుజాత, శివరాజు, లావణ్య, వివోఏలు తదితరులు పాల్గొన్నారు

## గురుకులంలో లైబ్రేరియన్ పోస్టు నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం.

యాదాద్రి భువనగిరి/రాజాపేట, డిసెంబర్ 17 వుదయం ప్రతినిధి : తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాల రాజపేటలో లైబ్రేరియన్ పోస్టుకు అర్హులైన వారి నుంచి ఈ నెల 18వ తేదీ నుండి 20వ తేదీ వరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ పి.సుధాకర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోస్టుకు బి.ఎల్. ఐ. ఎస్. సి. / ఎం. ఎల్. ఐ. ఎస్. సి. పూర్తి చేసిన అభ్యర్థులు అర్హులని తెలిపారు.

## కేంద్రీయ విద్యాలయ తాత్కాలికి బిల్డింగ్ పరిశీలన



సూర్యాపేట డిసెంబర్ 17(వుదయం) సూర్యాపేట ఆర్డిఓ కార్యాలయం సఖి కేంద్రాలను జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధరణి పెండింగ్ దరఖాస్తులు త్వరగా పరిష్కరించాలని అన్నారు. ఆర్డీవో కార్యాలయంలోని ఎన్నికల సెల్ ను పరిశీలించి సిబ్బందికి ఫారం 6,7,8 లపై సూచనలు చేశారు. కేంద్రీయ విద్యాలయ ఏర్పాటు కొరకు ఎస్వీ డిగ్రీ కళాశాల లో తాత్కాలిక బిల్డింగ్ ని పరిశీలించారు. సఖి కేంద్రాన్ని తనిఖీ చేసి గృహించకు గురైన మహిళలకు సంబంధించి ఎన్ని కేసులు నమోదయ్యాయో ఎంతమందికి న్యాయ సలహాలు అందించారు తెలుసుకొని రిజిస్టర్ ను పరిశీలించారు. సఖి కేంద్రం ద్వారా 1288 కేసులు నమోదు కాగా 981 కేసులు పరిష్కరించడం జరిగిందని 37 కేసులు విచారణలో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ వేణుమాధవ్ ఎస్వీ కళాశాల ప్రిన్సిపల్ వెంకటేష్, సఖి కేంద్రం పరిపాలన అధికారి శైలజ కేర్ వర్కర్ సుజాత పారామెడికల్ సిబ్బంది మానస తదితరులు పాల్గొన్నారు.

# విద్యాశాఖ లోని సమగ్ర శిక్షా ఉద్యోగుల సమ్మె 8వ రోజుకు చేరింది.



చెన్నరావుపేట డిసెంబర్17(వుదయం ప్రతినిధి): ఈరోజు హనుమకొండ లోని ఏకశిలా పార్క్ దగ్గర ల సమ్మె శిబిరంలో తెలంగాణ సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు దుండిగల్ యాదగిరి పాల్గొని మాట్లాడుతూ ఈరోజు తో 8 రోజులుగా ఏం ఈ ఒ మరియు డి ఈ ఓ కార్యాలయ ము మూతపడ్డాయి, విద్యాశాఖ అడ్మినిస్ట్రేషన్ పూర్తిగా స్థంభించినది మరియు కె జి బి వి యు అర్ ఎస్. భవిత పాఠశాలలో బోధన బంద్ ఐనది , పాఠశాల విద్యావ్యవస్థ అడ్మినిస్ట్రేషన్ ఆన్లైన్ పనులు కుంటుపడుతున్నది. ప్రభుత్వం స్పందించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత సంవత్సరం 13-09-2023 న హన్మకొండలోని ఏకశీల పార్క్ దీక్ష శిబిరంలో ఇచ్చిన హామీ మేరకు సమగ్ర శిక్షా ఉద్యోగులను రెగ్యులర్ చెయ్యాలని, తక్షణమే పే స్కెల్ అమలు చెయ్యాలని, రీ ఎంగేజ్ విధానం తొలగించి ఉద్యోగ భద్రత కల్పించాలని, ప్రభుత్వ నియామకలలో వెయిటేజ్ కల్పించాలని, హెల్త్ ఇన్సూరెన్స్, ఎక్స్గ్రెషియా కల్పించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికి అయినా ప్రభుత్వం స్పందించి సంఘ నాయకులను పిలిచి సమస్యలు పరిష్కారం చేయ్యాలని, తక్షణమే పే స్కెల్ అమలు చేస్తామని అసెంబ్లీలో ప్రకటన చేయ్యాలి. లేనిచో మా సమస్యలు తీర్చే వరకు సమగ్ర శిక్షా ఉద్యోగుల సమ్మె కొనసాగుతది అని అన్నారు. త్వరగా ప్రభుత్వం స్పందించి వెంటనే సమగ్ర శిక్షా ఉద్యోగులని రెగ్యులర్ చేయాలి డిమాండ్ చేశారు. సమగ్రశిక్షా అభియాన్ జిల్లా ప్రెసిడెంట్ దోనికేల శ్రీధర్ గౌడ్, హనుమకొండ జిల్లా అధ్యక్షులు షఫీ, యూనియన్ నాయకులు రమాదేవి రమేష్, ఆనందం, స్వాతి, మనోజ, యాదగిరి, రాజు,సురేష్,స్వామి,బాలు,[illegible] స్వప్న,,చారి వెంకన్న,రాజేష్,శ్రీనివాస్ రాము,సాగారిక,సమగ్ర శిక్షా ఉద్యోగులు అందరు ఉన్నారు

## సంగారెడ్డి సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి



నారాయణఖేడ్, డిసెంబర్17(వుదయం ప్రతినిధి): సమగ్ర శిక్ష ఉద్యోగులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని బీజ్జెపీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి డిమాండ్ చేశారు. కలెక్టర్ కార్యాలయం ముందు సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మెకు మంగళవారం మద్దతు తెలిపారు. ఆమె మాట్లాడుతూ ఉద్యోగులను వెంటనే రెగ్యులర్ చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు పోచారం రాములు, వెంకట నరసింహారెడ్డి, కసినివాసు, ద్వారకా రవి పాల్గొన్నారు.

## రైతులకు సంకెళ్ళా వేసిన నియంత రేవంత్...

### : డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్



కుత్బుల్లాపూర్, డిసెంబర్ 17,(వుదయం ప్రతినిధి ),బి అర్ ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు ఎమ్మెల్యే కేపీ వివేకానంద, ఎమ్మెల్సీ శంభిపూర్ రాజు ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలలో భాగంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రగతినగర్ లోని అంబేద్కర్ విగ్రహానికి నిజాంపేట్ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, కార్పొరేటర్లు బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, లగచర్ల రైతుల గోసలు వినతిపత్రం రూపంలో సమర్పించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వికారాబాద్ జిల్లా లగచర్ల గ్రామంలో వారిని ఇబ్బందులు పెట్టి సంకెళ్లు వేసి జైలుకు పంపడం అన్యాయం మని కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పట్ల నియంతలా వ్యవహరిస్తుందని గిరిజన రైతులను అక్రమంగా అరెస్ట్ సంఘటనలు మళ్లీ భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రములో ఎక్కడ పునరావృతం కాకుండా చూసే బాధ్యత ప్రభుత్వం మీద ఉందని తక్షణమే లగచర్ల రైతులను జైలు నుంచి విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎం సి కార్పొరేటర్లు గాజుల సుజాత, బాలాజీ నాయక్, బొర్రా దేవి చందు ముదిరాజ్, కో ఆప్షన్ సభ్యులు చంద్రగిరి జ్యోతి సతీష్, ఉద్యమ నాయకులు, మహిళా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆశ్రమంలో మహా మృత్యుంజయ హెూమం

జహీరాబాద్, డిసెంబర్17(వుదయం ప్రతినిధి): జహీరాబాద్ నియోజకవర్గం ఝరాసంగం మండల పరిధిలోని బర్దిపూర్ ఆశ్రమంలో విశ్వ మానవ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో మంగళవారం మృతుంజయ హెూమం, పూర్ణాహుతి నిర్వహించారు. అత్యంత క్రతువుగా సాగిన మృతుంజయ యాగం వైదిక మంత్రాలచే ఘనంగా నిర్వహించారు.




# బిజినెస్



## మరోసారి తగ్గిన బంగారం ధర..

బంగారం, వెండి ధరలు నిత్యం మారుతూనే ఉంటాయి. ఒకరోజు పెరిగితే, మరో రోజు తగ్గుతుంటాయి. తాజాగా దేశంలో బంగారం, వెండి ధరలు క్రమంగా తగ్గుముఖం పడుతున్నాయి. దీంతో కొనేందుకు ఇదే మంచి సమయం అని నిపుణులు చెబుతున్నారు. మంగళవారం దేశ వ్యాప్తంగా నమోదైన ధరలు ఎలా ఉన్నాయో ఓసారి చూద్దాం. బంగారం ప్రియులకు గుడ్ న్యూస్ వచ్చింది. కొంతకాలంగా పెరుగుతూ దడ పుట్టించిన బంగారం ధరలు, ఎట్టకేలకు దిగివస్తున్నాయి. వరుసగా మూడు రోజులుగా తగ్గుతోంది. దీంతో బంగారం కొనేందుకు సరైన సమయం ఇదేనని నిపుణులు చెబుతున్నారు. ఇవాళ మంగళవారం రూ. 10 మేరకు బంగారం ధర తగ్గింది. దేశంలో వివిధ నగరాల్లో బంగారం ధరలు ఎలా ఉన్నాయో ఓసారి చూద్దాం. ఢిల్లీలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 71,540గా ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 78,030గా నమోదైంది. ఇక కోల్‌కతాతో పాటు చెన్నై, ముంబై, బెంగళూరు, హైదరాబాద్, విశాఖపట్నం, విజయవాడలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 71,390గా నమోదవ్వగా, 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 77,880గా ఉంది. మరోవైపు వెండి కూడా బంగారం బాటలో నడుస్తోంది. గత రెండు రోజులుగా వెండి రేట్లు భారీగా తగ్గాయి. హైదరాబాద్, కేరళ, చెన్నైలో కిలో వెండి రూ. 99,900లుగా నమోదవ్వగా.. ఢిల్లీ, కోల్‌కతా, బెంగళూరు, ముంబైలో కేజీ వెండి ధర రూ. 92,400లుగా కొనసాగుతోంది.



## 20 నుంచి ఎస్‌బిఐ మెగా ప్రాపర్టీ షో

ప్రభుత్వ రంగంలోని అతి పెద్ద విత్త సంస్థ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) మెగా ప్రాపర్టీ షోను నిర్వహించనున్నట్లు తెలిపింది. సోమవారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆ సర్కిల్ చీఫ్ జనరల్ మేనేజర్ రాజేష్ కుమార్ మాట్లాడుతూ.. నగరంలోని హైటెక్స్‌లో డిసెంబర్ 20, 21, 22 తేదిల్లో ప్రాపర్టీ షోను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. గృహ రుణాల్లో ఎస్‌బిఐ మార్కెట్ లీడర్‌గా ఉందన్నారు. హైదరాబాద్ సర్కిల్‌లో 2024 నవంబర్ 30 నాటికి ఎస్‌బిఐ రూ. 66,249 కోట్ల గృహ రుణ పోర్టుపోలియో కలిగి ఉందన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి నవంబర్ కాలంలో రూ. 14,578 కోట్ల గృహ రుణాలు, రూ. 5,732 కోట్ల టాప్‌అప్ రుణాలు జారీ చేశామన్నారు. మెగా ప్రాపర్టీ షోలో 50 పైగా పెద్ద బిల్డర్లు తమ ప్రాపర్టీలను ప్రదర్శన, విక్రయానికి అందుబాటులో ఉంటాయన్నారు. సొంతింటి కలను నెరవేర్చుకోవాలనుకునే వారికి మూడు రోజుల పాటు జరిగే ప్రాపర్టీ షో గొప్ప అవకాశమన్నారు.

## పదేళ్లలో రూ.12 లక్షల కోట్ల రుణాలు మాఫీ

రెక్కాడితే కానీ డొక్కాడని పేదలు, చాలీచాలని జీతాలతో బతుకు బండిని లాగుతున్న మధ్యతరగతి జీవులు చెల్లించాల్సిన రుణ బకాయిలను బ్యాంకులు ముక్కు పిండి మరీ వసూలు చేస్తాయి. నోటీసులు జారీ చేస్తూ వారిని భయపెడుతుంటాయి. అప్పు తీర్చడం ఆలస్యమైతే తట్టా బుట్టా బయట పడేసి ఇంటి నుండి గెంటేస్తాయి. ఆస్తులు జప్తు చేసి నిలువ నీడ లేకుండా చేస్తాయి. అదే బడా బాబులైతే.. చూసీ చూడనట్లు వ్యవహరిస్తాయి. వందల కోట్ల అప్పులు ఎగవేసి దేశం వదిలి పారిపోతున్నా ఏమీ ఎరగనట్లే మిన్నకుండి పోతాయి. చివరికి వాటిని రానిబాకీల పద్దులో వేసి, రుణాలు మాఫీ చేసి చేతులు దులుపుకుంటాయి. 2014-15, 2023-24 ఆర్థిక సంవత్సరాల మధ్య కాలంలో.. అంటే గత పది సంవత్సరాలలో దేశంలోని వాణిజ్య బ్యాంకులు మాఫీ చేసిన రుణాల విలువ అక్షరాలా రూ. 12.3 లక్షల కోట్లు. వీటిలో 53 శాతం (రూ. 6.5 లక్షల కోట్లు) రుణాలను గత ఐదు సంవత్సరాల కాలంలోనే (2019-20, 2023-24 మధ్య) ప్రభుత్వ రంగ బ్యాంకులు మాఫీ చేశాయి. పార్లమెంటులో సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానంగా ప్రభుత్వం ఈ వివరాలు అందజేసింది. 2018-19 ఆర్థిక సంవత్సరంలో బ్యాంకింగ్ రంగం మాఫీ చేసిన రుణాలు గరిష్ట స్థాయి అంటే రూ. 2.4 లక్షల కోట్లుగా నమోదయ్యాయి. 2015లో ఆస్తుల నాణ్యతా సమీక్ష ప్రారంభమైన తర్వాత ఈ స్థాయిలో రుణాలు రద్దు కావడం ఆ సంవత్సరమే జరిగింది. 2023-24లో అత్యల్పంగా రూ. 1.7 లక్షల కోట్ల రుణాలను బ్యాంకులు మాఫీ చేశాయి. ఆ సమయంలో బ్యాంకులకు రావాల్సిన రుణ బకాయిల మొత్తం




రూ. 165 లక్షల కోట్లు. అందులో కేవలం ఒక శాతం మాత్రమే రద్దయింది. బ్యాంకింగ్ రంగ ఇంక్రిమెంటల్ రుణంలో ప్రభుత్వ బ్యాంకులు ప్రస్తుతం 51 శాతం వాటాను కలిగి ఉన్నాయి. 2022-23లో ఈ వాటా 54 శాతంగా ఉంది. 2020-2024 మధ్యకాలంలో అత్యధిక రుణాలు మాఫీ చేసిన బ్యాంకుల్లో ఎస్‌బిఐ మొదటి స్థానంలో ఉంది. ఆ దిగ్గజ బ్యాంక్ రూ. 1,46,652 కోట్ల రుణాలను రద్దు చేయగా.. చేస్తే పంజాబ్ నేషనల్ బ్యాంక్ రూ. 82,449 కోట్లు, యూనియన్ బ్యాంక్ రూ. 82,323 కోట్లు, బ్యాంక్ ఆఫ్ బరోడా రూ. 77,177 కోట్లు, బ్యాంక్ ఆఫ్ ఇండియా రూ. 45,467 కోట్ల రుణాల మాఫీతో తర్వాతి స్థానాలలో నిలిచాయి. ఈ సంవత్సరం సెప్టెంబర్ 30వ తేదీ నాటికి ప్రభుత్వ, ప్రైవేటు బ్యాంకుల స్థూల పారు బకాయిలు వరుసగా రూ. 3,16,331 కోట్లు, రూ. 1,34,339 కోట్లుగా ఉన్నట్లు రిజర్వ్‌బ్యాంక్ తెలిపిందని ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి చెప్పారు. ఇది మొత్తం పారు బకాయిలలో వరసగా 3.01 శాతం, 1.86 శాతంగా ఉన్నదని వివరించారు.



## 100 బిలియన్ డాలర్లకంటే కిందికి అంబానీ, అదానీ..

భారత కుబేరులు ముకేశ్ అంబానీ, గౌతం అదానీ ఇద్దరూ వంద బిలియన్ డాలర్ల క్లబ్ నుంచి బయటకు వచ్చేశారు. అంబానీ ఎనర్జీ, రిటైల్ వ్యాపారాల ప్రదర్శన అనుకున్నంతగా లేకపోవడం కూడా ఈ క్లబ్ నుంచి బయటకు రావడానికి ఒక కారణమని బ్లూమ్‌బర్గ్ తెలిపింది. జులైలో అంబానీ సంపద దాదాపు 120.8 బిలియన్ డాలర్లకు చేరుకుంది. అదే సమయంలో అంబానీ తన కుమారుడు అనంత్ వివాహానికి దాదాపుగా 600 మిలియన్ డాలర్లు ఖర్చు చేశారు. అంబానీ ఇటీవల డిజిటల్ ప్లాట్‌ఫాంలు, రిటైల్ బ్రాండ్లపై దృష్టి సారించారు. రిటైల్ వ్యాపారంలో ఇటీవల వృద్ధి, లాభాలు మందగించాయి. ఇక, అదానీ విషయానికి వస్తే భారతీయ అధికారులకు ముడుపుల వ్యవహారంలో అమెరికాలో కేసు నమోదైన తర్వాత అదానీ సంపదలో క్షీణత మొదలైంది. జూన్‌లో అదానీ సంపద 122.3 బిలియన్ డాలర్లకు చేరుకుంది. అయితే, అమెరికా ఆరోపణలు, కేసులు, అంతకుముందు హిండెన్‌బర్గ్ నివేదిక నేపథ్యంలో అదానీ సామ్రాజ్యానికి సవాళ్లు ఎదురయ్యాయి. ఫలితంగా ఆయన సంపద 100 బిలియన్ డాలర్ల లోపునకు పడిపోయింది.

## కస్టమర్స్ బీ అలర్ట్ .. వాటిని నమ్మొద్దు




ఇటీవల ఎస్‌బిఐ నుండి వస్తున్నట్లుగా కస్టమర్లకు ఫేక్ మెసేజ్‌లు, ఫేక్ వీడియోలు వస్తున్నాయి. పెద్దఎత్తున రిటర్నులు.. అంటూ స్టేట్ బ్యాంక్ టాప్ మేనేజ్‌మెంట్ చెబుతున్నట్లు వీడియోలు సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతున్నాయి. దీనిపై ప్రభుత్వ రంగ బ్యాంక్ ఎస్‌బీఐ స్పందించింది. ఇవన్నీ కేవలం నకిలీ వీడియోలు అంటూ స్పష్టం చేసింది. ఈమేరకు 'ఎక్స్' వేదికగా ప్రజలను అప్రమత్తం చేస్తూ ఎస్‌బిఐ ఓ పోస్టును విడుదల చేసింది. "బ్యాంక్ మేనేజ్‌మెంట్‌కు చెందిన వ్యక్తులంటూ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్న డీప్ ఫేక్ వీడియోలు నమ్మొద్దు. ఆ వీడియోలో పేర్కొన్న పథకాలతో బ్యాంక్‌కు గానీ, బ్యాంక్ అధికారులకు గానీ ఎలాంటి సంబంధం లేదు. ఈ వీడియోలో ఫలానా పథకంలో పెట్టుబడి పెట్టండంటూ ప్రజలకు సలహా ఇస్తున్నారు. ఇలాంటి అవాస్తవమైన, అసాధారణ రాబడి ఇచ్చే వాగ్దానాలు ఎస్‌బీఐ చేయదు. ఇలాంటి మోసాల బారిన పడకుండా ప్రజలంతా అప్రమత్తంగా ఉండండి" అంటూ 'ఎక్స్' వేదికగా పోస్ట్ చేసింది.

# జాతీయం – అంతర్జాతీయం

## రాజ్యాంగ హక్కులపై ఉద్దేశపూర్వక దాడ



న్యూఢిల్లీ : దేశంలో రాజ్యాంగ హక్కులపై ఉద్దేశపూరిత దాడి జరుగుతోందని సిపిఎం రాజ్యసభ నేత బికాష్ రంజన్ భట్టాచార్య విమర్శించారు. రాజ్యాంగానికి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా సోమవారం రాజ్యసభలో జరిగిన ప్రత్యేక చర్చలో ఆయన మాట్లాడారు. దేశ ప్రధాని ఆలయానికి శంకుస్థాపన చేసేందుకు వెళ్లి రాజ్యాంగ ప్రాథమిక విలువలపై దాడి చేశారని అన్నారు. లౌకిక, ప్రజా స్వామ్య రాజ్యాంగంపై ప్రమాణం చేసిన ప్రధాని ఎప్పుడూ వెళ్లి గుడికి శంకుస్థాపన చేయలేరని అన్నారు. 2014 నుంచి రాజ్యాంగ హక్కులపై ఉద్దేశపూర్వక దాడి జరుగుతోందని పేర్కొన్నారు. గతంలో 1975 ఎమర్జెన్సీ సమయంలో దాడి జరిగిందని, ఎమర్జెన్సీ విధించిన వ్యక్తే ఆ తరువాత తన తప్పును అంగీకరించారని గుర్తు చేశారు. కానీ ఇప్పుడు ఎమర్జెన్సీ విధించకుండానే దాడి చేస్తున్నారని, పైగా దాన్నే ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. సమాజంలోని అట్టడుగు వర్గాలకు కూడా న్యాయం లభించినప్పుడే రాజ్యాంగం సక్రమంగా అమలవుతుందని స్పష్టం చేశారు. 1970 నాటి జాతీయీకరణ ప్రక్రియ దేశ ప్రజలకు ఆర్థిక భద్రత కల్పించడానికి ఒక ముఖ్యమైన అడుగు అని పేర్కొన్నారు. దేశ రాజ్యాంగాన్ని ఎప్పుడూ వ్యతిరేకించే వాళ్లే ఆర్ఎస్ఎస్‌ను నిర్వహిస్తారని ఆయన విమర్శించారు. జాతీయ జెండాను, అశోకచక్రాన్ని వ్యతిరేకించిన వారు ఆర్ఎస్ఎస్ నేతృత్వంలోని గ్రూపు అని, స్వాతంత్ర్య పోరాటంలో బ్రిటీష్ వారికి అండగా నిలిచారని అన్నారు. భారత రాజ్యాంగం ఆమోదం పొందితే, దానిని తగలబెట్టింది ఆర్ఎస్ఎస్ అని గుర్తు చేశారు. రాజ్యాంగంపై తన వ్యతిరేకతను ఆర్ఎస్ఎస్ బాహాటంగానే వ్యక్తం చేసిందన్నారు. భారత రాజ్యాంగం మనుస్మృతిపై ఆధారపడి లేదన్నది ఆర్ఎస్ఎస్ అభ్యంతరమని పేర్కొన్నారు. రాజ్యాంగంలో మహిళలకు ఓటు హక్కు కల్పించడాన్ని కూడా ఆర్ఎస్ఎస్ వ్యతిరేకించిందని గుర్తు చేశారు. గతంలో ఆర్ఎస్ఎస్ నాయకులు రాజ్యాంగానికి వ్యతిరేకంగా ఉన్నారని రాజ్యాంగ పరిషత్‌లో జరిగిన చర్చల్లో స్పష్టమైందని తెలిపారు.

## సిరియాపై ట్రంప్‌తో నెతన్యాహు చర్చలు

గాజా : సిరియాలోని పరిణామాలపై, గాజాలో హమాస్ చెరలోని బందీల విడుదలపై ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహు, అమెరికా అధ్యక్షుడుగా ఎన్నికైన ట్రంప్‌తో ఆదివారం చర్చించారు. శనివారం రాత్రి కూడా ట్రంప్‌తో మాట్లాడినట్లు నెతన్యాహు తెలిపారు. సిరియాతో ఘర్షణ పడాలని తాము అనుకోవడం లేదని నెతన్యాహు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సిరియా నుండి ఎదురయ్యే ముప్పును భగం చేయడానికే తాము చర్యలు తీసుకుంటున్నామని చెప్పుకున్నారు. మరోపక్క సిరియాలోని రెబెల్ గ్రూపు హయత్ తహ్రీర్ అల్ షామ్ (హెచ్‌టిఎస్) గ్రూపుతో దౌత్య సంబంధాలు నెలకొల్పినట్లు బ్రిటన్ విదేశాంగ మంత్రి ప్రకటించారు. హెచ్‌టిఎస్‌తో సంబంధాలు పెట్టుకున్నట్లు అమెరికా విదేశాంగ మంత్రి కూడా శనివారం ప్రకటించారు. అలాగే సిరియన్లకు 63 మిలియన్ల డాలర్ల (50మిలియన్ల పౌండ్లు) సాయాన్ని అందచేస్తున్నట్లు బ్రిటన్ ప్రకటించింది. దశాబ్ద కాలంగా సిరియాలో సాగిన అంతర్యుద్ధానికి ప్రజలు తీవ్రంగా బలయ్యారు. దేశ మౌలిక సదుపాయాల వ్యవస్థ కకావికలమైంది. పెద్ద సంఖ్యలో ప్రజలు నిర్వాసితులయ్యారు. చాలామంది దేశం విడిచి వెళ్ళిపోయారు. ఇటువంటి పరిస్థితుల్లో సిరియన్లకు ఎంతగానో అవసరమైన మానవతా సాయం కింద ఈ మొత్తాన్ని అందచేస్తున్నట్లు బ్రిటన్ ప్రకటించింది. ప్రజల ఆహారం, వసతి, అత్యవసర ఆరోగ్య సంరక్షణతో సహా 10లక్షల మందికి పైగా ప్రజలకు తక్షణ సాయంగా 30మిలియన్ల పౌండ్లు అందుతుందని తెలిపింది. మరో 10మిలియన్ల పౌండ్లు పొరుగుదేశాల్లోని సిరియన్లకు



సాయంగా లెబనాన్‌లోని ప్రపంచ ఆహార కార్యక్రమానికి అందచేయనున్నారు. మరో 10మిలియన్ల పౌండ్లు జోర్డాన్‌కు అందనుంది.

గోలన్ హైట్స్ సరిహద్దులను విస్తరించాలని ఇజ్రాయిల్ భావిస్తోందని టర్కీ విమర్శించింది. ఇందుకోసం ఆదివారం ఒక ప్రణాళికను ఆమోదించారని, దాని ప్రకారం గోలన్ హైట్స్ నగరాల్లోని జనాభాను రెట్టింపు చేయాలని భావిస్తున్నారని పేర్కొంది. అదే గనుక జరిగితే బషర్ ప్రభుత్వ కూల్చివేత తర్వాత సిరియాలో సుస్థిరత నెలకొనడానికి తీసుకునే చర్యలకు ఎదురు దెబ్బ తగులుతుందని విమర్శించింది.

## రైతుల ట్రాక్టర్ మార్చ్

న్యూఢిల్లీ : కేంద్ర ప్రభుత్వం తమ డిమాండ్‌లను నెరవేర్చాలంటూ రైతులు చేపట్టిన ఆందోళన కొనసాగుతోంది. పంజాబ్–హర్యానా మధ్యనున్న శంభూ సరిహద్దులో రైతులు తమ ఆందోళన కొనసాగిస్తున్నారు. రైతులు ఢిల్లీ లోపలికి ప్రవేశించకుండా భద్రతా బలగాలు అడ్డుకుంటుండటంతో.. వారు అక్కడే మకాం వేసి ఆందోళన చేస్తున్నారు. సోమవారం పంజాబ్ నుంచి రైతులు ర్యాలీగా ట్రాక్టర్‌లపై శంభూ బోర్డర్‌కు బయలుదేరారు. ఈ నేపథ్యంలో భద్రతా బలగాలు శంభూ సరిహద్దులో భద్రతను కట్టుదిట్టం చేశాయి. రైతులు ఢిల్లీ లోపలికి ప్రవేశించకుండా బారికేడ్లను మరింత పెంచారు. పంటకు కనీస మద్దతు ధర సహా పలు డిమాండ్‌ల పరిష్కారం కోసం ఢిల్లీ సరిహద్దుల్లో రైతులు ఆందోళన చేస్తున్నారు. కానీ కేంద్ర సర్కారు మాత్రం వారి ఆందోళనను పట్టించుకోవడం లేదు. పైగా పోలీసులతో వారిపై దాడి చేయిస్తోంది. కేంద్రం తీరుకు నిరసనగా ఈ నెల 18న పంజాబ్‌లో రైల్‌రోకో నిర్వహించనున్నట్లు రైతులు ఇప్పటికే హెచ్చరించారు. హర్యానాలో నిరసనలు తెలుపుతున్న రైతు సంఘాల ఆధ్వర్యాన రైతులు సోమవారం అంబాలాలో ట్రాక్టర్ మార్చ్ నిర్వహించారు. ఖనౌరి, శంభు సరిహద్దులు వద్ద రైతులు క్రమశిక్షణ, పట్టుదలతో ఆందోళన చేస్తున్నారు. తమపై దాడి చేస్తున్న కేంద్ర ప్రభుత్వం, హర్యానా రాష్ట్ర ప్రభుత్వాలపై ధ్వజమెత్తారు. రైతులు తమ ట్రాక్టర్లపై జాతీయ త్రివర్ణ పతాకాలను, తమ సంఘాల జెండాలతో కట్టి ముందుకు సాగారు. అంబాలా రోడ్లకు ఒకవైపున ప్రజలు రాకపోకలు సాగించడంతో రెండు మార్గాల్లో ట్రాఫిక్ అంతరాయం లేకుండా ఉంది.

## ఢిల్లీ ఎన్నికల్లో సిపిఎం పోటీ

న్యూఢిల్లీ : రానున్న ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో రెండు స్థానాలు (కరావాల్ నగర్, బాదర్‌పూర్) నుంచి సిపిఎం పోటీ చేయనుంది. ఈ మేరకు ఢిల్లీ సిపిఎం రాష్ట్ర కమిటీ నిర్ణయం తీసుకుంది.

ఈ రెండు స్థానాలకు అభ్యర్థులను ఎంపిక చేసింది. కరావాల్ నగర్ నుంచి సిపిఎం అభ్యర్థిగా ప్రముఖ న్యాయవాది, గుర్తింపు పొందిన సామాజిక కార్యకర్త అశోక్ అగర్వాల్ పోటీ చేయున్నారు. అశోక్ అగర్వాల్ తాను వేసిన వివిధ పిటీషన్ల ద్వారా ప్రభుత్వ పాఠశాల ప్రవేశాల్లో అవకతవకలు, కనీస సౌకర్యాల లేమిని నివారించగలిగారు. అశోక్ అగర్వాల్ పిటీషన్ల కారణంగానే




ప్రైవేట్ పాఠశాలల్లో 20 శాతం సీట్లు పేద కుటుంబాలకు చెందిన విద్యార్థులకు లభించాయి. గుర్తించిన 47 ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఇడబ్ల్యూఎస్ కేటగిరి కింద 10 శాతం ఇన్‌పేషంట్లను, 25 శాతం అవుట్ పేషంట్లకు చికిత్స అందిస్తున్నారు. బాదర్‌పూర్ నుంచి జగదీష్ చాంద్ శర్మను సిపిఎం పోటీకి నిలిపింది. మీఠాపూర్‌కు చెందిన జగదీష్ ఈ ప్రాంతంలో జరిగిన అన్ని ప్రజా పోరాటాల్లోనూ ముందున్నారు. ఈ ప్రాంతంలో ఒక ప్రధాన భాగాన్ని 'ఓ' జోన్‌లో ఉంచడానికి ఢిల్లీ డెవలప్‌మెంట్ అథారిటీ (డిడిఎ) నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. ఇలాంటి నిర్ణయంతో నిర్మాణ పనులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయని, మొత్తంగా ఈ ప్రాంత అభివృద్ధిపై ప్రభావం చూపుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అక్రమంగా ఏర్పాటు చేసిన జీన్స్ డైయింగ్ యూనిట్లు, ల్యాండ్ మాఫియాకు వ్యతిరేకంగా జరిగిన పోరాటాలకు నాయకత్వం వహించారు.

## డ్రగ్స్‌తో అంధకారంలో యువత భవితవ్యం



న్యూఢిల్లీ : మాదకద్రవ్యాల వినియోగం వల్ల తీవ్రమైన సామాజిక ఆర్థిక, మానసిక దుష్ప్రభావాలు కలుగుతాయని, దీనివల్ల యువత భవితవ్యం మసకబారుతుందని సుప్రీంకోర్టు హెచ్చరించింది. దేశంలోని యువతలో మాదకద్రవ్యాల వినియోగం పెరుగుతుండడంపై సుప్రీంకోర్టు తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. సవాళ్లను ఎదుర్కొనలేక, ఒత్తిళ్లను తట్టుకోలేక కూల్‌గా వుండేందుకు దీన్ని వాడుతున్నారంటూ వ్యాఖ్యానించారు. సముద్ర మార్గాల ద్వారా పాకిస్తాన్ నుండి భారత్‌లోకి హెరాయిన్ అక్రమ రవాణా చేస్తున్న డ్రగ్ ట్రాఫికింగ్ నెట్‌వర్క్‌తో ప్రమేయముందంటూ నిందితుడు అంకుశ విపన్ కపూర్‌పై జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఎ) విచారణను సమర్థిస్తూ జస్టిస్ నాగరత్న, జస్టిస్ కోటీశ్వర్ సింగ్‌లతో కూడిన బెంచ్ ఈ వ్యాఖ్యలు చేసింది. తల్లిదండ్రులు, సమాజం, ప్రభుత్వం ఇలా అన్ని వర్గాల నుండి కూడా సమిష్టి కృషి వుండాలని, అప్పుడే ఈ సామాజిక రుగ్మతను రూపుమాపగలమని కోర్టు పేర్కొంది. మాదకద్రవ్యాల వినియోగానికి అడ్డుకట్ట వేసేందుకు చర్యలు తీసుకోవాలంటూ జాతీయ లీగల్ సర్వీసెస్ అథారిటీ (నల్సా)కు మార్గదర్శకాలు జారీ చేసింది. విద్య, ఉద్యోగాల్లో అన్ని రకాలుగా ఒత్తిడి పెరిగిపోవడం, సాంస్కృతిక ప్రభావాలు వంటివన్నీ ఈ ప్రమాదకరమైన జీవన శైలికి కారణాలవుతున్నాయని పేర్కొంది. సవాళ్లను ఎదుర్కొనడానికి భయపడి ఇలా మాదకద్రవ్యాలను ఆశ్రయించి తప్పించుకుని తిరిగే విధానానికి యువత బానిసలవడం విచారకరమని పేర్కొంది.

## గాయంపై ఉప్పు చల్లుతున్నారు



కొచ్చి : ఈ ఏడాది కేరళలోని వయనాడ్‌లో కొండ చరియలు విరిగిపడటంతో భారీగా ప్రాణ, ఆస్తినష్టం సంభవించింది. ఆ సమయంలో భారత వైమానిక దళం (ఐఎఎఫ్) రెస్క్యూ ఆపరేషన్ నిర్వహించినందుకు నిధులు చెల్లించాలని కేంద్రం డిమాండ్ చేయడంపై కేరళ ఆర్థికమంత్రి కె.ఎన్ బాలగోపాల్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వయనాడ్ విపత్తు వల్ల రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందులు పడుతుంటే%ొ% ఐఎఎఫ్ దళాలకు నిధులు చెల్లించాలని కేంద్రం డిమాండ్ చేయడం గాయాలపై ఉప్పు రుద్ది నట్టుగా ఉందని అన్నారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 'విపత్తు సహాయం కింద కేరళ రాష్ట్రానికి నిధులు ఇస్తామని కేంద్రం వాగ్ధానం చేసింది. ఆ నిధులను అందించడంలో బిజెపి ప్రభుత్వం విఫలమైంది. వయనాడ్ ప్రకృతి విపత్తుకి ఆర్థిక సహాయాన్ని ఇవ్వాలని కేంద్రాన్ని డిమాండ్ చేస్తూ వయనాడ్ ఎంపి ప్రియాంక గాంధీతోపాటు పలువురు కాంగ్రెస్, సిపిఐ (ఎం) ఎంపీలు పార్లమెంటు వెలుపల ఇటీవల నిరసన తెలిపారు. ఈ నేపథ్యంలో కేంద్ర పెట్రోలియం అండ్ నేచురల్ గ్యాస్ శాఖ సహాయ మంత్రి సురేష్ గోపి, మాజీ కేంద్ర మంత్రులు వి మురళీధరన్, రాజీవ్ చంద్రశేఖర్ కేరళ ప్రభుత్వంపై ఆరోపణలు చేశారు. ప్రకృతి విపత్తులలో రెస్క్యూ ఆపరేషన్ బృందాలైన ఐఎఫ్ %-% ఎంసిసిలకు, వాటి ఖర్చుల రీయంబర్స్‌మెంట్ రాష్ట్ర ప్రభుత్వాలే చెల్లిస్తాయని, విజయన్ ప్రభుత్వం నిధులు ఎందుకు చెల్లించడంటూ ఎక్స్‌లో పోస్టులు పెట్టారు. దీనిపై కేరళ ఆర్థిక మంత్రి బాలగోపాల్ స్పందించారు. ఈ ఏడాది అక్టోబర్ 22న ఎయిర్‌లిఫ్ట్ ఛార్జీల చెల్లింపులు అంశం పరిష్కరించాలని కోరుతూ గవర్నర్ కార్యాలయానికి లేఖ రాశామని పేర్కొన్నారు.

## మెజారిటీ' వ్యాఖ్యపై చర్య

### వ్యక్తిగతంగా హాజరై వివరణ ఇవ్వండి

న్యూఢిల్లీ : వివాదాస్పద వ్యాఖ్యల నేపథ్యంలో వ్యక్తిగతంగా హాజరు కావాలంటూ అలహాబాద్ హైకోర్ట్ న్యాయమూర్తి జస్టిస్ శేఖర్ కుమార్ యాదవ్‌కు సుప్రీంకోర్టు కొలీజియం సమన్లు జారీ చేసింది. ఈ నెల ప్రారంభంలో జరిగిన ఓ కార్యక్రమంలో శేఖర్ కుమార్ యాదవ్ ప్రసంగిస్తూ 'మెజారిటీ అభీష్టం' మేరకే దేశం పని చేస్తుందని వ్యాఖ్యానించారు. దీనిపై స్పందించిన సుప్రీంకోర్టు కొలీజియం ఆయనకు సమన్లు జారీ చేస్తూ వ్యక్తిగతంగా హాజరై వివరణ ఇవ్వాలని ఆదేశించింది. ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని కొలీజియం మంగళవారం సమావేశమై ఈ అంశంపై చర్చిస్తుందని తెలిసింది. ఈ నెల 8న ప్రయాగరాజ్‌లో విహెచ్‌పి కార్యక్రమంలో జస్టిస్ యాదవ్ ప్రసంగిస్తూ ఉమ్మడి పౌరస్మృతిని సమర్థించారు. 'ఇది చట్టం. ఈ చట్టం మెజారిటీకి అనుగుణంగా పనిచేస్తుంది. కుటుంబం లేదా సమాజం కోణంలో దీనిని చూడండి. మెజారిటీ ప్రజల సంక్షేమానికి, సంతోషానికి ఏది ప్రయోజనకరమో దానినే అంగీకరించడం జరుగుతుంది' అని ఆయన చెప్పారు. జస్టిస్ యాదవ్ వ్యాఖ్యలు సామాజిక మాధ్యమాలలో వైరల్ కావడంతో పెద్ద ఎత్తున విమర్శలు చెలరేగాయి. న్యాయమూర్తి వ్యాఖ్యలు విభజనకు దారితీస్తాయని, అవి రాజ్యాంగ విరుద్ధమైనవని ప్రతిపక్షాలు మండిపడ్డాయి. యాదవ్ వ్యాఖ్యలపై మీడియాలో వచ్చిన వార్తలకు సుప్రీంకోర్టు స్పందిస్తూ అలహాబాద్ హైకోర్ట్ నుండి నివేదికను కోరింది. 'జస్టిస్ యాదవ్ ప్రసంగానికి సంబంధించి పత్రికలలో వచ్చిన వార్తలను సుప్రీంకోర్టు గమనంలోకి తీసుకుంది. దీనిపై హైకోర్టు నుండి వివరాలు కోరాము. ఈ అంశాన్ని పరిశీలిస్తున్నాము' అని సుప్రీంకోర్టు ఒక అధికారిక ప్రకటనలో తెలిపింది. జస్టిస్ యాదవ్ వ్యాఖ్యలు రాజకీయ, న్యాయ వర్గాలలో కలకలం రేపాయి. అవి న్యాయ వ్యవస్థ నిష్పాక్షికతను ఉల్లంఘిస్తున్నాయని విమర్శకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. న్యాయమూర్తిగా చేసిన ప్రమాణాన్ని యాదవ్ వ్యాఖ్యలు ఉల్లంఘిస్తున్నాయని పేర్కొంటూ న్యాయవాది ప్రశాంత్ భూషణ్, సిపిఐ (ఎం) నేత బృందాకరత్ ప్రధాన న్యాయమూర్తి ఖన్నాకు లేఖ రాశారు. జడ్జి వ్యాఖ్యలను ఖండిస్తూ బార్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా కూడా ఓ తీర్మానాన్ని ఆమోదించింది. జస్టిస్ యాదవ్ అభిశంసన కోసం రాజ్యసభలో 55 మంది ప్రతిపక్ష సభ్యులు నోటీసు ఇచ్చిన సంగతి తెలిసిందే.



## కెనడా డిప్యూటీ ప్రధాని రాజీనామా

ఒట్టావా : కెనడా డిప్యూటీ ప్రధాని క్రిస్టియా ఫ్రీలాండ్ ఆకస్మికంగా తన పదవికి రాజీనామా చేశారు. ట్రంప్ టారిఫ్‌లపై ప్రధాని జస్టిన్ ట్రూడోతో తలెత్తిన విభేదాల నేపథ్యంలో సోమవారం రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఈనాడు మన దేశం తీవ్రమైన సవాలును ఎదుర్కొంటోందని ఆమె వ్యాఖ్యానించారు. ఈ మేరకు ఆమె ఎక్స్‌లో పోస్టు పెట్టారు. కెనడాకు అత్యుత్తమమైన మార్గమేది అనే విషయంలో మనిద్దరి మధ్య గత కొద్ది వారాలుగా విభేదాలు నెలకొన్నాయని ఆమె అందులో పేర్కొన్నారు. 2013లో తొలిసారిగా పార్లమెంట్‌కు ఎన్నికైన ఫ్రీలాండ్ రెండేళ్ల తర్వాత ట్రూడో కేబినెట్‌లో చేరారు. వాణిజ్య, ఆర్థిక, విదేశాంగ మంత్రిగా కీలకమైన పదవులు నిర్వహించారు. తనను వేరే పదవికి మార్చాలని ట్రూడో భావిస్తున్నారని, ఇటువంటి తరుణంలో తాను కేబినెట్ నుండి వైదొలగడమే మంచిదనే నిర్ణయానికి వచ్చినట్లు ఆమె ఆ పోస్టులో తెలిపారు. ట్రంప్ టారిఫ్‌ల బెదిరింపులను తీవ్రంగా పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరముందని ఆర్థిక మంత్రిగా ఆమె నొక్కి చెప్పారు. రాబోయే టారిఫ్ యుద్ధానికి మనం సన్నద్ధం కావాల్సి వుందన్నారు. కెనడా ప్రధాన వాణిజ్య భాగస్వామి అయిన అమెరికాకు 75శాతం ఎగుమతులు వెళతాయి.

## విశ్వాస పరీక్షలో జర్మనీ ఛాన్సలర్ స్కోల్జ్ ఓటమి

బెర్లిన్ : జర్మనీ పార్లమెంట్‌లో సోమవారం జరిగిన విశ్వాస పరీక్షలో ఛాన్సలర్ ఓలాఫ్ స్కోల్జ్ ఓటమి చవిచూశారు. మొత్తం 733 మంది సభ్యులు ఉన్న దిగువ సభలో ఓలాఫ్ స్కోల్జ్‌కు అనుకూలంగా కేవలం 207 మంది మాత్రమే ఓటు వేశారు. వ్యతిరేకంగా 394 మంది ఓటు వేశారు. మరో 116 మంది సభ్యులు గైర్హాజరయ్యారు. దీంతో గెలవడానికి అవసరమైన 367 మెజార్టీకి స్కోల్జ్ చాలా దూరంలో నిలిచారు. నవంబర్ 6న మూడు పార్టీల కూటమి ప్రభుత్వం కుప్పకూలిన నేపథ్యంలో ఈ విశ్వాస పరీక్ష నిర్వహించారు. నవంబర్ 6న వివిధ పార్టీల నాయకులు ఏడు నెలల ముందుగానే అంటే ఫిబ్రవరి 23న పార్లమెంట్ ఎన్నికలు నిర్వహించడానికి అంగీక రించారు. స్కోల్జ్ ఓటమితో ఈ ఎన్నికలు మరింత ముందుగా జరిగే అవకాశం ఉంది. స్కోల్జ్ ఓటమితో పార్లమెంట్‌ను రద్దుచేసి ఎన్నికలను నిర్వహించాలా.. వద్దా అనేది అధ్యక్షులు ఫ్రాంక్–వాల్టర్ స్టెయిన్‌మీర్ నిర్ణయం తీసుకోనున్నారు. ఇందుకోసం అధ్యక్షుల ముందు 21 రోజుల సమయం ఉంది.

## జార్జియా రెస్టారెంట్‌లో 12 మంది భారతీయులు మృతి

గుడౌరి : జార్జియాలోని గుడౌరిలో ఒక రెస్టారెంట్‌లో 12 మంది భారతీయుల మృతదేహాలను కనుగొన్నారు. ఈ విషయాన్ని ఆ దేశంలోని భారత రాయబార కార్యాలయం వెల్లడించింది. మృతదేహాలపై లాంటి గాయాలు లేదా హింస జరిగిన ఆనవాళ్లు గుర్తించలేదని తెలిపింది. వీరంతా కార్బన్ మోనాక్సైడ్ పీల్చిన కారణంగా మరణించారని ప్రాథమిక విచారణలో తేలిందని తెలిపింది. రెస్టారెంట్‌లోని రెండో అంతస్తులో ఉన్న బెడ్‌రూమ్‌ల్లో మృతదేహాలు ఉన్నాయని వెల్లడించింది. రాత్రి విద్యుత్ సరఫరా నిలిచిపోయిన తరువాత బెడ్‌రూమ్‌లకు సమీపంలో ఉన్న పవర్ జెనరేటర్‌ను ఆన్ చేసినట్లు ప్రాథమిక విచారణలో గుర్తించినట్లు తెలిపింది. ఈ ప్రమాదంపై స్థానిక పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారని తెలిపింది. మృతి చెందిన 12 మంది భారతీయులేనని భారత రాయబార కార్యాలయం చెబుతుండగా, జార్జియా ప్రభుత్వం మాత్రం 11 మంది భారతీయులు, మరొకరు తమ దేశస్థుడని తెలిపింది. జార్జియాలోని గుడౌరి మంచు పర్వత క్రీడలకు ప్రసిద్ధి. వీటిని చూసేందుకు భారతీయులు ఎక్కువమంది అక్కడ పర్యటిస్తారు. అక్కడి రెస్టారెంట్లలోనూ భారతీయులు పని చేస్తుంటారు.

## ఢిల్లీలో పడిపోయిన గాలి నాణ్యతలు

న్యూఢిల్లీ : దేశ రాజధాని ఢిల్లీలో గాలి నాణ్యతలు పడిపోయాయి. ఇటీవలి కాలంలో గాలి నాణ్యతలు మెరుగుపడినా.. మంగళవారం నాటికి మళ్లీ గాలి నాణ్యతలు క్షీణించాయి. ఈరోజు ఉదయం 7 గంటలకు ఎక్యూఐ 421 వద్ద నమోదైందని, తీవ్రస్థాయిలోనే గాలి నాణ్యతలు నమోదయ్యాయని కమిషనర్ ఫర్ ఎయిర్ క్వాలిటీ మేనేజ్‌మెంట్ (సిఎక్యూఎం) వెల్లడించింది. ఢిల్లీలో కొన్ని ప్రాంతాల్లో ఆనంద్ విహార్, అశోక్ విహార్, బవానా, జహంగిర్‌పురి, అలీపూర్‌లలో 400–470 వద్ద గాలి నాణ్యతలు నమోదయ్యాయని సిఎక్యూఎం తెలిపింది. ఢిల్లీలో సాధారణ ఉష్ణోగ్రతలు 5 డిగ్రీల సెల్సియస్ నమైదనట్లు భారత వాతావరణ శాఖ తెలిపింది. గాలి నాణ్యతలు, ఉష్ణోగ్రతలు పడిపోవడంతో.. ఢిల్లీలో దట్టమైన పొగమంచు కమ్మేసింది. దృశ్యమానత బాగా తగ్గింది.

# చక్కని ఆరోగ్యం

## ఎముకలు దృఢంగా ఉండాలంటే ఈ జ్యూస్ తాగాల్సిందే..



మానవ శరీరం నిర్మాణం ఎముకలతో నిర్మితమై ఉంటుంది. ప్రతి కదలిక అనేది ఎముకల ఆధారంగా పని చేస్తుంది. అందుకే ఎముకలు దృఢంగా ఉంటే శరీరం ఆరోగ్యంగా ఉంటుంది. అయితే ఎముకలు బలంగా ఉండాలంటే కాల్షియం అవసరం. కొన్ని ఆహార పదార్థాలలో కాల్షియం ఉంటుంది. ఎటువంటి వాటిలో కాల్షియం ఉంటుందో ఇప్పుడు తెలుసుకుందాం.. సైన్స్ పరంగా చెప్పాలంటే కొల్లాజెన్, కాల్షియం లతో ఎముకలు తయారవుతాయి.. ఈ కాయలో విటమిన్ సి, డి, ఎ తో పాటుగా కాల్షియం కూడా అధికంగా ఉంటుంది. వీటితో పాటుగా మెగ్నీషయం, పొటాషియం ఉంటుంది. కన్నెక్టీవ్ టిష్యూస్ పెరుగుదల, బలోపేతం చేయడానికి సహాయపడే సిలికా కూడా దీనిలో ఉంటుంది. విటమిన్ సి అధికంగా ఉండే ఆరెంజ్ జ్యూస్తో పాటు తినేటప్పుడు, కీర దోసకాయలు యూరిక్ యాసిడ్ను మీ శరీరం నుండి బయటకు పంపడం ద్వారా స్థాయిలను తగ్గించటానికి సహాయపడతాయి.

పాలకూర మీ ఎముకల ఆరోగ్యానికి అవసరమైన పోషకాలు అందించే ఆకుకూరల్లో పాలకూర ముఖ్యమైనది. పాలకూరలో విటమిన్ కె చాలా ఎక్కువగా ఉంటుంది. కేవలం 1 కప్పు పాలకూర మనకు ఒక రోజుకు కావలిసిన విటమిన్ కె శాతంలో 181 శాతం అందిస్తుంది. ఎముకల ఆరోగ్యానికి ముఖ్యమైన కాల్షియం మరియు మెగ్నీషియం వంటి పోషకాలు ఉన్నాయి. ఘాటైన అల్లం లో చాలా రకాల పోషకాలు ఉంటాయి. జింజెరోల్ అని పిలువబడే ఒక ప్రత్యేకమైన సేంద్రీయ సమ్మేళనాన్ని కలిగి ఉంటుంది. ఇది శక్తివంతమైన శోథ నిరోధక లక్షణాలను కలిగి ఉంటుంది. సైటోకిన్స్ వంటి తాపజనక సమ్మేళనాలు ఎముకలపై ప్రభావం చూపడానికి ముందే వాటిని అణిచివేసేందుకు.. అయితే జింజెరోల్ ప్రముఖ పాత్రను పోషిస్తుంది. ఆరెంజ్ లో సి విటమిన్ , విటమిన్ డి లు ఉంటాయి.. కండరాలు, ఎముకలకు అవసరమైన ముఖ్య పోషకం. విటమిన్ డి మన శరీరం కాల్షియం గ్రహించడానికి సహాయపడుతుంది. కాల్షియం ఎముకలు బలంగా తయారవ్వడానికి సహాయపడుతుంది. అందుకే ప్రతి రోజూ ఆరెంజ్ తీసుకోవడం మంచిది.. ఎముకలు దృఢంగా ఉంటాయి. వీటితో పాటుగా గ్రీన్ యాపిల్స్ ను తీసుకోవడం వల్ల ఆరోగ్యానికి చాలా మంచిది.. పైన తెలిపిన వా టిలో కాల్షియం ఉంటుంది.. మీ ఆహారంలో వీటిని తీసుకోవడం మంచిది అంటున్నారు నిపుణులు.

## భోజనం చేశాక ఈ పండ్లు తినండి.



భోజనానంతరం కొన్ని పండ్లు తింటే ఆరోగ్యానికి ఎంతో మంచిది. వాటిని తీసుకోవడం వల్ల జీర్ణవ్యవస్థ పనితీరు మెరగుపడుతుంది. ఇంతకీ ఆ పండ్లు ఏంటి. ఆ ప్రయోజనాలేంటో తెలుసా..ఆపిల్: ఈ పండులో పీచు అధికంగా ఉంటుంది. జీర్ణ సంబంధిత సమస్యలున్న వారు భోజనం చేశాక ఆపిల్ను తినడం అలవాటు చేసుకోవాలి. ఫలితంగా ఆ సమస్యలన్నీ దూరమవుతాయి. భోజనం చేశాక పదిహేను నిమిషాల తరవాత దీన్ని తినాలి. సన్నగా ముక్కలు తరిగి తీసుకుంటే ఇంకా మంచిది.

అరటిపండ్లు:

ఆరోగ్యం బాగోలేనప్పుడు భోజనానంతరం తప్పనిసరిగా అరటి పండు తీసుకోవాలి. దీనివల్ల శక్తి లభిస్తుంది. తిన్న ఆహారం తేలిగ్గా జీర్ణం అవుతుంది. బొప్పాయి: కొందర్ని అజీర్తి సమస్య బాగా ఇబ్బంది పెడుతుంది. అలాంటి వారికి బొప్పాయి పరిష్కారం సూచిస్తుంది. దీనిలో విటమిన్ సి పుష్కలంగా లభిస్తుంది. శరీరానికి కావల్సిన శక్తి అందుతుంది. జీర్ణవ్యవస్థ శుభ్రపడుతుంది. అనారోగ్య సమస్యలున్న వారు వైద్యుల సలహా మేరకు బొప్పాయిని తీసుకుంటే ప్రయోజనం ఉంటుంది. అనాస: ఉదర సంబంధిత సమస్యలున్న వారు అనాస పండుని ఎక్కువగా తినాలి. దీన్ని తీసుకోవడం వల్ల ఆహారం త్వరగా అరుగుతుంది. దీనిలో ఉండే బ్రొమెలిన్ అనే ఎంజైము జీర్ణాశయ వ్యవస్థ పనితీరును మెరుగుపరుస్తుంది. అంజీరా: గుప్పెడు అంజీరాలో పదిహేను గ్రాముల పీచు ఉంటుంది. అది జీర్ణ వ్యవస్థను శుభ్రపరిచి.. వ్యర్థాలను బయటకు పంపుతుంది. మిగతా సమయాల్లోనూ అంజీరాను తీసుకోవచ్చు. వీటిని తినడం వల్ల తక్షణ శక్తి లభిస్తుంది.

## రోజూ ఒక గ్లాస్ క్యారెట్ జ్యూస్‌ను కచ్చితంగా తాగాల్సిందే..!



మనకు అన్ని సీజన్లలోనూ అందుబాటులో ఉండే కూరగాయల్లో క్యారెట్ ఒకటి. దీన్ని కొందరు కూరల్లో వేసుకుంటారు. కొందరు పచ్చిగా తింటారు. అయితే కొందరు క్యారెట్‌ను తినేందుకు ఇష్టపడరు. కారణం.. అది తియ్యగా ఉండడమే. అలాంటి వారు దీన్ని జ్యూస్ చేసుకుని తాగవచ్చు. నిత్యం ఒక గ్లాస్ క్యారెట్ జ్యూస్‌ను తాగడం వల్ల అనేక లాభాలు కలుగుతాయి. అనేక అనారోగ్య సమస్యల నుంచి బయట పడవచ్చు.

క్యారెట్లలో విటమిన్ ఎ పుష్కలంగా ఉంటుంది. అందువల్ల కంటి సమస్యలు పోతాయి. కంటి చూపు మెరుగు పడుతుంది. విటమిన్ ఎ లోపం వల్ల కంటి సమస్యలు వస్తాయి. అలాంటి వారు నిత్యం ఒక గ్లాస్ క్యారెట్ జ్యూస్‌ను తాగితే కొద్ది రోజుల్లోనే చక్కని ఫలితం కనిపిస్తుంది.

మన శరీరంలో ఫ్రీ ర్యాడికల్స్ అనబడే అణువులు ఎప్పటికప్పుడు ఉత్పన్నమవుతుంటాయి. వీటి వల్ల శరీర రోగ నిరోధక శక్తి తగ్గుతుంది.

డయాబెటిస్ వంటి వ్యాధులు వస్తాయి. క్యాన్సర్ కూడా వచ్చేందుకు అవకాశం ఉంటుంది. అయితే క్యారెట్ జ్యూస్ తాగడం వల్ల అందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు సదరు ఫ్రీ ర్యాడికల్స్‌ను నాశనం చేస్తాయి. దీంతో శరీరం సురక్షితంగా ఉంటుంది. రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. శరీరంలోని వ్యర్థాలు, విష పదార్థాలు బయటకు వెళ్లిపోతాయి. క్యారెట్ జ్యూస్ తాగడం వల్ల రోగ నిరోధక శక్తి పెరిగి ఇన్‌ఫెక్షన్లు రాకుండా ఉంటాయి. శరీరం వాపులకు గురి కాకుండా ఉంటుంది. బాక్టీరియా, వైరస్‌లు నశిస్తాయి. క్యారెట్లలో ఉండే విటమిన్ బి6, కె, పొటాషియం, పాస్ఫరస్ లు ఎముకలను దృఢంగా మారుస్తాయి. నాడీ మండల వ్యవస్థను బలోపేతం చేస్తాయి. క్యారెట్లలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, అవసరమైన మినరల్స్ కణజాలం నాశనం కావడాన్ని తగ్గిస్తాయి. దీంతో చర్మం కాంతివంతంగా, ఆరోగ్యంగా ఉంటుంది. చర్మం పొడిబారకుండా మృదువుగా మారుతుంది. చర్మం రంగు మారుతుంది. మచ్చలు తొలగిపోతాయి. నిత్యం ఒక గ్లాస్ క్యారెట్ జ్యూస్ తాగడం వల్ల కొలెస్ట్రాల్ స్థాయిలు అదుపులో ఉంటాయి. గుండె ఆరోగ్యం పరిరక్షించబడుతుంది.

## ఎముకల్లో నొప్పి, తిమ్మిర్లు కేన్సర్ లక్షణాలే!



శరీరానికి ఆసరాను అందించే ఎముకలకూ కేన్సర్ రావచ్చు. ఎముకలకు వచ్చే క్షయ, కేన్సర్ లక్షణాలు ఒకేలా ఉండడంతో బోన్ కేన్సర్‌ను క్షయగా భ్రమ పడే ప్రమాదమూ ఉంటుంది. ఎముకల మీద కేన్సర్ గడ్డ ఏర్పడిన ప్రదేశాన్ని బట్టి లక్షణాలు ఆధారపడి ఉంటాయి. కేన్సర్ గడ్డ వల్ల ఎముక నొప్పిగా ఉండడం, జ్వరం, రాత్రిపూట చమటలు, బరువు తగ్గడం, గడ్డ వచ్చిన ప్రదేశంలో ఎముక విరగడం వంటి లక్షణాలు ప్రధానంగా కనిపిస్తాయి. కేన్సర్ కాని గడ్డ గుండ్రంగా, నెమ్మదిగా పెరుగుతుంది.

కేన్సర్ కణితి కచ్చితమైన ఆకారం లేకుండా, వేగంగా పెరుగుతుంది. కణితి పెద్దదిగా ఉన్నప్పుడు ఎక్స్‌రేలలో, చిన్నదిగా ఉన్నప్పుడు ఎమ్మారై, సిటిస్కాన్‌లలో కనిపిస్తుంది. అయితే కణితి ఏ కోవకు చెందినదనేది నిర్థారించుకోవడం కోసం బయాప్సీ చేస్తారు. బోన్ కేన్సర్ గడ్డలలో ఆస్టియో సార్కోమా, ఈవింగ్స్ సార్కోమా కాండ్రో సార్కోమా, ఫైబ్రోసార్కోమా, కార్డోమా అనే రకాలుంటాయి. ఈ గడ్డలు వయసును బట్టి ఏర్పడతాయి. ఆస్టియో సార్కోమా, ఈవింగ్స్ సార్కోమా చిన్న వయస్కుల్లో వస్తే, కాండ్రో సార్కోమా మధ్య వయస్కుల్లో వస్తుంది. చాలావరకూ బోన్ కేన్సర్లు సెకండరీగానే ఉంటాయి. అంటే, శరీరంలో మిగతా భాగాల్లో వచ్చిన కేన్సర్ ఎముకలకు వ్యాప్తి చెందడం (మెటాస్టాసిస్) ఎక్కువగా చూస్తూ ఉంటాం. నేరుగా ఎముకలకే కేన్సర్ సోకడం కొంత అరుదు. కొన్ని సందర్భాల్లో ఊపిరితిత్తులు, ప్రోస్టేట్ కేన్సర్లు ఎముకల మీద చిన్న గడ్డ రూపంలో బయల్పడవచ్చు.

అన్ని సర్జరీలలాగే సర్జరీ, రేడియో, కీమో థెరపీల ప్రాధాన్యత ఈ కేన్సర్‌కూ ఉంటుంది. కేన్సర్ గడ్డ వచ్చిన ప్రదేశాన్ని తీసేసినప్పుడు చిన్నగా ఉండే సిమెంటింగ్, గ్రాఫ్టింగ్ పద్ధతుల్లో సరిచేస్తారు. ఎముక తీయవలసిన ప్రదేశం ఎక్కువగా ఉంటే, బోన్ బ్యాంక్ నుంచి ఎముకలను తీసుకుని వేయడం, లేదా మెటల్ ఇంప్లాంట్స్ వాడడం జరుగుతుంది. కేన్సర్ కణితి పెద్దదిగా ఉంటే సర్జరీ కంటే ముందు కీమో, రేడియో థెరపీలతో కణితిని చిన్నదిగా చేసి, తర్వాత సర్జరీ చేయడం కూడా జరుగుతూ ఉంటుంది.

ఈ సర్జరీ తదనంతరం ఫిజియోథెరపీ, రిహాబిలిటేషన్ ప్రాముఖ్యం ఎక్కువగా ఉంటుంది. సెకండరీ బోన్ కేన్సర్ ఎక్కువ కాబట్టి మిగతా కేన్సర్లను ముందుగా గుర్తించి చికిత్స తీసుకోగలిగితే ఈ కేన్సర్‌నూ నివారించుకోగలుగుతాము. కేన్సర్ వచ్చిన ఎముకలను గట్టిపరచడానికి బిస్‌పాసొనేట్స్ ఇంజెక్షన్లు ఇవ్వడం జరుగుతుంది. ప్రోస్టేట్ కేన్సర్, లంగ్ కేన్సర్, బ్రెస్ట్ కేన్సర్‌లు మిగతా కేన్సర్ల కంటే ఎక్కువగా ఎముకలకు పాకే గుణం కలిగి ఉంటాయి. కేన్సర్ కణితి వల్ల నరాల మీద ఒత్తిడి ఏర్పడడం వల్ల కాళ్లలో, లేదా చేతుల్లో బలహీనత, తిమ్మిర్లు, తీవ్రమైన నొప్పి వంటి లక్షణాలు కనిపిస్తాయి.

## వాల్నట్ ఆయిల్ తో హెయిర్ ఫాల్ కు చెక్ పెట్టొచ్చు...



ఈరోజుల్లో వయసుతో సంబంధం లేకుండా చాలా మందికి జుట్టు ఊడిపోతూ ఉంటుంది. అయితే వాల్నట్ ఆయిల్ తో హెయిర్ ఫాల్ సమస్యకి శాశ్వతంగా చెక్ పెట్టొచ్చు. అయితే ఈ వాల్నట్ హెయిర్ ఎలా తయారు చెయ్యాలో ముందుగా తెలుసుకోండి.. ముందుగా కొన్ని నీళ్లను వేడి చేయండి. ఇప్పుడు అందులో కప్పుడు వాల్నట్స్ ను కలపండి. దీన్ని పదినిమిషాల పాటు వేడి చేయండి. ఆ తరువాత వాల్నట్స్ ను బయటికి తీసి చల్లారనివ్వండి. ఈ వాల్నట్స్ ను క్రష్ చేసి మెత్తగా రుబ్బుకోండి. ఇప్పుడవి పౌడరీగా మారతాయి. ఈ పౌడర్ ను వెజిటబుల్ ఆయిల్ కు కలపండి. కలర్ మారగానే వాల్నట్ ఆయిల్ రెడీ అయినట్లే..వాల్నట్ ఆయిల్ హెయిర్ ఫాల్ సమస్యను పూర్తిగా తగ్గిస్తుంది. వాల్నట్ ఆయిల్ లో ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ సమృద్ధిగా లభిస్తాయి. వాల్నట్స్ లో యాంటీ ఫంగల్ ప్రాపర్టీస్ ఉన్నాయి.

ఇవి స్కాల్ప్ డేమేజ్ ను అలాగే ఇన్ఫెక్షన్స్ ను అరికడతాయి. స్కాల్ప్ హెల్త్ ను ఇంప్రూవ్ చేయడంలో ఈ ఆయిల్ ఎంతగానో హెల్ప్ చేస్తుంది. తద్వారా, హెయిర్ గ్రోత్ ను ప్రమోట్ చేస్తుంది. వాల్నట్ ఆయిల్ లో హెయిర్ కేర్ విటమిన్స్ ముఖ్యంగా బయోటిన్ లభ్యమవుతుంది. ఇది హెయిర్ గ్రోత్ ను ప్రమోట్ చేస్తుంది. ఇందులో సెలీనియం లభిస్తుంది. ఈ మినరల్ లోపం వల్ల హెయిర్ లాస్ సమస్య ఎదురవుతుంది.

కాబట్టి, వాల్నట్ అనేది ఈ మినరల్ లోపాన్ని భర్తీ చేస్తుంది. దాంతో, హెయిర్ లాస్ సమస్యను నివారిస్తుంది. భయంకరమైన హెయిర్ ఫాల్ ను ఎక్స్పీరియెన్స్ చేస్తున్నవారికి ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. ఈ ఆయిల్ లో పొటాషియం ఉంటుంది. ఇది హెయిర్ కు వాల్యూమ్ అందిస్తుంది. రూట్స్ ను బలపరుస్తుంది.

## పాదాలు పగలకుండా...

శీతకాలంలో పాదాల పగుళ్లు చాలామందిలో ఎదురయ్యే సమస్య. దీనివల్ల నొప్పిగా ఉండడం, నడవడం ఇబ్బంది కావడమే కాదు... పాదాలు అందవికారంగా కూడా కనిపిస్తాయి. వాతావరణం కారణంగా ఈ సీజన్‌లో కాళ్ళు పొడిబారుతాయి. ఈ పరిస్థితి ఎక్కువకాలం కొనసాగితే మడమల దగ్గర చర్మానికి పగుళ్ళు వస్తాయి. పాదాలను సరిగ్గా శుభ్రపరుచుకోకపోవడం, వాతావరణంలోని కాలుష్యం, మధుమేహం, సొరియాసిస్, థైరాయిడ్, చర్మ సంబంధమైన సమస్యల వల్ల పాదాలు ఎక్కువగా పగులుతూ ఉంటాయి. మొదట్లోనే తగిన జాగ్రత్తలు తీసుకుంటే ఈ ఇబ్బంది నుంచి తప్పించుకోవచ్చు.

## పుల్కాలు తింటే బోలెడు హెల్త్ బెనిఫిట్స్



పుల్కాల గురించి వినే ఉంటారు. నార్త్ ఇండియాలో ఇవి చాలా ఫేమస్. దక్షిణాదిన కూడా పుల్కాలను చాలా మంది ఇష్టంగా తింటారు. పుల్కా అంటే అదేదో వెరైటీ డిష్ అనుకోకండి. ఇది చపాతీనే. కానీ చపాతీ లాగే ఉన్నా దీంట్లో కొంత తేడా ఉంటుంది. పెనం మీద చేసిన చపాతీలను తీసుకొని.. పొయ్యి పై లేదా ప్రత్యేక స్టాండ్ మీద పొంగు వచ్చే వరకు కాల్చితే సరిపోతుంది. నిమిషాల్లో నోరూరించే పుల్కా రెడీ. వీటిని పప్పు, ఆకుకూరలతో తింటే భలే టేస్టీగా ఉంటాయి. పుల్కాలను తింటే చాలా ప్రయోజనాలు ఉన్నాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. పుల్కాలో కేలోరీలు చాలా తక్కువ మోతాదులో ఉంటాయి. బరువు తగ్గాలనుకునే వారికి, తక్కువ కేలోరీలతో కూడిన భోజనం తినాలనుకునే వారికి పుల్కా సరైన ఫుడ్‌గా చెప్పొచ్చు. షుగర్ పేషెంట్లకు పుల్కా మంచి భోజనం. వీటిని తినడం వల్ల బ్లడ్ షుగర్ లెవల్స్ స్థిరంగా ఉంటాయి. పుల్కాను తయారు చేయడంలో వాడే గోధుమ పిండిలో విటమిన్ బీ1 ఉంటుంది. ఈ విటమిన్ శరీరానికి హాని కలిగించే కొన్ని రకాల కణాలను బయటకు పంపడంలో పోరాడుతుంది. తక్కువ మోతాదులో నూనెను వాడి పుల్కాను తయారు చేసుకోవచ్చు. ఒక టీ స్పూన్ నూనెతో సుమారుగా 6 పుల్కాలను చేసుకోవచ్చు. ఆయిల్ వాడకుండా కూడా పుల్కాలను తయారు చేసుకోవచ్చు. బరువు తగ్గాలనుకునే వాళ్లు, గుండె నొప్పి, డయాబెటిస్‌తో బాధపడే వాళ్లు, హెల్తీ లైఫ్ స్టయిల్‌ను పాటించాలనుకునే వాళ్లకు పుల్కా సరైన మీల్ అని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.

## విలక్షణమే ఆభరణం

అందమైన భామలు... ఆహ్లాదమైన ప్రకృతి దృశ్యాలు... క్యాలెండర్ అనగానే మన కళ్ల ముందు మెదిలేచిత్రాలు! కానీ ఈ క్యాలెండర్ అందుకు భిన్నం. దివ్యాంగులైన ఆరుగురు మోడల్స్ దీనిపై చిరునవ్వులు చిందిస్తారు. పుట్టుకతో కొందరు... వేరొకరి అఘాయిత్యాలకు బలైనవారు కొందరు... కారణవేదైనా వైకల్యం వారి శరీరాలకే కానీ మనసుకు కాదని స్ఫూర్తి నింపే తారలు కాని తారలు వీరు. ప్రముఖ ఫొటోగ్రాఫర్ రిషబ్ దహియాతో కలిసి ఢిల్లీ యూనివర్సిటీ పీహెచ్‌డీ విద్యార్థిని, సామాజికవేత్త పూర్వా మిట్టల్ రూపొందించిన ఈ 'ఆడిటీ 2021' క్యాలెండర్ విశేషాలివి... కొన్ని వారాలా కిందటి మాట ఇది. సుదీర్ఘ లాక్‌డౌన్ తరువాత పూర్వా మిట్టల్ తొలిసారి ఢిల్లీలోని తన ఇంటి బయట కాలు పెట్టింది. ఇన్ని నెలలూ నాలుగు గోడల మధ్యే ఉన్న ఆమెకు పట్టరాని ఆనందం. ఏదో సాధించిన అనుభూతి. అరుదైన 'స్పైనల్ మస్కులర్ అట్రోఫీ' (వెన్నెముక కండరాల క్షీణత)తో బాధపడుతున్న ఆమెకు కరోనా ముప్పు ఎక్కువని వైద్యులు చెప్పడంతో బయటకు వచ్చే సాహసమే చేయలేదు. అందుకే గడప దాటగానే పూర్వకు అంత సంతోషం. "నాకు ఈ క్షణం 2020లో కెల్లా అపురూపమైనది" అంటూ సంబరపడిపోతూ చెబుతుంది. అయితే పూర్వ బయటకు వచ్చింది ఏదో కాలక్షేపం కోసం కాదు. ఒక మంచి పని కోసం. అందులో భాగంగా మొట్టమొదటిసారి తను కూడా ఒక మోడల్‌గా కనిపించడానికి సిద్ధమైంది. అదీ ప్రతి ఇంట్లో వేలాడే క్యాలెండర్ మోడల్‌గా! ఫొటోసూట్‌లో మేకప్ వేసుకుని, సెలబ్రిటీల్లా పోజ్‌లు పెట్టినప్పుడు ఆమె ఎంతో ఉత్సుకతకు లోనైంది. ఆ తరువాత కెమెరా ముందు మనస్ఫూర్తిగా ఓ నవ్వు నవ్వింది. షాట్ ఓకే అయింది. క్యాలెండర్‌లోని రెండు పేజీల్లో ఆమె కనిపిస్తుంది. 'ఆడిటీ' పేరుతో ఇటీవల విడుదలైన ఈ క్యాలెండర్‌లో ఆమె లాంటి మరో ఐదుగురు దివ్యాంగులైన మోడల్స్ కనిపిస్తారు. వారందరూ దివ్యాంగుల అభ్యున్నతికి పాటుపడుతున్నవారే. ఇలాంటి క్యాలెండర్ ఒకటి తేవాలన్న ఆలోచన పూర్వా మిట్టల్‌దే. దానికి సెలబ్రిటీ ఫొటోగ్రాఫర్ రిషబ్ దహియా జతయ్యాడు. దీని అసలు ఉద్దేశం... వైకల్యంపై అవగాహన కల్పించడం, దివ్యాంగుల హక్కుల కోసం పోరాడుతున్న ఆరు స్వచ్ఛంద సంస్థలకు నిధులు సమకూర్చడం. ఈ స్వచ్ఛంద సంస్థలకు ఈ ఆరుగురు క్యాలెండర్ మోడల్స్ సారథులుగా ఉన్నారు. "మోడల్‌గా నన్ను నేను చూసుకోవానుకున్నా. అందుకే ఈ ఆలోచనకు రూపం ఇచ్చాను" అంటూ పూర్వ సరదాగా చెబుతున్నా... అసలు కారణం మాత్రం ప్రపంచానికి ఓ సందేశం ఇవ్వాలనేదే! "క్యాలెండర్ ఆలోచన రాగానే రిషబ్‌తో పాటు మరో మోడల్ ఫైజల్ అష్రఫ్ నొమానీతో జూమ్‌లో చర్చించాను. ఫైజల్ పరిశోధకుడు. దివ్యాంగుల హక్కుల కోసం పోరాడుతున్న కార్యకర్త. అతనికి కూడా మోడలింగ్ కొత్తే" అని చెప్పుకొచ్చింది పూర్వ. వైకల్యంతో జీవితమంటే ఎన్నో ఇబ్బందులు... అవమానాలు. వాటన్నింటికీ ఎదురు నిలిచి లక్ష్యాన్ని ఛేదించినవారు ఎందరో! అలాంటి వారిలో 'ఆడిటీ' క్యాలెండర్ మోడల్స్ ఒకరు. వీరు తమలాంటి వారిలో మనోధైర్యం నింపడానికి, స్ఫూర్తి రగిలించడానికి దీన్ని ఒక వేదికగా వాడుకుని, అవకాశంగా మలుచుకున్నారు. "అడుగడుగునా సవాళ్లు ఎదుర్కొంటున్న నాలాంటి వారితో సరదాగా ఒక షూట్ చేయాలనుకున్నా. ఎప్పుడూ కష్టాలే కాకుండా వారి జీవితంలోని ఆస్వాదపు క్షణాలను కూడా చూపించాలనేది దీని ఉద్దేశం. తద్వారా మోడల్స్‌గా వాళు మధురమైన అనుభూతికి లోనవుతారు. మాకు సానుభూతి వద్దు. మాలోనూ సామర్థ్యం ఉందని గుర్తిస్తే చాలు" అంటారు పూర్వ. అదే సమయంలో కంటికి కనిపించేవి, కనిపించని సమస్యలు, ఇబ్బందులపైనా దృష్టి పెట్టారామె. నిజానికి పన్నెండు మందితో షూట్ చేద్దామనుకున్నా, కరోనా ఆంక్షల వల్ల ఆరుగురితోనే పూర్తిచేశారు. మరో విశేషమేమంటే రెండే రెండు రోజుల్లో ఈ ఫొటో షూట్ పూర్తి చేశాడు రిషబ్. "నా ఫొటో షూట్‌లన్నీ సినీ తారలు, మోడల్స్‌తోనే ఉంటాయి. కానీ విభిన్నంగా ఏదైనా చేయాలని ఎప్పుడూ అనుకొనేవాడిని. కాలేజీలో ఉన్నప్పటి నుంచి పూర్వతో పరిచయం ఉంది. అప్పట్లో తను కూడా నాలానే ఆలోచించేది. ఇన్నాళ్లకు ఇదిగో ఇలా ఒక విలక్షణమైన క్యాలెండర్ కోసం పని చేయగలిగాను. వైకల్యం గలవారితో షూటింగ్ అనగానే సాధారణంగా సెట్‌లో వాతావరణం గంభీరంగా ఉంటుంది. ఫొటోల్లో పోజులూ అలానే కనిపిస్తాయి. దానికి భిన్నంగా ఈ షూట్ చేశాం. క్యాలెండర్‌లో ఫొటోలు చూస్తే అర్థమవుతుంది... వారు ఎంత మనోనిబ్బరంగా ఉన్నారో, ఎంత మనస్ఫూర్తిగా నవ్వుతున్నారో! మేం చెప్పదలుచుకున్నది ఒక్కటే... వైకల్యం వారి గుర్తింపు కాకూడదని" అనేది రిషబ్ మాట. ఈ ఆరుగురిలో ఒక్క ప్రణవ్ భక్షీకే మోడలింగ్‌లో అనుభవం ఉంది. ఆటిజమ్‌తో బాధపడుతున్న అతడు ఇరవై ఏళ్లకే మోడలింగ్ ప్రారంభించాడు. భారత్‌లో మొట్టమొదటి ఆటిజమ్ ఉన్న ఫ్యాషన్ మోడల్‌గా రికార్డులకెక్కాడు. "దివ్యాంగులు ఆనందంగా జీవించడం లేదనే అపోహ సమాజంలో పాతుకుపోయింది. ఇది తప్పని చాటిచెప్పాలనుకున్నాం" అంటాడు ప్రణవ్. "మేకప్ వేసుకున్న తరువాత నన్ను నేనే గుర్తు పట్టలేకపోయా. ఇది నేనేనా అనిపించింది" అని మోడల్‌గా తన తొలి అనుభవాన్ని పంచుకున్నాడు ఫైజల్. ఏది ఏమైనా "దివ్యాంగులు కూడా ఈ సమాజంలో భాగమే. వాళ్లు మైనార్టీలు కాదు. వైకల్యం ఎవరికైనా, ఎప్పుడైనా సంభవించవచ్చు. ఈ సత్యాన్ని మన సమాజం గ్రహించాలి" అంటూ భావోద్వేగంగా చెబుతున్న పూర్వా మిట్టల్ ప్రయత్నం యువతరానికి స్ఫూర్తి మంత్రం.

# సినిమా

## సీమ బ్యాక్‌డ్రాప్ లవ్‌స్టోరీతో అఖిల్ అక్కినేని కొత్త సినిమా



కెరీర్‌లో సరైన బ్రేక్ ఎదురుచూస్తున్న యాక్టర్లలో ఒకరు అక్కినేని అఖిల్ గతేడాది సురేందర్ రెడ్డి దర్శకత్వంలో నటించిన ఏజెంట్ బాక్సాఫీస్ వద్ద బోల్తా కొట్టింది. ఇప్పటివరకు నటించిన బ్యాక్ టు బ్యాక్ సినిమాలు ఆశించిన స్థాయిలో ప్రేక్షకులను ఇంప్రెస్ చేయకపోవడంతో.. అఖిల్ నెక్ట్స్ ఏ సినిమా ప్రకటిస్తాడా.. ? అని ఎదురుచూస్తున్న వారి కోసం కొత్త అప్‌డేట్ తెరపైకి వచ్చింది. అఖిల్ కొత్త ప్రాజెక్ట్ రాయలసీమ బ్యాక్ డ్రాప్‌లో సాగే ప్రేమ కథని తెలుస్తోంది. మురళీ కిశోర్ అబ్బూరు దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీ లాంచ్ కూడా పూర్తయినట్టు వార్తలు వస్తుండగా.. మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఈ చిత్రానికి ఎస్ థమన్ సంగీతం అందించనున్నాడు. అంతేకాదు ఈ మూవీలో డ్యాన్సింగ్ క్వీన్ శ్రీలీల అఖిల్‌కు జోడీగా కనిపించబోతుందని.. హెూంబ్యానర్లపై నాగార్జున, నాగవంశీ సంయుక్తంగా తెరకెక్కించనున్నారని ఇన్ సైడ్ టాక్. మురళీ కిశోర్ అబ్బూరు వినరో భాగ్యము విష్ణు కథ చిత్రాన్ని తెరకెక్కించాడు. మరి ఈ డైరెక్టర్ అఖిల్‌కు మంచి బ్రేక్ ఇస్తాడా..? అన్నది తెలియాల్సి ఉంది. అఖిల్ నిశ్చితార్థం జైనబ్ రవ్జీతో నవంబర్ 26న ఘనంగా జరిగింది. వీరి వెడ్డింగ్ వివరాలపై క్లారిటీ రావాల్సి ఉంది.

## కిరాటగా మోహన్ లాల్

### 'కన్నప్ప' నుంచి ఫస్ట్ లుక్ రిలీజ్





ఒకవైపు ఫ్యామిలీ గొడవలతో సతమవుతున్న మంచు ఫ్యామిలీ.. మరోవైపు తమ కలల ప్రాజెక్ట్ కన్నప్పను పూర్తి చేసే పనిలో పడింది. మంచు కుటుంబం నుంచి వస్తున్న మోస్ట్ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్ కన్నప్ప దాదాపు రూ.100 కోట్ల బడ్జెట్‌తో వస్తున్న ఈ సినిమాను కలెక్షన్ కింగ్ మంచు మోహన్ బాబు నిర్మిస్తుండగా.. మంచు విష్ణు కథానాయకుడిగా నటిస్తున్నాడు. హిస్టారికల్ కం మైథాలజీ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ చిత్రంలో ప్రభాస్‌తో పాటు బాలీవుడ్, కోలీవుడ్ అగ్ర తారలు నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ చిత్రానికి మహాభారతం సీరియల్ ఫేమ్ ముఖేష్‌కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే ఈ మూవీ నుంచి మంచు మోహన్ బాబు, మంచు విష్ణులతో పాటు ప్రముఖుల ఫస్ట్ లుక్‌లను పంచుకున్న చిత్రబృందం తాజాగా మళయాలం స్టార్ నటుడు మోహన్ లాల్ ఫస్ట్ లుక్‌ను విడుదల చేసింది. ఈ సినిమాలో లాలెట్టన్ (మోహన్ లాల్) కిరాట అనే పవర్‌ఫుల్ రోల్‌లో కనిపించబోతున్నట్లు చిత్రబృందం తెలిపింది.

## ట్రెండింగ్‌లో నాని నయా లుక్

### ఇంతకీ ఏ సినిమా కోసమో..?



ఈ ఏడాది సరిపోదా శనివారం సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ కొట్టాడు టాలీవుడ్ న్యాచురల్ స్టార్ నాని ఈ సక్సెస్‌తో ఫుల్ జోష్ మీదున్న నాని బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టాడు. వీటిలో ఒకటి హిట్ 3 శైలేష్ కొలను దర్శకత్వం వహిస్తున్నాడు. మరోవైపు శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో నాని ఓదెల2లో కూడా నటిస్తుండగా.. ఈ చిత్రం ది ప్యారడైజ్ టైటిల్‌తో రాబోతుంది. ఇదిలా ఉంటే తాజాగా నాని కొత్త లుక్ ఒకటి నెట్టింట ట్రెండింగ్ అవుతోంది. వైట్ బ్లేజర్‌లో సాల్ట్ పెప్పర్ లాంగ్ హెయిర్ లుక్‌లో కనిపిస్తున్న లుక్ సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. ఇంతకీ ఈ అవతారం ఏ సినిమా కోసమనే కదా మీ డౌటు. నాని హిట్ 3 కశ్మీర్ షెడ్యూల్ కోసం ఇలా మారిపోయాడని ఇన్‌సైడ్ టాక్. తాజా లుక్ ఆన్‌లైన్‌లో వైరల్ అవుతూ సినిమాపై క్యూరియాసిటీతోపాటు అంచనాలు అమాంతం పెంచేస్తుంది. హింస, రక్తపాతం, తుపాకులు. గ్లోరీ, ఒక మనిషి.. అంటూ ది ప్యారడైజ్ టైటిల్‌తో రాబోతున్న చిత్రాన్ని ఎస్ఎల్‌వీ సినిమాస్ బ్యానర్‌లో దసరా ఫేం సుధాకర్ చెరుకూరి తెరకెక్కిస్తున్నారు. ఈ ప్రాజెక్ట్‌లో నాని హై ఎనర్జిటిక్ యాక్షన్ ప్యాక్‌డ్ రోల్‌లో



## ఎంటర్‌టైనింగ్ బ్లాస్ట్.. లైలాగా విశ్వక్‌సేన్ థియేటర్లలోకి వచ్చే టైం ఫిక్స్

టాలీవుడ్ యాక్టర్ విశ్వక్‌సేన్ వరుస సినిమాలను లైన్‌లో పెట్టాడని తెలిసిందే. వీటిలో ఒకటి లైలా టైటిల్‌తో వస్తున్న ఈ చిత్రానికి రామ్ నారాయణ్ (డెబ్యూ) దర్శకత్వం వహించబోతున్నాడు. ఈ సినిమాలో విశ్వక్‌సేన్ లేడీ గెటప్‌లో కనిపించబోతుండగా.. ఇప్పటికే విడుదల చేసిన ఫస్ట్ లుక్ సినిమాపై ఆసక్తిని రేకెత్తిస్తుంది. తాజాగా సినిమా విడుదల తేదీని ప్రకటిస్తూ కొత్త లుక్ విడుదల చేశారు. స్టైలిష్ గాగుల్స్‌లో డ్యుయల్ ప్యాంట్‌తో ట్రెండీగా కనిపిస్తూ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతున్నాడు. ఈ చిత్రాన్ని వాలెంటైన్స్ డే సందర్భంగా ఫిబ్రవరి 14న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు ప్రకటించారు. లైలా తొలి గులాబి న్యూఇయర్ 2025కు రాబోతుంది. ఈ వాలెంటైన్స్ డేకు ఎంటర్‌టైనింగ్ బ్లాస్ట్ ఉండబోతుందంటున్నారు. ఈ చిత్రంలో ఆకాంక్ష శర్మ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఈ మూవీకి తనిష్క్ బాగ్చి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఇప్పటివరకు మాస్ రోల్స్‌లో అలరించిన విశ్వక్‌సేన్ ఈ సారి లేడీ గేటప్‌లో ఎలాంటి వినోదం అందించబోతున్నాడన్నది సస్పెన్స్ నెలకొంది.

## సినిమా షూటింగ్‌లో ప్రభాస్‌కు గాయం!



అగ్ర కథానాయకుడు ప్రభాస్ తృటిలో ప్రమాదం నుంచి తప్పించుకున్నాడు. ఓ సినిమా షూటింగ్‌లో భాగంగా.. ఆయన గాయపడినట్లు సమాచారం. ప్రస్తుతం ఆయన విశ్రాంతి తీసుకుంటున్నట్లు తెలుస్తుంది. అయితే ఈ విషయాన్ని ప్రభాస్ సోషల్ మీడియా వేదికగా వెల్లడించాడు. ఆయన ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'కల్కి 2898 ఏడీ'. నాగ్ అశ్విన్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం సూపర్ హిట్‌గా నిలవడమే కాకుండా రూ.1100 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. అయితే ఈ సినిమాను వచ్చే ఏడాది జపాన్‌లో విడుదల చేస్తున్నారు మేకర్స్. జనవరి 3న జపాన్‌లో విడుదల కానుంది. ఈ సందర్భంగా జపాన్‌లో ప్రమోషన్స్‌లో పాల్గొనాల్సి ఉంది ప్రభాస్. అయితే తాను ఈ వేడుకకు రాలేకపోతున్నానని ప్రభాస్ వెల్లడించారు. మీరు నాపై చూపిస్తున్న ప్రేమకు, అభిమానాలకు ధన్యవాదాలు. జపాన్‌లోని అభిమానులని కలవాలని ఎప్పటినుంచో అనుకుంటున్నా. కానీ మూవీ షూటింగ్‌లో నా కాలుకు గాయమైంది. దీంతో ఈ జపాన్‌కు రాలేకపోతున్న.. ఈ విషయంలో నన్ను క్షమించండి అంటూ ప్రభాస్ రాసుకోచ్చాడు.

# దేశంలో మురుగునీటిపై సంచలన నివేదిక

దేశంలో వ్యర్థ జలాల గురించి థింక్ ట్యాంక్ సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎన్విరాన్‌మెంట్ నివేదిక కీలక విషయాలను ప్రకటించింది. దీని ప్రకారం దేశంలో వ్యర్థ జలాలన్నింటినీ శుద్ధి చేసి తిరిగి వాడితే దేశ పౌరుల నీటి సమస్యను తగ్గించవచ్చని సోమవారం విడుదల చేసిన నివేదికలో తెలిపింది. అంతేకాదు దేశంలో ఉత్పత్తి అయ్యే పౌర వ్యర్థ జలాల్లో 28 శాతం మాత్రమే శుద్ధి చేయబడుతున్నాయని రిపోర్ట్ చెప్పింది. మిగిలినవి నేరుగా కాలువలు, సరస్సులు, భూమిలోకి ప్రవహిస్తాయని వెల్లడించింది.



**మెట్రో నగరాల్లో**

దేశంలో వేగవంతమైన పట్టణీకరణ, జనాభా విస్తరణ, వాతావరణ మార్పుల కారణంగా నీటి కొరత సవాళ్లను ఎదుర్కొంటుందని సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎన్విరాన్‌మెంట్ (%జూజు%) డైరెక్టర్ జనరల్ సునీతా నారాయణ్ అన్నారు. ఈ ఆందోళనలను పరిష్కరించి, స్థిరత్వాన్ని ప్రోత్సహించడానికి మురుగునీటి పద్ధతులు ఒక ముఖ్యమైన భాగంగా ఉంటాయన్నారు నారాయణ్. మరోవైపు మెట్రో నగరాల్లో తాము వినియోగించే నీటిలో కనీసం 20 శాతం నీటిని రీక్లెయిమ్ చేసి వినియోగించుకోవాలని జలశక్తి మంత్రిత్వ శాఖ ఆదేశించింది. మంచినీటి కోసం నిరంతరం పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని ఉపయోగించుకోవాలని సూచించింది.

**నీటి కొరత**

శుద్ధి చేసిన నీటిని దాని ఇతర వనరులను ఉపయోగించకుండా పారవేయడం ద్వారా మరికొంత మందికి ఆ నీరు కొరతగా మారుతుందని నేషనల్ మిషన్ ఫర్ క్లీన్ గంగా డైరెక్టర్ జనరల్ రాజీవ్ కుమార్ అన్నారు. కాబట్టి నీటిని వినియోగించే విషయంలో జాగ్రత్త అవసరమని మరోసారి గుర్తు చేశారు. ఇతర దేశాల్లో నీటి వినియోగాన్ని మీటర్ల ద్వారా లెక్కిస్తున్నట్లు గుర్తు చేశారు. దీంతోపాటు వర్షపు నీటిని స్టోరేజ్ చేసుకునే సౌకర్యం ఉంటే వినియోగించుకోవాలన్నారు. ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకుని వినియోగించుకుంటే ఎక్కువకాలం వస్తుందని తెలిపారు.

**కామెంట్లు**

ఈ నీటి సమస్య దేశంలోని పలు ప్రాంతాల్లో అధికంగా ఉండగా, మరికొన్ని ప్రాంతాల్లో మాత్రం తక్కువగా ఉంది. అయితే ఈ నివేదిక వెలుగులోకి వచ్చిన తర్వాత అనేక మంది మళ్లీ నీటి కొరత వస్తుందా అని కామెంట్లు చేస్తున్నారు. ఇంకొంత మంది మాత్రం ఈ విషయాన్ని ఎక్కువగా ప్రచారం చేయాలని కోరుతున్నారు. లేదంటే అనేక మంది విచ్చలవిడిగా నీటి వినియోగం చేసి, మరింత నీటి తీవ్రతకు కారణమయ్యేలా చేస్తారని అంటున్నారు. లేదంటే త్వరలో నీటికి మరింత డిమాండ్ పెరుగుతుందని చెబుతున్నారు.

# శ్రీలంకకు లిక్విడ్ న్యాచురల్ గ్యాస్

భారత పర్యటనలో ఉన్న శ్రీలంక అధ్యక్షుడు అనుర కుమార దిసనాయకే ఇవాళ ప్రధాని నరేంద్రమోదీతో భేటీ అయ్యారు. రెండు దేశాల మధ్య ఉన్న రక్షణ, ఇంధన, వాణిజ్య సంబంధాలను భవిష్యత్ దృష్టికోణంలో మరింత బలోపేతం చేసుకోవాలని ఈ సమావేశంలో నిర్ణయించారు. త్వరలోనే రక్షణ సహకార ఒప్పందాన్ని కూడా కుదుర్చుకోవాలని, ఎలక్ట్రిసిటీ కనెక్టివిటీ, మల్టీ-ప్రొడక్ట్ పెట్రోల్ పైప్‌లైన్‌లను ఏర్పాటుచేసి ఇంధన సంబంధాలను కూడా పెంచుకోవాలని సమావేశంలో చర్చించారు. ఇరు దేశాల మధ్య ఆర్థిక భాగస్వామ్యానికి పెట్టుబడి ఆధారిత వృద్ధి అవసరమని ఇరుపక్షాలు నిర్ణయించాయి. ఫిజికల్, డిజిటల్, ఎనర్జీ కనెక్టివిటీ అనేవి ఇరుదేశాల ఆర్థిక సంబంధాలకు మూల స్తంభాలుగా ఉండాలని ప్రధాని మోదీ అభిప్రాయపడ్డారు. ఎలక్ట్రిసిటీ గ్రిడ్ కనెక్టివిటీ, మల్టీ ప్రొడక్ట్ పెట్రోలియం పైప్‌లైన్ ఏర్పాటుకు కృషి చేస్తామని, దీని ద్వారా శ్రీలంకకు లిక్విఫైడ్ నేచురల్ గ్యాస్ సరఫరా చేస్తామని చెప్పారు. భారత్-శ్రీలంక



దేశాల మధ్య కనెక్టివిటీని పెంచేందుకు రామేశ్వరం-తలైమానార్ మధ్య ఫెర్రీ సర్వీస్‌లను ప్రారంభించున్నట్లు మోదీ ప్రకటించారు. ఇరుదేశాల భద్రతా ప్రయోజనాలు పరస్పరం అనుసంధానించబడి ఉన్నాయని, అందుకే రక్షణ సహకార ఒప్పందాన్ని త్వరలో ఖరారు చేసుకోవాలని తాము నిర్ణయించామని, ఇప్పటికే హైడ్రోగ్రఫీ సహకారం కోసం ఒప్పందం కూడా కుదిరిందని ఆయన తెలిపారు. ఇద్దరు దేశాధినేతల మధ్య మత్స్యకారుల సమస్యలు కూడా చర్చకు వచ్చాయి. మత్స్యకారుల జీవనోపాధికి సంబంధించిన అంశంలో మానవతా దృక్పథంతో ముందుకు సాగాలని ఇరువురు నేతలు అంగీకారానికి వచ్చారు. తమిళుల సమస్యలపైనా ఇరువురు నేతలు చర్చించారు. శ్రీలంక ప్రభుత్వం తమిళ ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తుందని భారత్ ఆశిస్తోందని మోదీ చెప్పారు. భారత్ ఇప్పటివరకు శ్రీలంకకు 5 బిలియన్ డాలర్ల విలువైన గ్రాంట్లు, క్రెడిట్ లైన్స్ ఇచ్చిందని ప్రధాని వెల్లడించారు. దిసనాయకే మాట్లాడుతూ.. శ్రీలంక అధ్యక్షుడిగా ఎన్నికైన తర్వాత ఇదే తన తొలి విదేశీ పర్యటనని, భారత్‌లో పర్యటించడం తనకు చాలా ఆనందంగా ఉందని అన్నారు. పబ్లిక్ సర్వీస్‌లను డిజటలైజ్ చేయడంలో భారత్ అద్భుతమైన విజయాన్ని సాధించిందని, శ్రీలంక కూడా ఇదే బాటలో నడుస్తోందని చెప్పారు. శ్రీలంకకు భారత్ మద్దతు ఉంటుందని మోదీ హామీ ఇచ్చినట్లు తెలిపారు.

# షిండే పార్టీలో అసంతృప్తి గళం

**ముంబై :** మహారాష్ట్ర మంత్రి వర్గం ప్రమాణ స్వీకారం పూర్తి అయింది. దీంతో మంత్రి పదవులు దక్కని ఎమ్మెల్యేలు కూడ 'మహా' అసంతృప్తితో ఉన్నారు. ఈ క్రమంలోనే అధికార కూటమిలోని షిండే శివసేన పార్టీలో కీలక నాయకుడు నరేంద్ర భోండేర్ కూడా తనకు మంత్రి పదవి ఇవ్వలేదని పార్టీకి రాజీనామా చేశారు.మహారాష్ట్రలోని భండరా ? పావని అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికైన నరేంద్ర భోండేకర్ ఇటీవల ముగిసిన మహారాష్ట్ర ఎన్నికల్లో విదర్భ ప్రాంతానికి పార్టీ కోర్డినేటర్ గా పనిచేశారు. విదర్భలో మొత్తం 62 సీట్లు ఉన్నాయి. ఈ 62 సీట్లలో అధికార మహాయుతి కూటమికి 47 సీట్లు దక్కాయి. ఈ విజయంలో నరేంద్ర భోండేకర్ నాయకత్వమే కీలకమని పార్టీలో అందరికీ తెలుసు.ఎన్నికల్లో మెరుగైన ఫలితాలు సాధించడంతో ఎమ్మెల్యే భోండేకర్‌కు మంత్రి పదవి ఇస్తామని హామీలిచ్చారు. కానీ మంత్రివర్గం కొలువు దీరాక చూస్తే.. ఆయనకు మొండిచెయ్యి మాత్రమే లభించింది. ఈ పరిణామాలతో ఆయన పలుమార్లు.. పార్టీ అధ్యక్షుడు ఏక్ నాథ్ షిండే, పార్టీ సీనియర్లు ఉదయ్ సామంత్, ఏక్ నాథ్ షిండే కుమారుడు



శ్రీకాంత్ షిండే లకు మెసేజ్‌లు చేశారని.. వారు ఏమాత్రం స్పందించకపోవడంతో తాను ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.మూడు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన భోండేకర్ షిండే శివసేనకు రాజీనామా చేయడంతో ఆయన వెంట కొందరు ఎమ్మెల్యేలు నడిచే అవకాశం ఉంది. దీంతో షిండే శివసేన బలం తగ్గిపోయే ప్రమాదం కూడా ఉంది. భోండేకర్‌తో పాటు మహారాష్ట్రలో ప్రాంతీయ పార్టీ అయిన రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు రామ్ దాస్ అథావలెకి కూడా మంత్రివర్గంలో చోటు లభించలేదు. అయితే ఆయన ఈ విషయాన్ని అమిత్ షా, నడ్డా దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. దేవేంద్ర ఫడ్నవీస్ తనకు మంత్రి పదవి హామీ ఇచ్చి మరిచారని అన్నారు.మహారాష్ట్ర మంత్రివర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి వస్తే.. ఆదివారం మొత్తం 39 మంత్రులు రాజ్ భవన్ లో ప్రమాణ స్వీకారం చేవారు. వీరిలో 19 మంతి భారతీయ జనతా పార్టీకి (బిజేపీ) చెందినవారు కాగా.. 11 మంది షిండే శివసేన పార్టీకి చెందినవారున్నారు. మహాయుతి కూటమిలోని మూడో పార్టీ శరద్ పవార్ ఎన్సీపీ ఎమ్మెల్యేలు 9 మందికి మంత్రి పదవులు దక్కాయి. ఈ 39 మందితో పాటు ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, ఇద్దరు ఉపముఖ్య మంత్రులు అజిత్ పవార్, ఏక్ నాథ్ షిండేలతో కలిపి మొత్తం కేబినెట్ లో 42 మంది ఉన్నాయి.షిండే శివసేన పార్టీ నుంచి సీనియర్ నాయకులు ఉదయ్ సామంత్, శంభరాజ్ దేశాయి, దాదాజీ దగ్డూ భూసే, సంజయ్ రాథోడ్, గులాబ్ రావు పాటిల్, సంజయ్ షిర్సాత్ ఉన్నారు.ఎన్సీపికి చెందిన ఎమ్మెల్యే ఛగన్ భుజ్‌బల్ కూడా మంత్రి పదవి దక్కలేదని అసంతృప్తితో ఉన్నారు.

## 'అమిత్ షా నీకు చేతగాకుంటే చెప్పు'..

### కేంద్ర హెూంమంత్రికి కేజ్రీవాల్ సవాల్

కేంద్ర హెూంమంత్రి అమిత్ షాకు ఆప్ కన్వీనర్ అర్వింద్ కేజ్రీవాల్ సవాల్ విసిరారు. ఢిల్లీని మేనేజ్ చేయడం నీకు చేతగాకపోతే ఆ విషయాన్ని బహిరంగంగా ఒప్పుకోవాలని అన్నారు. నగరంలోని 1.25 కోట్ల సోదరీమణులు ఆ సంగతి చూసుకుంటారని వ్యాఖ్యానించారు. ఢిల్లీలోని సమస్యలు అన్నింటినీ



సరిచేస్తారని చెప్పారు. ఢిల్లీలో రెండు ప్రభుత్వాలు ఉన్నాయని, అందులో ఒకటి కేజ్రీవాల్ ప్రభుత్వమైతే, ఇంకోటి కేంద్ర ప్రభుత్వమని కేజ్రీవాల్ చెప్పారు. కేంద్ర ప్రభుత్వం నగరంలో పాలు, కూరగాయలు, పప్పులు, బియ్యం ధరలను భారీగా పెంచిందని ఆయన విమర్శించారు. వారు ద్రవ్యోల్బణాన్ని పెంచుతూ పోతుంటే.. తాము మాత్రం ప్రజలకు అన్నీ ఉచితంగా వచ్చేలా చూస్తున్నామని అన్నారు. ఇప్పుడు మీ ఖాతాల్లోకి రూ.2,100 వేస్తున్నామని, దాంతో బీజేపీ కేజ్రీవాల్ ప్రజా ధనాన్ని వృథా చేస్తున్నాడని విమర్శిస్తోందని ఢిల్లీ మహిళలను ఉద్దేశించి కేజ్రీ అన్నారు. మహిళలు బాగుపడటం బీజేపీకి ఇష్టంలేదని ఆయన చెప్పారు. వాళ్లెప్పుడూ దూషణలు చేస్తూ ఉంటారని ఎద్దేవా చేశారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల కోసం బీజేపీకి ఎలాంటి అజెండా లేదని అన్నారు.

## చైనా పర్యటనకు అజిత్ ధోబాల్

**న్యూఢిల్లీ:** భారత జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోబాల్ ప్రత్యేక ప్రతినిధుల చర్యల్లో పాల్గొనేందుకు త్వరలో చైనా వెళ్లనున్నట్టు అధికార వర్గాలు తెలిపాయి. కీలక దౌత్య సంబంధిత విషయాలపై ఈ సమావేశంలో చర్చ జరగనుంది. సరిహద్దు ఘర్షణల నివారణ, పెట్రోలింగ్, బఫర్ జోన్‌లకు సంబంధించిన అంశాలపై దృష్టి సారించనున్నట్టు సమాచారం. ఇండో-



చైనా సరిహద్దుల్లోని వాస్తవ నియంత్ర రేఖ వెంబడి గస్తీ ఏర్పాట్లకు సంబంధించి గత అక్టోబర్‌లో న్యూఢిల్లీ-బీజింగ్ మధ్య ఒప్పందం కుదుర్చుకున్న తర్వాత చైనాలో ధోబాల్ పర్యటించనుండటం ప్రాధాన్యత సంతరించుకుంది. గాల్వాన్ లోయ ప్రతిష్ఠంభన తర్వాత ఇటీవల సరిహద్దు నుంచి భారత్, చైనాలు వెనక్కి తగ్గాయి. ఈ పరిణామానంతరం భారత్-చైనా సంబంధాలపై పార్లమెంటు ఉభయసభల్లో విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ మాట్లాడుతూ, చైనా చర్యల వల్ల 2020 నుంచి సరిహద్దు ప్రాంతాల్లో శాంతి, ప్రశాంతతకు భంగం వాటిల్లిందని, అప్పట్నించి ఇరుదేశాల సంబంధాలు దెబ్బతిన్నాయని అన్నారు. అయితే ఇటీవల నిరంతర దౌత్య చర్చల కారణంగా ఇరుదేశాల మధ్య సంబంధాల్లో పురోగతి కనిపించిందని చెప్పారు. న్యాయమైన, సహేతుక, పరస్పర ఆయోదయోగ్యమైన పరిష్కారానికి చైనాతో చర్చలకు భారత్ కట్టుబడి ఉందన్నారు. జాతీయ భద్రతా ప్రయోజనాలకు భారత్ తొలి ప్రాధాన్యమిస్తుందని చెప్పారు. కేంద్ర రక్షణ మంత్రి మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సైతం గత నవంబర్‌లో చైనా రక్షణ మంత్రి అడ్మిరల్ డాంగ్ జున్‌ను లావోస్‌లో కలుసుకున్నారు. సరిహద్దుల్లో ఉద్రికత్తలను నివారించేందుకు ఉభయ దేశాలు పరస్పర విశ్వాసం, నమ్మకంతో ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందన్నారు.

## ఈవీఎంలను ఎలా హ్యాక్ చేయవచ్చో చూపించండి: టీఎంసీ నేత అభిషేక్ బెనర్జీ



**కోల్‌కతా:** ప్రతిపక్షాల 'ఇండియా' బ్లాక్‌లో భాగమైన నేషనల్ కాన్ఫరెన్స్ నేత, జమ్ముకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా బాటను మరో పార్టీ అనుసరించింది. ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ల (ఈవీఎం)పై వస్తున్న ఆరోపణలను తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) ఖండించింది. ఈవీఎంలపై అనుమానం ఉన్నవారు వాటిని ఎలా హ్యాక్ చేయవచ్చో చూపించాలని టీఎంసీ ప్రధాన కార్యదర్శి అభిషేక్ బెనర్జీ సవాల్ చేశారు. ఈవీఎంలపై ప్రశ్నలు లేవనెత్తే వ్యక్తుల వద్ద ఏమైనా సమాచారం ఉంటే ఎన్నికల కమిషన్ (ఈసీ)కు డెమో చూపించాలని అన్నారు. కాగా, ఈవీఎం ర్యాండమైజేషన్, నమూనా పోలింగ్, కౌంటింగ్ సమయాల్లో సిబ్బంది, పార్టీల ప్రతినిధులు సరిగా పని చేస్తే ఈ ఆరోపణల్లో వాస్తవం ఉందని తాను అనుకోవడం లేదని మమతా బెనర్జీ మేనల్లుడైన అభిషేక్ బెనర్జీ అన్నారు. 'ఇప్పటికీ ఈవీఎంలను హ్యాక్ చేయవచ్చని ఎవరైనా భావిస్తే, ఎన్నికల కమిషన్‌ను వారు కలవాలి. ఈవీఎంలను ఎలా హ్యాక్ చేయవచ్చో చూపించాలి. కేవలం యాదృచ్ఛిక ప్రకటనలు చేయడం ద్వారా ఏమీ చేయలేం' అని వ్యాఖ్యానించారు.

## నేడే లోక్‌సభకు జమిలి ఎన్నికల బిల్లు



**న్యూఢిల్లీ:** మోదీ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న జమిలి ఎన్నికల బిల్లు డిసెంబర్ 17వ తేదీ మంగళవారంనాడు లోక్‌సభ ముందుకు రానుంది. కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ మేఘ్వాల్ ఈ బిల్లును ప్రవేశపెడతారు. ఇంతకుముందు డిసెంబర్ 16వ తేదీన లోక్‌సభ బిజినెస్‌లో ఈ బిల్లు చేర్చారు. బిల్లును అధ్యయనం చేసేందుకు వీలుగా ఎంపీలకు బిల్లు ప్రతులను కూడా ప్రభుత్వం సర్క్యులేట్ చేసింది. పార్లమెంటు శీతాకాల సమావేశాలు డిసెంబర్ 20తో ముగియనున్నాయి.

**బిల్లుకు మోదీ క్యాబినెట్ ఆమోదం**

'ఒకే దేశం ఒకే ఎన్నికల బిల్లు'ను డిసెంబర్ 12న కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. జమిలీ ఎన్నికల ఆలోచన చరిత్రాత్మకమని ప్రభుత్వం చెబుతోంది. పార్లమెంటు నుంచి స్థానిక సంస్థల వరకూ ఒకేసారి ఎన్నికలు జరగడం వల్ల సమయం, ఖర్చు ఆదా అవుతాయని, ప్రభుత్వ పథకాల అమలుకు కూడా ఎలాంటి అవరోధం ఉండదని అంటోంది. ఏకకాలంలో ఎన్నికలు జరగాల్సిన అవసరం ఇప్పుడు ఎంతైనా ఉందని ప్రధానమంత్రి మోదీ ఇటీవల పలు సందర్భాల్లో చెబుతూ వచ్చారు.

కాగా, ప్రస్తుతానికి లోక్‌సభ, అసెంబ్లీలకు ఏకకాలంలో ఎన్నికలు జరిపేందుకు మాత్రమే పరిమితం కావాలని కేబినెట్ నిర్ణయించినట్టు విశ్వసనీయ వర్గాలు చెబుతున్నాయి. మున్సిపాలిటీలు, పంచాయతీల ఎన్నికలను ప్రస్తుతానికి మినహాయించాలని మంత్రివర్గం నిర్ణయించినట్టు సమాచారం. జమిలీ ఎన్నికలపై కాంగ్రెస్, తృణమూల్ కాంగ్రెస్ సహా విపక్ష పార్టీలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఇందువల్ల దేశ సమాఖ్య వ్యవస్థకు విఘాతం కలుగుతుందని టీఎంసీ చెబుతుండగా, జమిలీ ఎన్నికలు ఆచరణ సాధ్యం కాదని కాంగ్రెస్ అంటోంది.

## నిర్మలా సీతారామన్‌కి ఆ విషయాన్ని గుర్తు చేసిన ఖర్గే

**న్యూఢిల్లీ :** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ జవహర్ లాల్ నెహ్రూ యూనివర్సిటీ (జేఎన్‌యు) నుంచి గ్రాడ్యుయేట్ పట్టా తీసుకున్నారని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే గుర్తు చేశారు. ఆమె జేఎన్‌యులో



చదవు అభ్యసించారన్నారు. తాను మాత్రం మునిసిపాలిటి స్కూల్‌లోనే చదువుకొన్నానని గుర్తు చేశారు. అయితే ఆమె ఇంగ్లీష్.. హిందీలో మాట్లాడే విధానం చాలా బాగుందని ఆయన ప్రశంసించారు. కాని.. ఆమె చర్యలు ఏ మాత్రం బాగోలేదన్నారు. భారత రాజ్యాంగంపై సోమవారం రాజ్యసభలో చర్చను మంత్రి నిర్మలా సీతారామన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధాని నెహ్రూ హయాంలో చోటు చేసుకున్న కీలక పరిణామాలను ఈ సందర్భంగా ఆమె సోదాహరణగా వివరించారు. ఈ నేపథ్యంలో మంత్రి నిర్మలా సీతారామన్ వ్యాఖ్యలపై ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే తనదైన శైలిలో ప్రతిస్పందించారు. త్రివర్ణ పతాకం, అశోక్ చక్రం, రాజ్యాంగాన్ని ద్వేషించిన వాళు ్ల.. నేడు రాజ్యాంగం గురించి పాఠాలు చెబుతున్నారని ఆయన వ్యంగ్యంగా అన్నారు. రాజ్యాంగాన్ని ఆమోదించిన రోజు.. ఢిల్లీలోని రామ్ లీలా మైదానంలో గాంధీ, నెహ్రూ, బీఆర్ అంబేద్కర్ దిష్టి బొమ్మలను ఇదే వ్యక్తులు తలగబెట్టారని గుర్తు చేశారు. భారత రాజ్యాంగంతోపాటు త్రివర్ణ పతాకాన్ని సైతం రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) వ్యతిరేకించిందన్నారు. ఎందుకంటే.. మనుస్మృతి ఆధారంగా లేదని వారు ఈ రాజ్యాంగాన్ని వ్యతిరేకించారని వివరించారు. కానీ 2002 జనవరి 26వ తేదీన తొలిసారిగా ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయంలో బలవంతంగా త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే తెలిపారు. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్లు పూర్తి చేసుకుంది. దీంతో పార్లమెంట్?లో భారత రాజ్యాంగంపై ప్రత్యేక చర్చ జరుగుతోంది. ఆ క్రమంలో పార్లమెంట్ ఉభయ సభల్లో నేడు, రేపు అంటే.. సోమవారం, మంగళవారాల్లో చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలో సోమవారం రాజ్యసభలో ఈ చర్చను కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా దేశ తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ హయంలో చోటు చేసుకున్న పరిణామాలు.. వాక్ స్వాతంత్రంపై సవరణ చేయడం తదితర అంశాలపై కేంద్ర మంత్రి కాస్తా ఘాటుగా స్పందించారు. దీంతో నిర్మలా సీతారామన్ వ్యాఖ్యలపై ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే తనదైన శైలిలో రాజ్యసభలో కౌంటర్ ఇచ్చారు.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-1-12/45/1, P.H.C. Colony, Adilabad - 504001, Telangana. Editor : **SIRIKONDA AUGUSTIN . RNI No.: APTEL/2013/52694.** E-mail: voodayam2007@gmail.com, Cell : 9247698676, 7075458621. Telefax. No. 040-27678676.